FOR ADS....
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్
పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com
తెలుగు సంచలన దిన పత్రిక

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :173 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ గురువారం- 12 - ఫిబ్రవరి - 2026

## గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు




ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలను నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటుకు ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

ఎంపికైన అభ్యర్థుల జవాబుపత్రాలు భద్రంగా ఉన్నాయా లేదా వాటిని ఎవరైనా ట్యాంపర్ చేశారా అనేది ఫోరెన్సిక్ నిపుణులతో పరిశీలించాలని సూచించింది.

అమరావతి, ఫిబ్రవరి 11: ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై రాష్ట్ర హైకోర్టుకీలక ఉత్తర్వులు జారీ చేసింది. మూల్యాంకనంలో చోటు చేసుకున్న అక్రమాలను నిగ్గు తేల్చేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) ఏర్పాటుకు ధర్మాసనం ఆదేశించింది. అడిషనల్ డీజీ స్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. మిగతా..2లో

## థాయ్‌లాండ్‌లో స్కూల్లోకి జొరబడి విద్యార్థులు, టీచర్లపై కాల్పులు



సోంఖ్లా ప్రావిన్స్‌లో ఘటన.. ఒకరి మృతి

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

18 సంవత్సరాల వ్యక్తి కాల్పులకు తెగబడ్డాడని వెల్లడి

ఢిల్లీ : థాయ్‌లాండ్‌లో ఒక దుండగుడు స్కూల్‌లోకి జొరబడి విద్యార్థులు, ఉపాధ్యాయులపై తుపాకీతో కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, థాయ్‌లాండ్‌లోని సోంఖ్లా ప్రావిన్స్‌లో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పాఠశాలలో దుండగుడు బంధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను పోలీసులు రక్షించారు. నిందితుడు 18 సంవత్సరాల కుర్రాడు అని, అతడు పలుమార్లు తన తుపాకీతో కాల్పులకు తెగబడ్డాడని మిగతా..2లో

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరిన కిషన్ రెడ్డి


2

- గత 12 ఏళ్లలో మున్సిపాలిటీల అభివృద్ధి కుంటుపడిందని విమర్శ
- ప్రజాధనాన్ని దోచుకోవడం, మజ్లిస్ ఓట్లపైనే వారి దృష్టి అని వ్యాఖ్య
- వీధి లైట్లకు కూడా నోచుకోని దుస్థితిలో పట్టణాలున్నాయని ఆవేదన
- ప్రధాని మోదీ నాయకత్వానికి మద్దతుగా బీజేపీని ఆశీర్వదించాలని పిలుపు

హైదరాబాద్ : నేడు తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే ఈ ఎన్నికల్లో

## కొడంగల్ లో
# సీఎం రేవంత్ రెడ్డి ఓటు

- మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రజాప్రతినిధులు
- కొడంగల్ లో రేవంత్ రెడ్డి, మధిరలో భట్టి, నల్గొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నిజామాబాద్ లో మహేశ్ కుమార్ గౌడ్
- బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: : తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గం కొడంగల్ లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకుని, శంషాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరారు. ఖమ్మం జిల్లా మధిరలోని 9వ వార్డులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇంకా ఎవరెవరు, ఎక్కడెక్కడ ఓటు వేశారంటే?

### డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

ప్రణాళిక వేసుకుని వెళ్తున్నాం : ఓటు వేసిన అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ ప్రపంచీకరణ తరువాత గ్రామాలు పట్టణాలుగా రూపాంతరం చెందుతున్నాయన్నారు. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు. 2047 కల్లా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిదెందుకు క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతున్నామని వెల్లడించారు. మిగతా..2లో

## రేవంత్ రెడ్డి అధికార
# దుర్వినియోగానికి పాల్పడ్డారు

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది.

గులాబీ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఆసక్తికర ట్వీట్ చేశారు.



హైదరాబాద్: : తెలంగాణ వ్యాప్తంగా ఇవాళ(బుధవారం) మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. చెదురుమదురు ఘటనల మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలో గులాబీ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఆసక్తికర ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. 'మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక

## ఆపరేషన్ సిందూర్‌లో రాఫెలే హీరో, మరిన్ని మల్టీ రోల్ యుద్ధ విమానాలు కొంటాం


2

- 'వాయు శక్తి-2026'లో ఆపరేషన్ సిందూర్ విన్యాసాలు
- ఎయిర్ మార్షల్ నగేష్ కపూర్ వెల్లడి

ఢిల్లీ : ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ మల్టీ రోల్ యుద్ధ విమానాలు(ఎంఆర్ఎఫ్ఏ) హీరోల్లా పనిచేశాయని భారత ఆర్మీ వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, ఎయిర్ మార్షల్ నగేశ్ కపూర్ కొనియాడారు. అందుకే మరిన్ని మల్టీ రోల్ యుద్ధ విమానాలను కొనాలని భారత వాయుసేన భావిస్తోందన్నారు. అయితే మల్టీ రాఫెల్‌లనే కొనాలా, ఇతర రకాల మల్టీ రోల్ ఫైటర్ జెట్లను తీసుకోవాలా అనే దానిపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
# ఏపీ గవర్నర్ ప్రసంగం...

- రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడిందన్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఉభయ సభలను ఉద్దేశించి బడ్జెట్ సమావేశాల తొలిరోజు ప్రసంగం
- రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
- తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ పాలనపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడి


2 లో

అమరావతి : ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ జాగ్రత్తతో కూడిన ప్రాధాన్యతలు, సంస్కరణల ద్వారా రాష్ట్రం వృద్ధి పథంలోకి తిరిగి వస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసిందని, అన్ని రంగాల్లోనూ స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు.

## భారతమాతను మోదీ సర్కార్ అమ్మేసింది
# హోల్ సేల్‌గా అమెరికాకు సరెండర్

- లోక్ సభలో అమెరికా, భారత్ ట్రేడ్ డీల్ పై రాహుల్ గాంధీ విమర్శలు
- ఒప్పందంలో అమెరికా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపణలు
- కేంద్రం తీరుపై కాంగ్రెస్ అగ్రనేత ఘాటు వ్యాఖ్యలు


వివరాలు 2లో..

ఢిల్లీ : భారత్ - అమెరికా మధ్యంతర ట్రేడ్ డీల్ ద్వారా భారతమాతను కేంద్ర ప్రభుత్వం అమ్మేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికా చేతుల్లో పెట్టి, రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి సర్కారు హోల్‌సేల్‌గా సరెండర్ అయి పోయిందని ఆయన ఆరోపించారు. బుధవారం లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ మాట్లాడారు. భారత్ - అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఏకపక్షంగా ఉందని, దీనివల్ల భారత రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. ఈ ట్రేడ్ డీల్ అమల్లోకి వస్తే, భారత మార్కెట్‌లోకి అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల ప్రవాహం భారీగా పెరుగుతుందని రాహుల్ తెలిపారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల

## గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు


2

- గవర్నర్ ప్రసంగం అవాస్తవాలు, కల్పితాలతో నిండిన డొల్ల పత్రం అని షర్మిల విమర్శ
- కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపణ
- పోలవరం ఎత్తు తగ్గించి, ఆరోగ్యశ్రీని చంపేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు
- ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, దమ్ముంటే రాజీనామా చేయాలని డిమాండ్

అమరావతి : రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా,

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన
# మంత్రివర్గ సమావేశం

### 24 అజెండా అంశాలకు ఆమోదం

- సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- కీలక నిర్ణయాలకు ఆమోదం
- నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం



అమరావతి : సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరుగుతున్న మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం తెలిపారు. భూములు బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ లో ఆమోదం లభించింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో 1000 చ.గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో 6 నెలలు పొడిగిస్తూ అనుమతించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరుచుకున్న అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకూ అనుమతికి క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కీసరపల్లి గ్రామంలోని సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని "కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల

## తల్లిదండ్రుల్లేని చిన్నారులకు భరోసాగా
# డిప్యూటీ సీఎం

ప్రతి నెల రూ.10 వేలు - అనాథ పిల్లలకు అండగా నిలచిన డిప్యూటీ సీఎం పవన్

ఆదుకోవాలని వీడియో పోస్ట్ చేసిన ఇద్దరు పిల్లలకు సాయం చేసిన పవన్, ప్రతి నెలా చెరో రూ.5 వేల చొప్పున రూ.10 వేలు అందించాలని ఆదేశాలు



అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎంత బిజీగా ఉన్నా ఎవరైనా సాయం చేయాలని తనను సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల ద్వారా సంప్రదించిన వారి సమస్యలపై వెంటనే స్పందిస్తున్నారు. ఇలా గతంలో ఎంతోమందికి సాయం అందించారు. అదేవిధంగా అనేక గ్రామాలకు రోడ్లు సైతం నిర్మించి సమస్యలు పరిష్కరించారు. తాజాగా తల్లిదండ్రులు లేరని, తమను ఆదుకోవాలని సామాజిక మాధ్యమాల ద్వారా చిన్నారులు చేసిన విజ్ఞప్తి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కదిలించింది. ఆదుకోవాలని వీడియో తీసి పోస్ట్ చేసిన వారికి నేరుగా బాధ్యత వహిస్తూ ఇద్దరు చిన్నారులకు ప్రతి నెలా చెరో రూ.5000 చొప్పున మొత్తంగా రూ.10,000ను ఇవ్వాలని అధికారులకు పవన్ ఆదేశించారు. చెరొక రూ.5000 ఇవ్వాలని ఆదేశం: కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం – 24 అజెండా అంశాలకు ఆమోదం

కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ ఆర్ ఈడీసీఏపీ కి కాంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదించనుంది. నంద్యాల జిల్లా సంజామల మండలం నోస్సం గ్రామంలో 1500 ఎకరాలు భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం ఎన్ ఆర్ ఈడీసీఏపీకి కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదించనుంది. ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్ కి ఆమోదం: విశాఖపట్నం ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో 18.57 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయింపుపై మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్ డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. డీఎస్ డబ్ల్యూఎస్ (సవరణ) బిల్లు 2026ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అమరావతి మెరినా అభివృద్ధికి (పీపీపీ మోడల్) 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన, టెండర్లకు ఆహ్వానించింది. పీఎంఏవై గ్రామీణ్ 2.0లో యూనిట్ ఖర్చు రూ.2 లక్షల 39 వేలుగా నిర్ణయించి క్యాబినెట్ అంగీకారం తెలపనుంది. రామాయపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్ రుణ పునర్వినియోగం, రాష్ట్ర హామీ, కంఫర్ట్ లెటర్ జారీ తదితర అంశాలపై మంత్రివర్గం చర్చించింది. ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణకు ఏడాదికి 4 అర్హత తేదీలను కల్పించేందుకు సవరణ బిల్లుకు కేబినేట్ ఆమోదించింది. యాగంటి పీఎస్పీ (1000 ఎండబ్ల్యూ), రాజుపాలెం పీఎస్పీ (800 ఎండబ్ల్యూ) ప్రాజెక్టులను ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేయడానికి ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపి ట్రాన్స్ కోలో కడప జోన్ పరిపాలన కోసం అసిస్టెంట్ సెక్రటరీ పోస్టు సృష్టి ప్రతిపాదనకు ఆమోదం తెలపనుంది. సుజ్లాన్ & యాక్సిస్ సంస్థల అభ్యర్థన మేరకు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల అమలు గడువును మరో 2 సంవత్సరాలు పొడిగిస్తూ మంత్రివర్గం నిర్ణయించింది.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు: ఏపీ గవర్నర్ ప్రసంగం...

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు తమ ప్రభుత్వానికి అప్పగించారని గవర్నర్ గుర్తుచేశారు. "గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి తీవ్ర అసమతుల్యతలను సృష్టించింది. అనేక రంగాల్లో గణనీయమైన అప్పులు పేరుకుపోయాయి. అయినా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, రుణ వ్యయాలను తగ్గించడానికి, విశ్వసనీయతను తిరిగి సంపాదించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన వివరించారు. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ తెలిపారు. "2025–26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి గత ఏడాది రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 10.75 శాతం నామమాత్రపు వృద్ధి రేటును సూచిస్తోంది. రాష్ట్ర తలసరి ఆదాయం గతేడాది రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి సాధించాం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టును పట్టాలు తప్పించడం, విద్యుత్ రంగం విధ్వంసం, సహజ వనరుల దుర్వినియోగం, అవినీతిమయమైన ఎక్సైజ్ విధానాలు, శాంతిభద్రతల క్షీణతతో పాటు భవిష్యత్ రాజధాని అమరావతిని నాశనం చేసే లక్ష్యంతో చేసిన మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన'దిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు

పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది, పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్య కాండకు దిగారు. కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు' అని కేటీఆర్ అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి అక్రమంగా లూటీచేసిన వేలకోట్ల ప్రజాధనంతో, ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. పోలీసుశాఖను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి, దాడులకు రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రజలకిచ్చిన హామీలను, మొత్తంగా పరిపాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాపం రేవంత్ రెడ్డిని ప్రతినిత్యం వెంటాడుతూనే ఉంటుంది' అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## కొడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి ఓటు

చెరువులను ఆక్రమణదారుల నుంచి విముక్తి కల్పించి పార్కులు, చెరువులను టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వంలో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్న భట్టి గ్రామీణ ప్రాంతాల యువత పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోని ఆన్లైన్లో ఉచితంగా శిక్షణ పొందేందుకు అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

కుటుంబసభ్యులతో మంత్రి పొన్నం

ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధమని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని పొన్నం అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటిలోని 3వ వార్డులోని నవభారత్ పబ్లిక్ స్కూల్ లో కుటుంబ సమేతంగా మంత్రి ఓటు హక్కును వినియోగించుకున్నారు. హుస్నాబాద్‌లో రెండుచోట్ల బీఆర్ఎస్ అభ్యర్థుల భర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 15వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మంజుల భర్త శ్రీనివాస్, ఒకటో వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి స్వప్న భర్త విజయ్ భాస్కర్ ఉన్నారు. ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శ్రీనివాస్ వద్ద రూ.6 వేలు, విజయ్‌భాస్కర్ వద్ద రూ.5 వేలు స్వాధీనం చేసుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరిన కిషన్ రెడ్డి

బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ఓటరు మహాశయులకు నమస్కారం అంటూ ఎక్స్ వేదికగా ఓటర్లను ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. గత 12 ఏళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం పట్టణాలు కనీసం వీధి లైట్లకు కూడా నోచుకోని దుస్థితికి చేరుకున్నాయని, ప్రజలు నిత్యం ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ప్రజాధనాన్ని కొల్లగొట్టడం, మజ్లిస్–మైనార్టీ ఓట్లపై దృష్టి పెట్టడం తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఏమాత్రం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి అండగా నిలవాలని, మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు.

## భారతమాతను మోదీ సర్కార్ అమ్మేసింది హోల్‌సేల్‌గా అమెరికాకు సరెండర్

ధాటికి భారత రైతులు విలవిలలాడాల్సిన దుస్థితి వస్తుందన్నారు. ఇక భారతదేశ వస్త్ర పరిశ్రమ పని అయిపోయినట్టేనని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికాతో ట్రేడ్ డీల్ ఫలితంగా ఇంధన భద్రతను భారత్ కోల్పోయిందన్నారు. ఇకపై భారత్ ఎవరి నుంచి చమురును కొనాలో అమెరికాయే చెబుతుందని రాహుల్ పేర్కొన్నారు. ట్రేడ్ డీల్‌పై చర్చల సందర్భంగా, భారత్‌ను సరిసమాన భాగస్వామిగా పరిగణించాలని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్‌ను కేంద్ర ప్రభుత్వం కోరి ఉండాల్సిందన్నారు. "మీ ప్రభుత్వం భారతదేశాన్ని అమ్మేసింది. దేశాన్ని అమ్ముతున్నందుకు సిగ్గుగా లేదా ? మీరు భారత మాతను అమ్మేశారు" అని రాహుల్ కామెంట్ చేశారు.

ఎప్‌స్టీన్ ఫైల్స్ ప్రభావం మోదీపై పడి ఉండొచ్చు: రాహుల్

"అంత సాధారణంగా భారత్‌ను ప్రధాని మోదీ అమ్మేస్తారంటే నేను నమ్మను. బహుశా, ఆయనపై ఏదో బయటి ఒత్తిడి ప్రభావం పడి ఉండొచ్చు. ఎప్‌స్టీన్ ఫైల్స్ రిలీజ్ అయ్యాయని తెలిసినప్పటి నుంచి ప్రధాని మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపిస్తోంది. వాటితో ముడిపడిన ఒత్తిడి ప్రభావం ప్రధానిపై పడిందేమో. వాళ్లు ప్రధాని మోదీని ఉక్కిరిబిక్కిరి చేసి ఉండొచ్చు. బెదిరించి ఉండొచ్చు. ఇంకో 30 లక్షలకుపైగా ఎప్‌స్టీన్ ఫైల్స్ తదుపరి విడతల్లో రిలీజ్ కావాల్సి ఉంది. గతంలో భారత వస్తు,ఉత్పత్తులపై అమెరికా 3 శాతం సుంకాన్నే విధించేది. కానీ ఇక నుంచి ఆరు రెట్లు అదనంగా 18 శాతం సుంకాన్ని విధిస్తుందట. ఇక ఇదే సమయంలో అమెరికా సరుకులపై భారత్ విధించే 16 శాతం సుంకాన్ని, సున్నాకు తగ్గిస్తారట. ఎందుకోసం ప్రధాని మోదీ ఇలాంటివన్నీ ఒప్పుకున్నారు ? ప్రస్తుతం అమెరికా నుంచి భారత్ ఏటా 46 బిలియన్ డాలర్ల విలువైన వస్తు, ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోంది. దీన్ని ఏకంగా 100 బిలియన్ డాలర్లు దాటిస్తామని ట్రంప్‌కు మోదీ ఎందుకు హామీ ఇచ్చారు ?" అని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు.

## థాయ్‌లాండ్‌లో స్కూల్లోకి జొరబడి విద్యార్థులు, టీచర్లపై కాల్పులు

ఒక పోలీసు అధికారి వెల్లడించారు. నిందితుడు తుపాకీతో ఫటోంగ్ ప్రథాన్ ఖిరివాట్ పాఠశాలలోకి ప్రవేశించి కాల్పులు జరిపాడని తెలిపారు. కాగా, 2022లో ఒక మాజీ పోలీసు అధికారి తుపాకీ, కత్తితో దాడి చేయడం వల్ల ఒక నర్సరీ స్కూల్లో 22 మంది పిల్లలు సహా 36 మంది చనిపోయారు.

# గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు


మొదటి పేజి తరువాయి

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దానిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో చంపేశారని, 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని అందని ద్రాక్ష చేశారని మండిపడ్డారు. రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అనేవి అభూత కల్పనలని కొట్టిపారేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత అంటూ డ్రామాలు ఆడుతున్నారే తప్ప చేతల్లో అది కనిపించడం లేదని అన్నారు. కిలో రూపాయికి టమాటో, ఉల్లి అమ్ముకుంటున్న రైతులను పట్టించుకోకుండా, మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఆదుకున్నామని చెప్పడం దారుణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ వైఖరిపైనా షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది ఒక్కరోజు మురిపెం కోసం కాదని, మైకు ఇస్తేనే మాట్లాడతా అని మారం చేయడానికి అసెంబ్లీకి పంపలేదని అన్నారు. జగన్ తన సొంత అజెండాను పక్కనపెట్టి, ప్రజా అజెండాతో సభకు వెళ్లి అధికార పక్షాన్ని నిలదీయాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై, హామీలపై సభావేదికగా పోరాడాలని సూచించారు. శాసనసభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో సహా రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు.

# తల్లిదండ్రుల్లేని చిన్నారులకు భరోసాగా డిప్యూటీ సీఎం

మొదటి పేజి తరువాయి

అక్కాతమ్ముళ్లు సత్య, చంటిలు రెండేళ్ల క్రితం తమ తండ్రిని కోల్పోయారు. రెండు నెలల క్రితం తమ తల్లి సైతం క్యాన్సర్ తో కన్నుమూసింది. దాంతో నిరాదరణకు గురైన తమను ఆదుకోవాలని ఫోన్ లో వీడియో తీసి దాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. అనంతరం ఈ విషయం డిప్యూటీ సీఎం పవన్ దృష్టికి వెళ్లింది. అందుకు అనుగుణంగా పవన్ స్పందించి ఇద్దరికీ ప్రతి నెలా చెరొక ఐదు వేలు చొప్పున మొత్తంగా 10 వేలను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వీరిలో కుమార్తె సత్య ఇంటర్ పూర్తి చేయగా, కుమారుడు చైతన్య 8వ తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో పవన్ దృష్టికి ఈ విషయం చేరడంతో వ్యక్తిగతంగా సైతం డబ్బులను పంపిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా వీలైనంత త్వరగా ఇల్లు కట్టించి ఇద్దరి పిల్లలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి రెసిడెన్షియల్ పాఠశాలలో నేర్పించాలని కలెక్టర్ కు బాధ్యతలను అప్పగిస్తూ తాజాగా ఆదేశాలను జారీ చేయడం గమనార్హం. గతంలోనూ: తాను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి పిఠాపురం నియోజకవర్గంలో ఓ పక్క అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూనే మరోవైపు దాతృత్వ సేవలను డిప్యూటీ సీఎం పవన్ అందిస్తున్నారు. గతంలో సైతం పవన్ ఆదేశాలతో నియోజకవర్గంలో మొత్తం 42 మంది అనాథ పిల్లలకు ప్రతి నెలా ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున జనసేన కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అందించారు. ఈ పిల్లలకు నగదు చెల్లింపులుగా డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కు వచ్చేటటువంటి తన జీతంలో నుంచి తీసి ఇవ్వడం గొప్ప విషయం. ఈ పరంపరలోనే మరో ఇద్దరు చిన్నారులకు అండగా ఉండటం పవన్ దాతృత్వ హృదయానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. అంధ మహిళా క్రికెటర్లకు గృహోపకరణాలు: అంధుల మహిళా ప్రపంచ క్రికెట్ కప్ గెలిచిన జట్టు సభ్యులు దీపిక, కరుణకుమారి ఇళ్లకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గృహోపకరణాలు పంపించారు. ఆ క్రికెట్ జట్టుతో పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆ కుటుంబాల ఆర్థిక పరిస్థితులు ఆయన దృష్టికి వచ్చాయి. దీంతో ఆ ఇద్దరు మహిళా క్రికెటర్లకు తక్షణమే





గృహోపకరణాలు పంపాలని పవన్ నిర్ణయించారు. ఇందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశారు. పార్టీ నాయకుల ద్వారా వీటిని అక్కడికి పంపించారు. శ్రీ సత్యసాయి జిల్లా తంబలహట్టి తండాలో జట్టు కెప్టెన్ దీపిక కుటుంబానికి, అల్లూరి సీతారామరాజు జిల్లా వంట్లమామిడిలో కరుణ కుమారి కుటుంబానికి వంట సామాగ్రి, టీవీ, టేబుల్ ఫ్యాను, మిక్సర్ గ్రైండర్, కుర్చీలు, చాపలు, స్టీల్ ప్లేట్లు, ప్రెషర్ కుక్కర్లు, ఎల్ఈడీ బల్బులు, ఇస్త్రీ పెట్టె, పాత్రలు, దుప్పట్లు, దిండులు, కుటుంబం మొత్తానికి నూతన వస్త్రాలు పంపించారు. కేవలం నిర్ణీత సమయంలోనే ఈ వస్తువులు వారి వారి ఇళ్లకు ఇవి చేరుకున్నాయి. హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ టీసీ.వరుణ్, జనసేన నాయకుడు పొదిలి బాబూరావు తదితరులు తంబలహట్టి తండాకు వెళ్లి ఈ వస్తు సామాగ్రిని దీపిక కుటుంబానికి అందించారు. ఇచ్చిన మాట ప్రకారం: వైఎస్సార్సీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి. అప్పట్లో పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలు ఆయన్ను కోరింది. ఈ నేపథ్యంలో ఆమెకు ఇచ్చిన మాట మేరకు పవన్ కల్యాణ్ గతేడాది డిసెంబర్ లో నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆమెను పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. వృద్ధురాలికి రూ.50 వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. నాగేశ్వరమ్మ కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5 వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు. అలాగే మనవడికి ఉద్యోగం కావాలని అడగగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. నిమిషాల వ్యవధిలోనే : కానిస్టేబుల్ నియామక పత్రాల ప్రదానం సందర్భంగా ఓ అభ్యర్థి చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించారు. విన్నపం విన్న నిమిషాల వ్యవధిలో రహదారి మంజూరు చేశారు. కానిస్టేబుల్ గా నియమితుడైన గిరిజన యువకుడు లాకే బాబూరావు తన సక్సెస్ స్టోరీ వివరించే క్రమంలో తన గ్రామానికి రోడ్డు వేయించమని సీఎం చంద్రబాబుని కోరారు. బాబూరావు కోరిక మేరకు అతని గ్రామానికి రోడ్డు వేసే బాధ్యతను వేదికపై ఉన్న పవన్ కల్యాణ్ కి చంద్రబాబు అప్పగించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జీకే వీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధిలోని తెనుములబండ గ్రామానికి చెందిన బాబూరావు చెప్పిన వివరాల మేరకు పవన్ కల్యాణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణం రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలు రూపొందించి, అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. పవన్ ఆదేశాలతో ఆఘమేఘాలపై కదిలిన యంత్రాంగం తెనుములబండ నుంచి ఎలుగురాతిబండ వరకు 2 కిలోమీటర్ల మేర రూ.2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసి పవన్ కల్యాణ్ కు సమాచారం ఇచ్చారు. వాటిని ఆమోదించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ను పవన్ ఆదేశించారు. ఆ మేరకు కలెక్టర్ పరిపాలన అనుమతులు ఇచ్చారు. వేదిక మీద రోడ్డు గురించి విజ్ఞప్తి చేయగా సభ ముగిసేలోగా రోడ్డు మంజూరు చేయటం విశేషం.

# ఆపరేషన్ సిందూర్‌లో రాఫెలే హీరో, మరిన్ని మల్టీ రోల్ యుద్ధ విమానాలు కొంటాం

మొదటి పేజి తరువాయి



ఆయన వెల్లడించారు. దీనిపై తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉందన్నారు. రాజస్థాన్‌లోని జైసల్మీర్ సమీపంలో ఉన్న పోఖ్రాన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ వద్ద ఫిబ్రవరి 27న వాయుశక్తి –2026 పేరుతో భారత వాయుసేన భారీ సైనిక విన్యాసాలు చేయబోతోంది. బుధవారం రోజు న్యూదిల్లీలో విలేకరుల సమావేశం వేదికగా ఆ కార్యక్రమం వివరాలను నగేశ్ కపూర్ వెల్లడించారు. వాయుశక్తి విన్యాసాల్లో భాగంగా ఆపరేషన్ సిందూర్ వేళ భారత యుద్ధ విమానాలు చేసిన పలు పోరాట ఘట్టాలనూ ప్రజల కోసం ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు.

### ఎలాంటి సందేశాన్ని తీసుకోవాలో వాళ్ల ఇష్టం

"ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదు అనే స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా ఇచ్చాం. భారత గడ్డపై జరిగే ప్రతీ ఉగ్రదాడికి బదులిచ్చి తీరుతాం. ఉగ్రదాడులకు తప్పకుండా తగిన మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ వేళ అత్యంత కచ్చితత్వంతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను భారత్ ఎలా ధ్వంసం చేసింది అనేది ఫిబ్రవరి 27న జరగనున్న వాయుశక్తి విన్యాసాల్లో చూపిస్తాం. ఇందుకోసం యుద్ధ విమానాల నుంచి నిర్దిష్ట ప్రదేశాల్లో బాంబులను జార విడుస్తాం. లక్ష్యంగా చేసుకున్న ప్రదేశాలను ధ్వంసం చేస్తాం. సైనిక విన్యాసాలు చేయడం మా పని. వీటి నుంచి ఎలాంటి సందేశాన్ని తీసుకోవాలి అనేది చూసేవారి ఇష్టం" అని భారత ఆర్మీ వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ నగేశ్ కపూర్ తెలిపారు.

### 120 రకాల రక్షణ ఉత్పత్తులను ప్రదర్శిస్తాం

"రాజస్థాన్‌లో నిర్వహించనున్న వాయుశక్తి విన్యాసాల్లో భాగంగా యుద్ధ విమానాలు, ట్రాన్స్‌పోర్ట్ విమానాలు, సైనిక హెలికాప్టర్ల వంటి దాదాపు 120 రకాల రక్షణ రంగ ఉత్పత్తులను ప్రదర్శించబోతున్నాం. ఆపరేషన్ సిందూర్‌లో బ్రహ్మోస్ సహా పలు లాంగ్ రేంజ్ మిస్సైళ్లను వినియోగించాం. కానీ ఫిబ్రవరి 27న జరిగే సైనిక విన్యాసాల్లో వాటిని ఉపయోగించం. ఎందుకంటే సైనిక విన్యాసాలు జరిగే ప్రదేశానికి దగ్గరలోనే సందర్శకులు కూర్చొని ఉంటారు. ఈసారి రెండు కొత్త ఆయుధాలను ప్రజలకు చూపించబోతున్నాం. మేం ప్రదర్శించనున్న ఆయుధాల్లో చాలావరకు భారత్‌లో తయారైనవే ఉంటాయి" అని భారత ఆర్మీ వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ నగేశ్ కపూర్ చెప్పారు.

### 77 యుద్ధ విమానాలు, 43 హెలికాప్టర్లు, 8 ట్రాన్స్‌పోర్ట్ విమానాలు

"ఫిబ్రవరి 27న వాయుశక్తి విన్యాసాల్లో ప్రదర్శించనున్న రక్షణ రంగ ఉత్పత్తుల జాబితాలో 77 యుద్ధ విమానాలు, 43 హెలికాప్టర్లు, 8 ట్రాన్స్‌పోర్ట్ విమానాలు ఉంటాయి. రాఫెల్, తేజస్, సుఖోయ్ 30 ఎంకేఐ, మిగ్ 29, మిరాజ్ 2000 యుద్ధ విమానాలను ప్రదర్శిస్తాం. అపాచీ, ఎంఐ 17, ఎంఐ 17 వీ5, చినూక్, ఎల్‌సీహెచ్, ఏఎల్‌హెచ్ రకాల హెలికాప్టర్లతో సైనిక విన్యాసాలు చేస్తాం. సీ–17, సీ– 295, సీ–130జే లాంటి ట్రాన్స్‌పోర్ట్ విమానాలను ఈ విన్యాసాల్లో చూడొచ్చు. ఆకాశ్, స్పైడర్, ఎల్–70, ప్రత్యేక భద్రతా బలగాల సత్తాను చూసే అవకాశం సందర్శకులకు లభిస్తుంది" అని భారత వాయుసేన వింగ్ కమాండర్ ఏబీ వాసానే తెలిపారు.

### 277 ఆయుధాలు, 11,835 కేజీల పేలుడు సామగ్రి

"భారత ఆర్మీకి చెందిన ఎం–777, ఎల్ –70, పారా ఎస్‌జీ బలగాలు కూడా ఈ విన్యాసాల్లో పాల్గొంటాయి. ఇందులో భాగంగా 277 ఆయుధాలను, 11,835 కేజీల పేలుడు సామగ్రిని వినియోగిస్తాం. రాత్రి వేళ, పగటి టైంలో భారత సైన్యం ఏవిధంగా పోరాడగలదు అనేది వాయుశక్తి విన్యాసాల్లో చూడొచ్చు. ఈ విన్యాసాల కోసం జైసల్మీర్, ఉత్తర్ లయ్, ఫాలోడి, జోధ్‌పూర్, హిండాన్, వడోదర నుంచి యుద్ధ విమానాలు, ట్రాన్స్‌పోర్ట్ విమానాలు తరలి వస్తాయి. భారత వాయుసేన యుద్ధ సన్నద్ధతను చూపించడమే వాయుశక్తి 2026 విన్యాసాల ప్రధాన లక్ష్యం. తద్వారా దేశ ప్రజల్లో విశ్వాసాన్ని నింపి, ఆర్మీలో చేరే దిశగా యువతను ప్రోత్సహించాలని మేం భావిస్తున్నాం" అని భారత వాయుసేన వింగ్ కమాండర్ ఏబీ వాసానే చెప్పారు.

# ఆధునిక రంగాల్లోనూ అసమానతలే!

సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్(స్టెమ్) విభాగాల్లో విద్య, ఉద్యోగాల్లో లింగపరమైన అసమానతలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 46శాతం మంది మహిళలు ఉన్నత విద్యను అభ్యసిస్తుంటే, వారిలో 35శాతం మందే స్టెమ్ విభాగాల్లో కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. ఈ అసమానతలను రూపుమాపాలన్న ఉద్దేశంతో ఐరాస ఏటా ఫిబ్రవరి 11న 'సైన్స్ రంగంలో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినోత్సవం' నిర్వహిస్తోంది. ఏఐ, స్టెమ్, సామాజిక శాస్త్రాలను ఆర్థిక రంగంతో సమ్మిళితం చేస్తూ 'ఆమె' భవిష్యత్తును నిర్మించాలన్నది ఈ ఏడాది నినాదం. శాస్త్ర, సాంకేతిక, ఇంజినీరింగ్, గణిత రంగాల్లో లింగపరమైన అసమానత్వం అభివృద్ధి చెందిన దేశాల్లోనూ స్థిరంగా కొనసాగుతున్నట్లు 'యునెస్కో' గుర్తించింది. ఈ అంతరం వల్ల మహిళల మేధాశక్తిని ప్రపంచం పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతోంది. ఉన్నత విద్యలో మహిళలు అద్భుతమైన పురోగతి సాధిస్తున్నప్పటికీ– సైన్స్, టెక్నాలజీ రంగాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగానే ఉంటోంది. పైగా అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలను వారు అందుకోలేకపోతున్నారు. నేడు ఏఐ కార్యకలాపాల్లో మహిళలు 22 శాతమే ఉండగా, క్వాంటమ్ కంప్యూటింగ్‌లో మరీ తక్కువగా రెండు శాతానికే పరిమితమయ్యారు. స్టెమ్ పరిశోధనల్లోనూ వారి ప్రాతినిధ్యం 31శాతానికే పరిమితమని ఐరాస వెల్లడించింది. ఈ విభాగాల్లో వేళ్లూనుకున్న లింగ అసమానత్వం మహిళా సాధికారతకూ, దేశార్థికానికీ, యావత్ ప్రపంచ పురోగతికీ విఘాతకరం. ఈ సంగతిని గుర్తించిన పలు దేశాలు స్టెమ్ విభాగాల్లో బాలికలూ మహిళలకు అవకాశాలను మెరుగుపరిచేలా విధివిధానాలను రూపొందిస్తున్నాయి.

### విజయాల్లో కీలకం...

గణితం, ఇంజినీరింగ్‌లు 'పురుషుల ఫీల్డ్' అనే అపోహ చాలాకాలంగా ఉంది. కానీ, దీన్ని చాలామంది భారతీయ మహిళలు పటాపంచలు చేశారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధన కోసం చేపట్టిన 'చంద్రయాన్–3' ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన వారిలో తెలుగు మహిళ కల్పన కాళహస్తి ఉండటం విశేషం. వంద మందికి



పైగా మహిళా శాస్త్రవేత్తలు ఈ ప్రాజెక్టులో పాల్గొన్నారు. డీఆర్‌డీవో, దాని అనుబంధ సంస్థల్లో స్త్రీల వాటా 16–18 శాతమే అయినప్పటికీ, ఆయా సంస్థలు సాధిస్తున్న విజయాల్లో వారు కీలకపాత్ర పోషిస్తున్నారు. మిస్సైల్ ఉమెన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన టెస్సీ థామస్, రాకెట్ ఉమెన్‌గా పేరొందిన రీతు కరిదాల్ వంటివారు ఈ తరం ఆడపిల్లలకు స్ఫూర్తిప్రదాతలు. ఎన్నో అడ్డంకులు ఉన్నా, భారతీయ ఐటీ రంగంలో మహిళల ప్రాతినిధ్యం 35శాతాన్ని మించడం మరో విశేషం. అయితే, దేశీయ యూనివర్సిటీల్లోని స్టెమ్ ఫ్యాకల్టీలో స్త్రీలు కేవలం 13.5శాతమే. ఐఐటీలు వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో మహిళా బోధకులు కనీసం ఏడు శాతమైనా లేరు! లింగ సమానత్వాన్ని ఏ దేశమూ ఇంతవరకు సాధించలేదని 'గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్–2025' విశ్లేషించింది. భారతదేశమైతే ప్రపంచ స్త్రీ–పురుష అంతరాల సూచీలో 131వ స్థానంలో ఉన్నట్లు పేర్కొంది. ఈ పరిస్థితుల్లో స్టెమ్ రంగాల్లో లింగ అసమానతను రూపుమాపడానికీ, మహిళల్లో విద్య–ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించడానికీ కేంద్రం పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి బాలికల కోసం 'విజ్ఞాన్ జ్యోతి' పథకాన్ని రూపొందించింది. 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్' ద్వారా బడుల్లో ఆధునిక సైన్స్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. సాంకేతిక విద్యను అభ్యసించే బాలికల కోసం ప్రగతి స్కాలర్‌షిప్ పథకాన్ని ఏఐసీటీఈ ప్రారంభించింది. స్టెమ్ విభాగాల్లో మహిళలకు డాక్టరేట్, పోస్ట్ డాక్టరేట్, సీనియర్ సైంటిస్ట్ స్థాయి వరకు ఆర్థిక సాయం అందించడానికి 'వైజ్ అండ్ కిరణ్' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

### అధిగమించాల్సిన సవాళ్లెన్నో...

భారతీయ విద్యార్థినుల్లో సుమారు 43శాతం మంది స్టెమ్ కోర్సుల్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేస్తున్నా, 14–22 శాతం మందే ఉద్యోగాల్లో చేరుతున్నారు. ఈ విభాగాల్లో కొలువులు సాధించడం వారికి కష్టమవుతోంది. వివాహం ఆలస్యమైతే సంతాన సాఫల్యత తగ్గిపోతుందన్న అపోహతో చాలామంది తల్లిదండ్రులు చదువు పూర్తికాగానే అమ్మాయిలకు పెళ్లి చేసేస్తున్నారు. స్టెమ్ ఉద్యోగాలు చేయాలంటే పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, బహుళజాతి సంస్థలు ఉండే చోటుకే వెళ్లాల్సి ఉంటుంది. అది మహిళలకు ఇబ్బందికరంగా మారుతోంది. కొలువుల్లో చేరిన వారిలోనూ చాలామంది పని ప్రదేశాల్లో అభద్రతాభావం, లైంగిక వేధింపుల కారణంగా ఉద్యోగాలను వీడుతున్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే స్టెమ్ రంగాల్లో ఒత్తిడిని తట్టుకుని ఉద్యోగాల్లో కొనసాగడం మహిళలకు సవాలుగా మారింది. వీటన్నింటికీ అడ్డుకట్ట వేయాల్సిన సమయమిది. స్టెమ్ చదువులు, ఉద్యోగాల పట్ల అమ్మాయిల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ; అందుకోసం భారీగా నిధులు కేటాయించాలని ప్రపంచ దేశాలకు ఐరాస పిలుపిచ్చింది. భారత్ వంటి దేశాలు అందుకు కట్టుబాటు చాటడం అత్యావశ్యకం.

# సంపాదకీయం

## మృగ్యమైన మావలంకర్ వారసత్వం

'లోక్‌సభ తొలి స్పీకర్ జీవీ మావలంకర్, రెండవ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్, రాజ్యసభ తొలి చైర్మన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పార్లమెంటరీ సంస్థల పనితీరుపై గొప్ప ప్రభావాన్ని చూపారు. నిబంధనలు, విధానాలు, సంప్రదాయాలు, పద్ధతులను రూపొందించడంలో వారు హుందాగా, నిష్పాక్షికంగా వ్యవహరించేవారు. రాజ్యసభలో జనసంఘ్ కు ప్రాతినిధ్యం ఉండకపోయినా నేను అతిథుల గ్యాలరీల నుంచి అక్కడి చర్చలను తిలకించేవాడిని. ప్రశ్నోత్తరాల సమయం, వాయిదా తీర్మానాలు, బిల్లులు, తీర్మానాలు, స్థాయీ సంఘాలు, సావధాన నోటీసులు, సభ్యుల హక్కులు మొదలైన వాటన్నింటి గురించి నేర్చుకునే అవకాశం నాకు వారి వల్లే లభించింది. ప్రతిపక్ష బెంచీల్లో కూర్చున్న హేమాహేమీలు కూడా అధికార పక్షం వైపు కూర్చున్న సభ్యులతో సమానంగా అనర్గళంగా మాట్లాడేవారు. ప్రతిపక్షాల హక్కులకు సంరక్షకుడుగా స్పీకర్ నిజాయితీతో వ్యవహరించేవారు. ఈ ఉత్తమ సంప్రదాయాల వల్లే భారత దేశ ప్రజాస్వామ్యం పరీక్షలకు తట్టుకుని నిలబడింది. అంతర్జాతీయంగా తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది' ఈ మాటలు ఎవరివో కాదు, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన లాల్‌కృష్ణ ఆడ్వాణీవి. తన ఆత్మకథ ' నా దేశం నా జీవితం' లో ఒకప్పటి పార్లమెంటరీ ప్రమాణాల గురించి ఆడ్వాణీ వివరంగా రాశారు. ఏ ప్రమాణాలైనా వ్యక్తులు నిలబెడితేనే సుస్థిరంగా ఉంటాయి. వ్యక్తులు తమ ప్రయోజనాలకోసం ప్రమాణాలను పణంగా పెడితే ఉదాహరణగా చెప్పుకోవడానికి ఏ ప్రమాణాలూ నిలువవు. సమాజంలో దిగజారుతున్న విలువలు పార్లమెంటరీ చర్చలను ప్రభావితం చేస్తే మన ప్రజాస్వామ్య పతనం ఎలా ఉంటుందో చెప్పేందుకు నేడు చట్టసభలు సాగుతున్న తీరే నిదర్శనం. 'మీరు మాకు మార్గనిర్దేశనం చేయండి, మేము దారి తప్పితే అవసరమైతే మాకు బుద్ధి చెప్పండి. మా ప్రవర్తనను సరిదిద్దండి' అని తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ లోక్‌సభ తొలి స్పీకర్ గణేశ్ వాసుదేవ్ మావలంకర్ ను అభ్యర్థించారు. ఎప్పుడైనా తీవ్ర విభేదాలు నెలకొన్నప్పుడు ప్రధానమంత్రి, స్పీకర్, కార్యదర్శి కలసికట్టుగా సంప్రదించుకుని సమస్యను పరిష్కరించేవారు. ఒక రోజు సభలోనే మావలంకర్, నెహ్రూ మధ్య వాగ్వివాదం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఒకే రోజు రెండోసారి ప్రకటన చేయాలని నెహ్రూ సంకల్పించారు. అయితే అలా మాట్లాడడం నిబంధనల ప్రకారం కుదరదని మావలంకర్ స్పష్టం చేశారు. నెహ్రూ సరేనంటూ వెనక్కు తగ్గారు. ఆర్డినెన్స్ లను మావలంకర్ తీవ్రంగా వ్యతిరేకించేవారు. అరుదైన పరిస్థితుల్లో మినహా ఆర్డినెన్సులు జారీ చేయవద్దని స్పష్టంగా చెప్పేవారు. ఈ విషయమై ప్రధానికి లేఖ రాసేవారు. న్యాయపరమైన సందేహం వస్తే స్వయంగా అటార్నీ జనరల్ ను సంప్రదించేవారు. స్పీకర్ న్యాయమూర్తిగా వ్యవహరించాలని మావలంకర్ చెప్పేవారు. నెహ్రూ కూడా మావలంకర్ కు సమున్నత గౌరవం ఇచ్చేవారు. పార్లమెంటరీ కమిటీల్లో తమ నిర్ణయాలను శల్యపరీక్ష చేస్తున్నారని అధికారులు నెహ్రూకు ఫిర్యాదు చేసినప్పుడు దాని గురించి మాట్లాడడం తన పరిధిలో లేదని, స్పీకర్ నే సంప్రదించమని సలహా ఇచ్చేవారు. అనేక విషయాలకు సంబంధించి మావలంకర్ రూపొందించిన నియమ నిబంధనలే ఇప్పటికీ ఉన్నాయి. ' పాలక, ప్రతిపక్షాల మధ్య సరైన సమతుల్యత ఉండేలా చేస్తూ, సభను సమర్థంగా నిర్వహిస్తూ, ప్రజల ప్రయోజనాలను కాపాడిన సభాపతి జీవీ మావలంకర్ 'అని లోక్ సభ తొలి సెక్రటరీ జనరల్ ఎమ్ఎన్ కౌల్ అన్నారు. పార్లమెంటు ప్రభుత్వ అధికారాలకు లోబడి ఉండకూడదని స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించాలని నిర్ణయించిన మావలంకర్ గుజరాత్ నుంచి ఎన్నికైన సభ్యుడు కావడం గమనార్హం. మావలంకర్ మరణం తర్వాత స్పీకర్ అయిన అనంతశయనం అయ్యంగార్ కూడా అదే దారిలో నడిచారు. తిరుపతి సమీపంలోని తిరుచానూర్ లో వైష్ణవ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన అయ్యంగార్ లోక్ సభను నిష్పాక్షికంగా నడిపించేవారు. 'ఒక నియంత పాలనలో గానీ లేదా సంపూర్ణ రాచరిక పాలనలో గానీ పౌరుల జీవనానికి, స్వేచ్ఛకు ఎలాంటి రక్షణ ఉండదు. నియంత మంచివాడైతేనే ప్రజలు క్షేమంగా ఉంటారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో పాలకులు తమ వర్గాలకే అనుకూలంగా వ్యవహరిస్తూ చట్ట సభలో తక్కువ సంఖ్యలో ఉన్న వారిని అణిచివేసే ప్రమాదం ఉంది. ఈ ధోరణులను కఠినంగా నియంత్రిస్తూ తక్కువ సంఖ్యలో ఉన్న సభ్యుల ప్రయోజనాలను కాపాడగలిగిన వ్యక్తి సభాధ్యక్షుడు (స్పీకర్) మాత్రమే' అని అయ్యంగార్ ఒక సందర్భంలో స్పష్టం చేశారు. ఇంగ్లీషులో హిరేన్ ముఖర్జీ (సీపీఐ), హిందీలో అటల్ బిహారీ వాజపేయి( జనసంఘ్)ను మించిన వక్తలు లేరని ఆయన కొనియాడేవారు. సరైన సంఖ్యాబలం లేనందువల్ల ప్రతిపక్ష నాయకుడంటూ లేకపోయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులందరికీ అయ్యంగార్ ఎంతో గౌరవం ఇచ్చి వారు మాట్లాడేందుకు వీలు కల్పించేవారు. రెండవ లోక్ సభలో అధికార ప్రతిపక్ష సభ్యులందరూ ఏకగ్రీవంగా అయ్యంగారే మళ్లీ స్పీకర్ కావాలని ప్రతిపాదించారంటే ఆయన సంపాదించిన గౌరవం, నిలబెట్టిన ప్రమాణాలే కారణం. 1972లో తిరుపతి నుంచి ఒక దళిత క్రైస్తవ ఎమ్మెల్యేను నిలబెట్టినప్పుడు ఆయనను గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థన మేరకు అనంతశయనం అయ్యంగార్ రంగంలోకి దిగారు. 'విశిష్టాద్వైతంలోనే లౌకిక వాదం జీర్ణించుకుపోయింది' అంటూ ఆయన తనను ప్రశ్నించిన తన వర్గీయులకు జవాబు చెప్పి ఆ ఎమ్మెల్యేను గెలిపించారు. అయ్యంగార్ తర్వాత స్పీకర్ అయిన సర్దార్ హుకుం సింగ్ తొలి సారి నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాలను ఆమోదించారు. ప్రభుత్వం కంటే పార్లమెంట్ ఆధిక్యతే ఎక్కువ అని ప్రకటించారు.

## ప్రమాణాలు పాటిస్తేనే లాభం!



మిత్రులు, ప్రత్యర్థులనే తేడా లేకుండా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అందరి మీదా సుంకాల కొరడాను ఝుళిపించడం భారత్, ఐరోపా సమాఖ్య(ఈయూ)లను దగ్గర చేసింది. ఇరుపక్షాల నడుమ రెండు దశాబ్దాలుగా నలుగుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)పై సంతకాలు పూర్తయ్యాయి. అయితే, ఈ ఒప్పందం వల్ల భారత్, ఈయూలకు ఎలాంటి ప్రయోజనాలు ఒనగూడతాయి? మన సేద్య రంగంపై ఎలాంటి ప్రభావం ఉండనుంది? భారత్, ఐరోపా సమాఖ్యలు కలిసి సుమారు 200 కోట్ల జనాభా, ప్రపంచ జీడీపీలో 25శాతం వాటాతో సువిశాల విపణిగా నిలుస్తున్నాయి. ఇప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)తో రెండు పక్షాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, నవీకరణలు ఊపందుకుంటాయి. 99శాతం భారతీయ ఎగుమతులు, 97శాతం ఈయూ ఎగుమతులపై సుంకాలు తగ్గుతాయి. 2024-25లో ఇండియా-ఈయూ మధ్య సరకుల వాణిజ్యం విలువ 13,650 కోట్ల డాలర్లు(రూ.11.3లక్షల కోట్లు). అందులో భారత్ నుంచి ఈయూకు ఎగుమతైన వాటి విలువ 7,590 కోట్ల డాలర్లు. నిజానికి భారత్, ఈయూల మార్కెట్ పరిమాణం 24లక్షల కోట్ల డాలర్లని అంచనా. దీన్నిబట్టి చూస్తే, ద్వైపాక్షిక వాణిజ్యం మరెంతో వృద్ధి చెందడానికి అవకాశముందన్న మాట. ఇప్పుడు ఎఫ్‌టీఏ ఈ అంశంపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తోంది. ఉభయ పక్షాల మేధా హక్కుల రక్షణకూ ఎఫ్‌టీఏలో ఏర్పాట్లు ఉన్నాయి. భారతీయ సంప్రదాయ విజ్ఞాన డిజిటల్ గ్రంథాలయాన్ని ఈయూ గుర్తించి సాంకేతిక సహకారం అందిస్తుంది.

### ఈయూకు ఇవీ ప్రయోజనాలు

తాజా ఒప్పందంతో అనేక ఈయూ వ్యవసాయ ఉత్పత్తులపైనా, ప్రాసెస్ చేసిన ఆహార ఎగుమతుల మీదా భారత్ సుంకాలు తగ్గించడమో, తొలగించడమో చేస్తుంది. ఈయూ దేశాలు పంపే ఆలివ్, ఇతర వంట నూనెల మీద ప్రస్తుతం విధిస్తున్న 45శాతం సుంకాలను ఎత్తివేస్తుంది. పండ్ల రసాలు, ఆల్కహాల్ లేని బీర్లపై విధిస్తున్న 55శాతం సుంకాలను తొలగిస్తుంది. ఈయూ నుంచి వచ్చే గొర్రె, మేక మాంసాల మీద విధిస్తున్న 33శాతం పన్ను సైతం రద్దవుతుంది. రొట్టె, పాస్తా, చాక్లెట్లు, బిస్కెట్లపై గతంలో 50శాతం వరకు సుంకాలు విధించేవారు. ఇప్పుడు వాటిని ఎత్తివేస్తారు. ఇక ఐరోపా దేశాల నుంచి ఎగుమతయ్యే మద్యాల మీద సుంకాలను దశలవారీగా తగ్గిస్తారు. ప్రీమియం వైన్ రకాల మీద సుంకాలు 150 నుంచి 20శాతానికీ; మధ్య శ్రేణి వైన్ల మీద 30శాతానికీ తగ్గుతాయి. బ్రాందీ, విస్కీ, వోడ్కాల వంటి మద్యాలపై సుంకాలు 150శాతం నుంచి 40శాతానికి దిగివస్తాయి. ఫలితంగా భారత్‌కు ఈయూ దేశాల నుంచి శుద్ధి చేసిన ఆహారాలు, మద్యాల ఎగుమతులు పెరుగుతాయి. వాటివల్ల ఈయూలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అదే సమయంలో భారత్ ఎగుమతి చేసే చక్కెర, ఇథనాల్, బియ్యం, గోధుమలు, గొడ్డు మాంసం, పాల పొడులు, అరటి, తేనెలకు ఈయూ ఎలాంటి రాయితీలూ ఇవ్వదు. భారతీయ వ్యవసాయ, ప్రాసెస్డ్ ఆహారోత్పత్తులకు పారిశుద్ధ్య ప్రమాణాలను వర్తింపజేస్తుంది. ఈయూలోని ఉన్నతాదాయ వర్గాల కోసం భారత్ ఎగుమతి చేసే కాఫీ, తేయాకు, మసాలా దినుసులు, ద్రాక్ష, ఘెర్కిన్స్, ఉల్లి పొడి, కొన్ని రకాల ప్రాసెస్డ్ ఆహారానికి ప్రాధాన్యం లభిస్తుంది. భారత్ తన ఆహార ధాన్యాలు, పాడి ఉత్పత్తులు, సోయా, కోళ్ల పరిశ్రమలకు ఈయూ ఎగుమతుల నుంచి ముప్పు లేకుండా చూసుకోవడం హర్షణీయం. ఈయూ ఎగుమతులపై సుంకాల్లో సగాన్ని తక్షణమే తొలగిస్తుంది. మిగిలినవి 5-10 ఏళ్లలో క్రమంగా తొలగిపోతాయి. కొన్ని రకాల పండ్లపై పాక్షికంగా సుంకాలు తగ్గించడం, కోటా ప్రకారం అనుమతులివ్వడం చేస్తుంది. మరోవైపు, ఈయూ హైటెక్ ఉత్పత్తులు భారత్‌కు మరింతగా అందుబాటులోకి వస్తాయి. దీనివల్ల వివిధ దేశాల నుంచి హైటెక్ వస్తువులను దిగుమతి చేసుకునే వెసులుబాటు ఇండియాకు లభిస్తుంది. తద్వారా పారిశ్రామిక, హరిత ఇంధన రంగాలకు సంబంధించి అంతర్జాతీయ సరఫరా గొలుసుల్లో భారత్ భాగస్వామి కాగలుగుతుంది. విభిన్న అంశాల్లో వీలైనంత వరకూ ఉభయులకూ ప్రయోజనకరంగా ఉండేలా ఎఫ్‌టీఏలో జాగ్రత్తలు తీసుకోవడాన్ని ఇక్కడ గమనించాలి.

### రైతులపై అపార ప్రభావం

ఈయూ వ్యవసాయ ఎగుమతులకు భారత్ రాయితీలివ్వడం ఇదే మొదటిసారి. అయితే, అక్కడ అధికంగా ఉత్పత్తి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులు భారత్‌లోకి సుంకాలు లేకుండా ప్రవేశించడానికి ఎఫ్‌టీఏ అనుమతిస్తోందనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇది మన వ్యవసాయ సరకుల ధరలు పడిపోవడానికి దారితీయవచ్చంటున్నారు. వైన్, బీరు, ఆలివ్ నూనెల వంటి ఖరీదైన ఉత్పత్తులను ఇండియాకు పెద్దయెత్తున ఎగుమతి చేయడం ద్వారా ఐరోపా రైతులు అధికాదాయం పొందగలుగుతారు. కానీ, తమ ఎగుమతుల ద్వారా భారతీయ రైతులు కూడా అదే స్థాయిలో లబ్ధి పొందుతారా? అంటే సందేహమే. తెగుళ్ల బెడద లేని పంటల ఉత్పత్తి, ఎగుమతులకు సంబంధించిన ఫైటో శానిటరీ ప్రమాణాలను ఐరోపాలో కచ్చితంగా పాటిస్తారు. మన దగ్గర ఇంకా ఆ పద్ధతి లేదు. అలాంటి ప్రమాణాలు లేని భారతీయ ఎగుమతులను ఐరోపా అడ్డుకుంటుంది. మన పంటల్లో హానికర రసాయనాలు, పురుగు మందుల అవశేషాలు ఎక్కువగా ఉన్నాయని ఈయూ దేశాలు వాటిని తిరస్కరిస్తున్నాయి. కాబట్టి, ఈయూ ఆహారోత్పత్తులు మన దేశంలోకి నిరాటంకంగా ప్రవేశించగలుగుతాయి కానీ, మన ఉత్పత్తులు అక్కడకు వెళ్లడం కష్టమవుతుంది. ఫైటో శానిటరీ ప్రమాణాలను మన రైతులు పాటించడానికి చాలా సమయం పడుతుంది. అంతవరకు మన ఎగుమతులపై ప్రతికూల ప్రభావం తప్పకపోవచ్చు. ఈయూ ప్రభుత్వాలిస్తున్న భారీ సబ్సిడీల వల్ల ఆ దేశాల నుంచి చవకగా వ్యవసాయోత్పత్తులు ఇండియాలోకి వచ్చిపడతాయి. వ్యవసాయ సరకులకు సంబంధించి ఈయూతో కుదుర్చుకున్న నిబంధనల వంటివే తమకూ వర్తింపజేయాలని అమెరికా పట్టుబట్టక మానదు. ఇలా అమెరికా, ఐరోపాల నుంచి ఎదురయ్యే పోటీని మన సాగురంగం ఎంతవరకు తట్టుకుంటుందో చూడాలి!

## గల్లీ బాగుంటేనే.. ఢిల్లీ బాగుంటుంది! పురపాలక ఎన్నికలను నిర్లక్ష్యం చేయకండి




మైకులు మూగబోయాయి. వీధివీధినా హోరెత్తించిన ప్రచార ఆర్భాటాలు, డప్పుల మోతలు, కార్యకర్తల కోలాహలం సద్దుమణిగింది. ఇప్పుడు మిగిలింది నిశ్శబ్దం. కానీ, ఇది మామూలు నిశ్శబ్దం కాదు, ఒక పౌరుడిగా మనం ఆలోచించాల్సిన సమయం. నేడు జరగబోయే పురపాలక సంఘాల ఎన్నికలు కేవలం రాజకీయ పార్టీల బలపరీక్ష కాదు, అది మన ఇంటి ముందున్న రోడ్డు భవిష్యత్తును, మన పిల్లలు తాగే నీటి నాణ్యతను, మన కాలనీ ఆరోగ్య స్థితిగతులను నిర్ణయించే ఒక ప్రజాస్వామ్య యజ్ఞం. మైకులు మూగబోయాయి. వీధివీధినా హోరెత్తించిన ప్రచార ఆర్భాటాలు, డప్పుల మోతలు, కార్యకర్తల కోలాహలం సద్దుమణిగింది. ఇప్పుడు మిగిలింది నిశ్శబ్దం. కానీ, ఇది మామూలు నిశ్శబ్దం కాదు, ఒక పౌరుడిగా మనం ఆలోచించాల్సిన సమయం. నేడు జరగబోయే పురపాలక సంఘాల ఎన్నికలు కేవలం రాజకీయ పార్టీల బలపరీక్ష కాదు, అది మన ఇంటి ముందున్న రోడ్డు భవిష్యత్తును, మన పిల్లలు తాగే నీటి నాణ్యతను, మన కాలనీ ఆరోగ్య స్థితిగతులను నిర్ణయించే ఒక ప్రజాస్వామ్య యజ్ఞం.

### రౌడీయిజానికి రాజకీయం ముసుగు వేస్తే..!

సాధారణంగా పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు ఇచ్చినంత ప్రాధాన్యత, స్థానిక సంస్థల ఎన్నికలకు విద్యావంతులు, పట్టణ ప్రజలు ఇవ్వరనేది ఒక చేదు నిజం. 'ఎవరు గెలిచినా మనకేంటి?' అనే నిర్లిప్తత మన పట్టణాల ప్రగతికి ప్రధాన అవరోధంగా మారుతోంది. ఈ నేపథ్యంలో, ఎల్లుండి మనం వేయబోయే ఓటు విలువను, బరువును మరోసారి బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దొంగలకు సద్ది కట్టకండి.. అవినీతి అభ్యర్థులకు ఓటేయకండి!

### మున్సిపల్ కార్యాలయమే మన జీవిక..

నిజానికి ఒక సామాన్యుడి దైనందిన జీవితాన్ని అత్యంత ప్రభావితం చేసేది ఢిల్లీలోని పార్లమెంటు కాదు, హైదరాబాద్ లోని అసెంబ్లీ అంతకన్నా కాదు. మన జీవితాలను ప్రత్యక్షంగా ప్రభావితం చేసేది మన ఇంటికి కూతవేటు దూరంలో ఉండే మున్సిపల్ కార్యాలయమే. ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు మనకు అవసరమైన మంచినీళ్లు, నడిచే రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, దోమల నివారణ, ధృవీకరణ పత్రాలు ఇవన్నీ పురపాలక సంఘం పరిధిలోనివే.. మన ఇంటి ముందు మురుగు కాల్వ పొంగితే మనం ప్రధానికో, ముఖ్యమంత్రికో ఫోన్ చేయలేం, స్థానిక కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ మాత్రమే మనకు దిక్కు. ఎమ్మెల్యేలు, ఎంపీలు విధాన నిర్ణయాలు చేస్తే, కార్పొరేటర్లు క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరిస్తారు..

కాకినాడ.. హరిత శక్తి విప్లవానికి కొత్త చిరునామా!

విమర్శిస్తారు.. ఓటెయ్యరు..!

అందుకే, ఒక రకంగా చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల కంటే మున్సిపల్ ఎన్నికలే మన జీవన ప్రమాణాలకు అత్యంత కీలకమైనవి. దురదృష్టవశాత్తు, పట్టణాల్లో ఉండే విద్యావంతులు, ఉద్యోగులు, యువత.. సోషల్ మీడియాలో ప్రభుత్వాలను విమర్శించడానికి చూపించే ఆసక్తిలో సగం కూడా ఓటు వేయడానికి చూపించడం లేదు. ట్విట్టర్‌లో గుంతల రోడ్ల ఫోటోలు పెట్టి ప్రభుత్వాన్ని తిడితే సరిపోదు, ఆ రోడ్లు వేయించే సమర్థుడైన నాయకుడిని ఎన్నుకునే బాధ్యత కూడా మనదే.

### మదుపర్లకు భద్రత.. మార్కెట్‌కు ముప్పు!

### ఎన్నికల రోజు హాలిడేనా?

ఎన్నికల రోజును చాలామంది 'హాలిడే'గా భావిస్తారు. ఆరోజు సినిమాకో, షికారుకో వెళ్లడానికో లేదా ఇంట్లో విశ్రాంతి తీసుకోవడానికో కేటాయిస్తారు. 50 శాతం పోలింగ్ కూడా దాటని డివిజన్లు ఉన్నాయంటే, అది మన పౌర సమాజపు బాధ్యారాహిత్యానికి నిదర్శనం కాదా? మనం ఓటు వేయకపోతే, చైతన్యం లేనివారో, లేదా కేవలం డబ్బుకు ఆశపడేవారో వెళ్లి ఓటు వేస్తారు. ఫలితంగా సమర్థత లేని వ్యక్తులు, రౌడీయిజం చేసే వ్యక్తులు, భూకబ్జాదారులు మన పాలకులుగా ఎన్నికవుతారు. ఆ తర్వాత ఐదేళ్లు వ్యవస్థను తిట్టుకోవడం వల్ల ప్రయోజనం శూన్యం. 'నోటా' మీట నొక్కడానికైనా పోలింగ్ బూతుకు వెళ్లాలి తప్ప, ఓటు వేయకుండా ఇంట్లో కూర్చోవడం ప్రజాస్వామ్య ద్రోహం. ఇక నేటి ఎన్నికలు ధన ప్రవాహానికి చిరునామాగా మారుతున్నాయి..

### నోటు తీసుకుని ఓటు వేస్తే...

'ఓటుకు నోటు' అనే సంస్కృతి గల్లీ స్థాయికి పాకింది. సాయంత్రం ఇచ్చే మందు సీసాకో, బిర్యానీ ప్యాకెట్‌కో, లేదా వెయ్యి, రెండు వేల రూపాయల నోటుకో ఓటును తాకట్టు పెడితే.. మనం కోల్పోయేది కేవలం ఒక హక్కును మాత్రమే కాదు, మన ఆత్మగౌరవాన్ని కూడా.. ఒక్కసారి ఆలోచించండి.. ఒక అభ్యర్థి ఓటుకు రూ. 2000 ఇచ్చాడను కుందాం. ఐదేళ్లలో మనం అతనికి అమ్ముకున్న విలువ రోజుకు ఒక్క రూపాయి మాత్రమే! మన ఆత్మగౌరవం విలువ రోజుకు ఒక్క రూపాయి నాణేమా? డబ్బులు ఇచ్చి గెలిచిన నాయకుడు, రేపు పదవిలోకి వచ్చాక తను పెట్టిన పెట్టుబడిని వడ్డీతో సహా రాబట్టుకోవడానికి చూస్తాడే తప్ప, మన కాలనీ రోడ్లు బాగుచేయడానికి చూడడు.. రేపు మన వార్డులో సమస్య వచ్చినప్పుడు ఆ నాయకుడిని ప్రశ్నించే నైతిక హక్కును మనం కోల్పోతాం. అమ్ముడుపోయే ఓటరు ఉన్నంత కాలం, కొనుగోలు చేసే నాయకుడు పుట్టుకొస్తూనే ఉంటాడు.

### గల్లీ బాగుంటేనే.. ఢిల్లీ బాగుంటుంది!

కాబట్టి, పార్టీ జెండాలను, కులాలను, మతాలను పక్కన పెట్టి.. అభ్యర్థి వ్యక్తిత్వం ఆధారంగా ఓటు వేయాలి. ఆ అభ్యర్థి స్థానికుడేనా? మనకు కష్టం వస్తే ఫోన్ ఎత్తుతాడా? మన వార్డు సమస్యలపై అతనికి అవగాహన ఉందా? అన్నది ఆలోచించాలి. రౌడీ షీటర్లు, భూకబ్జా ఆరోపణలు ఉన్నవారిని ఎన్నుకుంటే, రేపు మన ఇంటి స్థలానికే ఎసరు పెడతారు. ప్రశాంతంగా ఉన్న కాలనీల్లో గొడవలు సృష్టిస్తారు. అదే చదువుకున్న వారు, సామాజిక స్పృహ ఉన్నవారు కౌన్సిల్‌లో ఉంటే.. పట్టణ ప్రణాళిక, నిధుల వినియోగం సక్రమంగా జరుగుతుంది. ఈ క్రమంలో యువత, మహిళల పాత్ర కీలకం. ఇంటిని చక్కదిద్దే మహిళలకు, వీధిలో వచ్చే కుళాయి నీళ్ల కష్టం, చెత్త సమస్య బాగా తెలుసు. అందుకే, మహిళలు తమ ఓటును స్వతంత్రంగా వినియోగించుకోవాలి. 'గల్లీ బాగుంటేనే... ఢిల్లీ బాగుంటుంది' అన్నది నానుడి. రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.. పోలింగ్ బూతుకు వెళ్లడం ఒక ప్రయాస

## విశ్వగురు భావన ఓ భ్రమ!

దేశంలో గడిచిన పదకొండేండ్లుగా విదేశాంగ విధానంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని ప్రపంచ నాయకత్వంగా, విశ్వగురు పేరిట ప్రచారం జరుగుతున్నది. కానీ జాగ్రత్తగా పరిశీలించి విశ్లేషిస్తే ఇందులో లోపాలు గమనించవచ్చు. విశ్వగురు భావనలో స్పష్టత, స్థిరత్వం లోపించిందని గుర్తించవచ్చు. మోదీ రాజనీతిలో లోపాలు బయటపడుతాయి. విదేశీ పర్యటనల్లో ఆర్భాటపు కార్యక్రమాలు, జరిగిన వ్యూహాత్మక ప్రయోజనానికి పొంతన ఉండదు. మాటల్లో చెప్పుకున్నంత మేరకు లక్ష్యాలను చేరుకోలేదని, ఫలితాలు సాధించలేదని తెలిసిపోతుంది. ప్రస్తుతం భారతదేశంలో వ్యవసాయ మార్కెట్‌లోకి అమెరికాను ఆహ్వానించడం వెనుక మన పాలకులపై ఉన్న ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తున్నది. ఇది మన దేశ రైతుల జీవనాధారాన్ని దెబ్బతీస్తుంది. ఇటీవలి కాలంలో జరిగిన రైతు ఆందోళనల నేపథ్యంలో అన్నదాతలకు మరిన్ని సమస్యలు పొంచి ఉన్నాయని స్పష్టమవుతున్నది. నరేంద్రమోదీ ప్రధానిగా 79 దేశాల్లో 97 సార్లు పర్యటించారు. అంటే సగటున ఏడాదికి 9 సార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారన్నమాట. ప్రధాని మోదీ ఇన్ని దేశాలకు ఇన్నిసార్లు వెళ్లి వచ్చినా ఆయా దేశాలతో వాణిజ్య, వ్యూహాత్మక, సాంస్కృతిక రంగాల్లో లోతైన సంబంధాలు ఏమైనా నిర్మించారా? అనే ప్రశ్న తలెత్తుతున్నది. కానీ అంతర్జాతీయంగా ఫలితాలను చూస్తే పరిస్థితులు నిరాశాజనకంగానే ఉన్నాయి. భారతదేశ పాస్‌పోర్ట్ ర్యాంకింగ్ 2013లో 74వ స్థానంలో ఉంటే పదకొండేండ్ల విశ్వగురు పాలనలో 80వ స్థానానికి పడిపోయింది. ఇక విదేశీ ప్రత్యక్ష నికర పెట్టుబడులు (నెట్ ఎఫ్‌డీఐ) కేవలం 0.35 బిలియన్ డాలర్ల వద్ద నిలిచిపోయాయి. అంటే పెట్టుబడుల ప్రవాహం పరిమితంగానే ఉన్నదని స్పష్టమవుతున్నది. వాణిజ్యం, పర్యాటకం నిర్మాణాత్మకంగా పెరగలేదు. ఇక విదేశాలతో భద్రతాపరమైన సంబంధాల్లోనూ సాధించింది ఏమీ లేదనే విషయం అర్థం చేసుకోవచ్చు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సహజమైన మద్దతు లభించాల్సిన విషయంలో భారత వైఖరిని విదేశాల్లో వివరించే ఎంపీల బృందానికి ప్రధానంగా విపక్ష ఎంపీలు నాయకత్వం వహించాల్సి వచ్చింది. గతంలో జాతీయ నేతలు తమను తాము గురు అని ప్రకటించుకోలేదు. ఎలాంటి ఆర్భా టం లేకుండా మౌనంగానే సమర్థతతో ఘనమైన విజయాలు సాధించారు. ఉదాహరణకు నెహ్రూ హయాంలో అలీన విధానం, ఇందిరాగాంధీ హయాంలో 1971 నాటి దౌత్యం, వాజపేయి పాలనలో లాహోర్ పర్యటనను చెప్పవచ్చు. కానీ మోదీ పాలనలో గుణాత్మక మార్పులు పెద్దగా కనిపించవు. క్వాడ్ పునరుద్ధరణ ద్వారా చైనా దూకుడును కొంతమేరకు మాత్రమే అడ్డుకోగలిగారు. జీ20కి ఆతిథ్యం, ఆఫ్రికన్ యూనియన్ చేరిక ఫలితాలనిచ్చాయి. ప్రపంచ ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో రష్యా చమురు దిగుమతులతో ఆర్థిక ఉపశమనం లభించింది. ఇండియా, ఇజ్రాయెల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ స్టేట్స్ (ఐ2యూ2) కూటమి ఆరంభ దశలోనే నిలిచిపోయింది. సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. క్వాడ్ నుంచి నిర్ణయాత్మక మద్దతు కనిపించలేదు. వాణిజ్య లోటు వెంటాడుతూనే ఉన్నది. సార్వభౌమత్వం అంటూ మాటలు మోగుతూనే ఉన్నాయి, ఆచరణలో మాత్రం విదేశీ ఒత్తిడులకు తలొగ్గినట్టు కనిపిస్తున్నది. అమెరికా ఒత్తిడితో ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయడం ఇందుకు ఓ ఉదాహరణ. అమెరికా ఒత్తిడితో ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్ల నిలిపివేత తరహాలోనే ఇప్పుడు అమెరికాకు చెందిన మొక్కజొన్న, సోయా, పాల ఉత్పత్తులను భారత మార్కెట్లోకి అనుమతించడం స్పష్టంగా గమనించవచ్చు. భారతదేశంలోని 14 కోట్ల మంది రైతుల్లో 90 శాతం మంది సన్నకారు రైతులే ఉన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారత మార్కెట్లోకి అనుమతిస్తే మన రైతుల జీవనం ప్రమాదంలో పడుతుంది. కేంద్రం 2020-21లో వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలను తీసుకొచ్చింది. తమ భవితవ్యాన్ని కార్పొరేట్ శక్తుల నియంత్రణలో పెట్టడానికి అంగీకరించే ప్రసక్తే లేదని అన్నదాతలు స్పష్టంచేశారు. 1991 నాటి సంస్కరణల తర్వాత చేనేత రంగం కుదేలైనట్టుగానే వ్యవసాయం సంక్షోభం ఎదుర్కొంటుందని ఆందోళన చెందుతున్నారు. లక్షలాది మంది రైతులు 13 నెలలపాటు ఉద్యమించారు. దీంతో కేంద్రం ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్నది. ప్రస్తుతం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కోసం రైతులు గొంతెత్తుతున్నారు. అస్థిరమైన ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో చలో ఢిల్లీ అని నినదిస్తూ

# బంగారం ధరలపై మరో షాకింగ్ న్యూస్..

# రానున్న రోజుల్లో ధరల పతనం..! చవకగా మారుతుందా..?



అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు, యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల కొత వంటి వార్తలతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ఇక డాలర్ కూడా బలహీనపడటం పసిడి ధరల పెరుగుదలకు కారణమవుతుంది. ఈ క్రమంలో బంగారంపై పెట్టుబడి పెట్టడంపై ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం బంగారం ధరలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. ఇటీవల కొద్దిరోజుల పాటు తగ్గగా.. మళ్లీ పెరుగుదలను నమోదు చేస్తున్నాయి. ఈ క్రమంలో బంగారంపై పెట్టుబడి పెట్టేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తుండగా.. మరికొంతమంది ధరలు ఎప్పుడు పెరుగుతాయో లేదా ఎప్పుడు తగ్గుతాయో తెలియక వెనకడుగు వేస్తున్నారు. ప్రపంచంలోనే ప్రముఖ ఇన్వెస్టర్లుగా పేరు పొందిన రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకితో పాటు వారెన్ బఫెట్ బంగారం ధరలపై తమ అంచనాలను వెల్లడిస్తున్నారు. వారి అంచనాలను చాలామంది ఫాలో అవుతున్నారు. ఈ క్రమంలో తాజాగా ప్రముఖ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ బంగారం ధరలపై బాంబ్ పేల్చారు.

### బంగారం ధరలు పడిపోవచ్చు

బంగారం ధరలు ఎప్పుడైనా పడిపోవచ్చని వారెన్ బఫెట్ స్పష్టం చేశారు. వెండితో పాటు ఇతర మెటల్స్ పారిశ్రామిక రంగంలో ఉపయోగిస్తారు. కానీ గోల్డ్‌ను ఆభరణాల తయారీకి మినహా వేటికి ఉపయోగించరు. దీంతో బంగారంకు డిమాండ్ తగ్గినప్పుడు ధరలు పడిపోయే ప్రమాదముందని అభిప్రాయపడ్డారు. భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఉద్రిక్తతలు, యుద్ధ మేఘాలు, రాజకీయ అనిశ్చితి, ఆర్థిక మాంద్యం ఏర్పడినప్పుడు ప్రజలు భయంతో బంగారం కొనుగోలు చేస్తారని, దీంతో గోల్డ్ రేటు పెరగడం లేదా తగ్గడం అనేది ప్రజల భయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. కంపెనీల షేర్లలో పెట్టుపడి పెడితే షేర్ ధర పెరగడమే కాకుండా డివిడెండ్లు, బోనస్ షేర్లు వస్తాయన్నారు. అదే బంగారంపై పెట్టుబడులు పెడితే అలాంటి బెనిఫిట్స్ ఏమీ ఉండవని వారెన్ బఫెట్ పేర్కొన్నారు.

### బంగారం చనిపోయిన ఆస్తి

వారెన్ బఫెట్ బంగారాన్ని చనిపోయిన ఆస్తిగా అభివర్ణిస్తున్నారు. కేజీ బంగారాన్ని లాకర్‌లో భద్రపర్చుకుంటే అది ఎప్పటికి కేజీగానే ఉంటుంది. ఎన్నేళ్లయినా అది అలాగే ఉంటుంది కానీ అది ఎటువంటి ఉత్పత్తిని సృష్టించదు. అలాగే బంగారం ధర దానంతట అది పెరగదు. అదే వ్యాపారం లేదా భూమిలో పెట్టుబడి పెడితే లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో బంగారం అనేది చనిపోయిన ఆస్తి అని వారెన్ బఫెట్ స్పష్టం చేశారు. కాగా మంగళవారం బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. తులం బంగారంపై రూ.870 పెరిగింది. దీంతో ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.1.58 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1.45 లక్షల వద్ద ట్రేడవుతోంది. అటు కేజీ సిల్వర్ రూ.3 లక్షల వద్ద కొనసాగుతోంది.

## ఇక ఎక్కడా ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇవ్వాల్సిన అవసరం లేదు! కొత్త టెక్నాలజీ తీసుకురానున్న UIDAI




ఆధార్ కార్డు జిరాక్స్ కాపీల విధానానికి UIDAI స్వస్తి పలకనుంది. ఇకపై హోటళ్ళు, ఎయిర్‌పోర్టులు, ఈవెంట్లలో ఆధార్ ఫోటోకాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదు. డిజిటల్ ఞ=-ఆధారిత ధృవీకరణ లేదా కొత్త ఆధార్ యాప్ ద్వారా గుర్తింపును నిర్ధారిస్తారు. ఇది అనవసర డేటా ఎక్స్‌పోజర్‌ను తగ్గించి, మీ వ్యక్తిగత సమాచార గోప్యతను కాపాడుతుంది. చాలా మంది హోటళ్లలో చెక్ ఇన్ చేసిన ప్రతిసారీ ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలను ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే ఎయిర్ పోర్టుల్లో, పలు రకాల ఈవెంట్స్‌కు వెళ్లినప్పుడు కూడా ఆధార్ ఫోటోకాపీలను అడుగుతారు. అయితే ఇలా ఫొటో కాపీలను ఇచ్చే విధానాన్ని రూపుమాపేలా కీలక చర్యలు తీసుకోనుంది. ఫోటోకాపీలను డిజిటల్ ఆధారిత ధృవీకరణతో భర్తీ చేసే మార్పును అధికారం సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళిక అమలు అయితే ఫోటోకాపీలను స్కాన్‌లతో లేదా కొత్త ఆధార్ యాప్ ద్వారా ధృవీకరణతో భర్తీ చేస్తుంది. ప్రాథమిక గుర్తింపు వివరాలను మాత్రమే పంచుకోవడం, అనవసరమైన డేటా ఎక్స్‌పోజర్‌ను పరిమితం చేయడం, సాధారణ తనిఖీల సమయంలో దుర్వినియోగ ప్రమాదాన్ని తగ్గించడం ఈ మార్పు ప్రధాన లక్ష్యం. సంవత్సరాలుగా హోటళ్ళు, విమానాశ్రయాలు, కార్యాలయాల్లో పూర్తి చిరునామాలు, పుట్టిన తేదీలు, ఆధార్ నంబర్‌లతో కూడిన ఆధార్ ఫోటోకాపీలను సేకరించారు. గుర్తింపు నిర్ధారణ మాత్రమే అవసరమైనప్పుడు కూడా ప్రజలు తరచుగా ఈ పత్రాలను పంచుకున్నారు. చాలా మంది వినియోగదారులు ఆందోళనలు వ్యక్తం చేశారు కానీ వెరిఫైయర్లు భౌతిక రుజువు కోసం పట్టుబట్టినప్పుడు తప్పని పరిస్థితుల్లో ఆధార్ కాపీలను ఇవ్వాల్సి వచ్చింది.

### కొత్త ప్రక్రియ ఎలా పనిచేస్తుంది?

కొత్త ప్రక్రియ కింద UIDAI అన్ని వెరిఫైయర్లు, హోటళ్ళు, ఈవెంట్ నిర్వాహకులు, ఎయిర్‌లైన్ కౌంటర్లు, ప్రభుత్వ హెల్ప్ డెస్క్‌లు, ఇతరులను అథారిటీతో నమోదు చేసుకోవాలని అడుగుతుంది. ఆమోదం పొందిన తర్వాత వారు గుర్తింపును ధృవీకరించడానికి ఞ= స్కాన్‌లు లేదా ఆధార్ యాప్‌ను ఉపయోగిస్తారు. డేటాను నిల్వ చేయడానికి లేదా కాపీ చేయడానికి సిస్టమ్ వారిని అనుమతించదు.

## వామ్మో.. వెండి ధర రూ.6 లక్షలా..! ఇది తెలిస్తే మీరు నోరెళ్లబెట్టడం పక్కా..




ఒకప్పుడు సామాన్యుల బంగారం అని పిలిచే వెండి ఇప్పుడు లగ్జరీ వస్తువుగా మారిపోయింది. రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి 600 వెండి నాణేలు కొన్నానంటూ చేసిన ప్రకటన ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అసలు ఆయన 2026 గురించి చెప్పిన ఆ భయంకరమైన అంచనా ఏంటి? వెండి రేటు ఇంతలా పెరగడానికి కారణమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. గత కొంత కాలంగా వెండి ధరలు అంతకంతకూ పెరుగుతూ సామాన్యులకు గట్టి షాక్ ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత, ప్రముఖ ఇన్వెస్టర్ రాబర్ట్ కియోసాకి తాజాగా చేసిన ఒక ట్వీట్ ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో సంచలనం సృష్టిస్తోంది. అమెరికా డాలర్ భవిష్యత్తుపై ఆయన మరోసారి బాంబు పేల్చారు. తాజాగా తాను మరో 600 సిల్వర్ ఈగల్స్ కొనుగోలు చేసినట్లు ప్రకటించిన ఆయన, భవిష్యత్తులో వెండి ధరలు ఊహించని స్థాయికి చేరుతాయని హెచ్చరించారు. ప్రస్తుతం వెండి ఔన్సు ధర సుమారు 82 డాలర్లు ఉండగా, 2026 ముగిసే సమయానికి ఇది 200 డాలర్ల మార్కును చేరుకుంటుందని లేదా అంతకంటే ఎక్కువ అవుతుందని ఆయన దృఢంగా విశ్వసిస్తున్నారు. “అమెరికా డాలర్ ప్రమాదంలో ఉంది. ఫేక్ మనీని దాచుకునేవారే అతిపెద్ద నష్టపోతారు” అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. 2026 నాటి సిల్వర్ ఈగల్స్ భవిష్యత్తులో అత్యంత విలువైన కలెక్టర్ కాయిన్స్‌గా మారుతాయని, ఎందుకంటే సిల్వర్ మార్కెట్‌లో తీవ్రమైన కల్లోలం రాబోతోందని కియోసాకి అంచనా వేశారు. కియోసాకి ట్వీట్ అంతర్జాతీయంగా వైరల్ అవుతుంటే, మన దేశీయ మార్కెట్‌లో వెండి ధరలు ఇప్పటికే రికార్డులను తిరగరాస్తున్నాయి. హైదరాబాద్, ఇతర ప్రధాన నగరాల్లో కేజీ వెండి ధర రూ.3 లక్షల మార్కును దాటింది. సోమవారంతో పోలిస్తే కేజీపై సుమారు రూ.15,000 పెరగడం గమనార్హం. కియోసాకి అంచనా ప్రకారం.. ఒక ఔన్సు 200 డాలర్లకు చేరితే, రూపాయి విలువను పరిగణనలోకి తీసుకుంటే ఇండియాలో కేజీ వెండి ధర రూ. 6 లక్షల వరకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఎందుకు పెరుగుతోంది?

డాలర్ విలువ పడిపోవడం వల్ల ఇన్వెస్టర్లు సురక్షితమైన హార్డ్ అసెట్స్ అంటే బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. ఏఐ, చిప్ తయారీ, సోలార్ ప్యానెల్స్‌లో వెండి వినియోగం విపరీతంగా పెరగడం కూడా ధర పెరగడానికి ఒక కారణంగా చెప్పొచ్చు.తవ్వకం తక్కువగా ఉండటం, డిమాండ్ ఎక్కువగా ఉండటంతో వెండికి కొరత ఏర్పడింది. దీంతో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

## ఆధార్, పాన్ ఉంటే చాలు.. కేవలం నిమిషాల్లోనే రూ.5 లక్షల వరకు లోన్..




ఆధార్ కార్డు, పాన్ కార్డు కలిగి ఉన్నారా.. మీరు కేవలం నిమిషాల వ్యవధిలోనే రూ.5 లక్షల వరకు లోన్ పొందవచ్చు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎప్పుడు డబ్బులు అత్యవసరంగా ఉపయోగపడతాయో తెలియదు. దీంతో చాలా బ్యాంక్‌లు ఇన్‌స్టంట్ లోన్లను ఆఫర్ చేస్తున్నాయి. ఒకప్పుడు లోన్ కావాలంటే బ్యాంకుల చుట్టూ రోజులు తరబడి తిరగాల్సి వచ్చేది. డాక్యుమెంట్స్ అన్నీ సమర్పించాక అధికారులు పరిశీలించి లోన్ మంజూరు చేయడానికి చాలా రోజుల సమయం పట్టేది. దాదాపు 10 రోజుల వరకు సమయం పట్టేంది. కానీ ఇప్పుడు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పింది. కేవలం మీ మొబైల్ ద్వారానే నిమిషాల్లోనే ఏ లోన్‌కైనా దరఖాస్తు చేసుకునే సుదుపాయం అందుబాటులోకి వచ్చింది. బ్యాంకింగ్ యాప్స్‌తో పాటు ఎన్ఎఫ్‌బీసీ సంస్థలు ఈ మేరకు మొబైల్ యాప్‌లను ప్రవేశపెట్టాయి. ఈ యాప్‌ల ద్వారా ఇన్‌స్టంట్ పర్సనల్ లోన్లను మంజూరు చేస్తున్నాయి. కేవలం ఆధార్, పాన్ కార్డు వివరాలు ఇస్తే నిమిషాల వ్యవధిలోనే డబ్బులు మీ అకౌంట్లో జమ అవుతాయి. మీరు ఇక ఎలాంటి డాక్యుమెంట్స్ కూడా అందించాల్సిన అవసరం ఉండదు.

### పాన్ కార్డు, ఆధార్ ఇస్తే చాలు

బ్యాంకులు, లోన్ యాప్స్, ఎన్ఎఫ్‌బీసీ సంస్థలు ఇన్‌స్టంట్ పర్సనల్ లోన్లు మంజూరు చేస్తున్నాయి. వీటిని పొందాలంటే ఎలాంటి డాక్యుమెంట్ల అవసరం లేదు. కేవలం మీ పాన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు ఉంటే చాలు. వీటి వివరాలు నమోదు చేయడం ద్వారా మీరు నిమిషాల్లోనే పర్సనల్ లోన్ పొందవచ్చు. పర్సనల్ లోన్ అనేది అన్‌సెక్యూర్డ్ లోన్‌గా భావిస్తారు. ఇది పొందేందుకు ఎలాంటి డాక్యుమెంట్, ఆస్తి తాకట్టు పెట్టాల్సిన అవసరం లేదు. పాన్ కార్డు ద్వారా మీ సిబిల్ స్కోర్‌ను చెక్ చేస్తారు. అలాగే ఆధార్ కార్డు ద్వారా మీ ఈకేవైసీ వివరాలు పూర్తి చేస్తారు. వెంటనే మీకు ఎంత లోన్ వస్తుందనేది నిర్ణయించి మంజూరు చేస్తారు.

### కావాల్సిన డాక్యుమెంట్స్

ఫిజికల్‌గా ఆధార్, పాన్ కార్డు ఇవ్వాల్సిన అవసరం లేదు - కేవలం డిజిటల్ రూపంలో ఆధార్, పాన్ అప్‌లోడ్ చేస్తే సరిపోతుంది -క్రెడిట్ స్కోర్ 700 కంటే ఎక్కువ ఉంటే తక్కువ వడ్డీకే లోన్ అందుతుంది -సిబిల్ స్కోర్ 700 కంటే తక్కువగా ఉంటే వడ్డీ చాలా ఎక్కువగా ఉంటుంది -నెలవారీ ఆదాయం పొందేవారు, చిరు వ్యాపారులు ఈ లోన్లు తీసుకోవచ్చు

### వడ్డీ రేట్లు ఎంత ఉంటాయంటే..?

ఈ పర్సనల్ లోన్ల వడ్డీ 10.5 శాతం నుంచి 24 శాతం వరకు ఉంటుంది. రూ.5 లక్షల వరు మీరు ఈ విధానం ద్వారా మీరు ఇన్‌స్టంట్ లోన్ పొందవచ్చు. ఇక కొన్ని బ్యాంకింగ్ సంస్థలు శాలరీ పే స్లిప్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ అందించాల్సిందిగా కోరుతున్నాయి. వీటిని అందిస్తే మీ క్రెడిట్ లిమిట్‌ను నిర్ధారించి రుణం మంజూరు చేస్తాయి.

## నోట్లపై గాంధీజీ బొమ్మ తీసేస్తున్నారా.. ఆర్బీఐ ఏం చెప్పింది.. అసలు సాధ్యమేనా..




కరెన్సీ నోటు అంటేనే గాంధీజీ బొమ్మ.. కానీ నోట్ల డిజైన్ విషయంలో సోషల్ మీడియాలో ఎప్పుడూ ఏదో ఓ చర్చ జరుగుతూనే ఉంటుంది. నిజంగానే గాంధీజీ ఫొటోను మారుస్తున్నారా.. దీనిపై ఆర్బీఐ ఏం చెప్పింది.. అసలు ఒక నోటు మీద ఫోటోను మార్చాలంటే ఉండే నిబంధనలేంటి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.. భారతీయ కరెన్సీ నోటు అనగానే మనకు ముందుగా గుర్తొచ్చేది జాతిపిత మహాత్మా గాంధీ చిరునవ్వుతో ఉన్న ఫోటో. అయితే గత కొన్నేళ్లుగా ఈ ఫోటో స్థానంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్, రవీంద్రనాథ్ ఠాగూర్ లేదా ఛత్రపతి శివాజీ వంటి మహానుభావుల ఫోటోలను చేర్చాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ చర్చ మళ్ళీ తెరపైకి వచ్చింది. అసలు నోట్లపై ఫోటోను మార్చడం సాధ్యమేనా? దానికి ఉన్న నిబంధనలు ఏంటి

### ఫోటో మార్పుపై ఆర్‌బీఐ క్లారిటీ

సాంకేతికంగా నోట్లపై మార్పులు చేయడం సాధ్యమే అయినప్పటికీ ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం గానీ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గానీ అలాంటి ప్రతిపాదన ఏదీ చేయలేదు. కరెన్సీ డిజైన్‌లో మార్పులు చేసే ఆలోచన లేదని ఆర్‌బీఐ పలుమార్లు స్పష్టం చేసింది. అయినప్పటికీ ప్రజల నుండి, వివిధ వర్గాల నుండి అప్పుడప్పుడు డిమాండ్లు వస్తూనే ఉన్నాయి.

### నోటుపై బొమ్మను మార్చే అధికారం ఎవరికి ఉంటుంది?

భారతీయ కరెన్సీ నిర్వహణ అంతా ఆర్బీఐ చట్టం 1934 ప్రకారం జరుగుతుంది. ఇందులో రెండు కీలక సెక్షన్లు ఉన్నాయి. సెక్షన్ 22 ప్రకారం.. దేశంలో కరెన్సీ నోట్లను జారీ చేసే ఏకైక అధికారం కేవలం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మాత్రమే ఉంటుంది. ఇతర ఏ సంస్థకూ ఈ అధికారం లేదు. సెక్షన్ 25 ప్రకారం.. నోటు రూపకల్పన, రూపం, ఉపయోగించే పదార్థం వంటి విషయాలలో ఆర్‌బీఐ సిఫార్సు చేసినప్పటికీ, తుది నిర్ణయం తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వం వద్దే ఉంటుంది.

### మార్పు చేయాలంటే అనుసరించాల్సిన ప్రక్రియ ఇదే

ఒకవేళ నోటుపై ఫోటో మార్చాలి అనుకుంటే అది అంత సులభం కాదు. దాని వెనుక పెద్ద ప్రక్రియ ఉంటుంది. ముందుగా ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు ఈ మార్పుపై చర్చించాలి. భద్రతా ఫీచర్లు, ముద్రణకు అయ్యే ఖర్చు, కొత్త డిజైన్ వల్ల వచ్చే ఇబ్బందులు వంటివి పరిశీలిస్తారు. ఆర్‌బీఐ ఒక ప్రతిపాదనను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతుంది. ప్రభుత్వం సాంకేతిక అంశాలతో పాటు ప్రజల మనోభావాలను కూడా పరిగణనలోకి తీసుకుని గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే మార్పు జరుగుతుంది.

### వివిధ డిమాండ్లు -- వాస్తవాలు

కొంతకాలంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి వీరుల ఫోటోలను నోట్లపై చేర్చాలని సోషల్ మీడియాలో భారీగా ప్రచారం జరుగుతోంది. అయితే ఇవన్నీ ప్రస్తుతం డిమాండ్ల స్థాయిలోనే ఉన్నాయి. ప్రభుత్వం దీనిపై ఎటువంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతానికి మన జేబులోని నోట్లపై గాంధీ తాత చిరునవ్వు అలాగే ఉంటుంది. ప్రభుత్వం, ఆర్‌బీఐ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన వచ్చే వరకు సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మవద్దని నిపుణులు సూచిస్తున్నారు.

## బంగారం పోగొట్టుకున్నారా..? ఈ ఒక్క పనితో నష్టపరిహారం పొందొచ్చు.. ఈ విషయం 90 శాతం మందికి తెలియదు



గత ఏడాదిగా దేశంలో బంగారం, సిల్వర్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం రూ.లక్ష 60 వేల దగ్గర కొనసాగుతున్నాయి. గోల్డ్, సిల్వర్ రేట్లు పెరుగుతున్న క్రమంలో ఇవి విలువైన లోహాలుగా మారిపోయాయి. దీంతో వీటికి భద్రత కల్పించేందుకు మార్కెట్లోకి గోల్డ్ ఇన్సూరెన్స్‌లు వచ్చేశాయి. ఇటీవల పసిడి ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీంతో గోల్డ్, వెండి అత్యంత ఖరీదైన ఆస్తులుగా మారిపోయాయి. భారతీయులు వీటిని ధరించే ఆభరణాలుగానే కాకుండా ఆస్తిగా పరిగణిస్తారు. ఒక పొదుపు సాధనంగా బంగారాన్ని కొనుగోలు చేసి లాకర్లలో భద్రపర్చుకుంటూ ఉంటారు. డబ్బులు అవసరమైన సమయంలో గోల్డ్ తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం చేస్తూ ఉంటారు. తీవ్రమైన ఆర్థిక పరిస్థితి ఎదురైనప్పుడు ఫ్యామిలీని గట్టెక్కించడానికి ఉపయోగపడతాయనే ఉద్దేశంతో బంగారాన్ని దాచుకుంటూ ఉంటారు. కుటుంబంలో ఆర్థిక పరిస్థితి దిగజారినప్పుడు బంగారాన్ని విక్రయించి తమ అవసరాలకు వినియోగించుకుంటారు. దీంతో అత్యంత విలువ చేసే బంగారాన్ని భద్రపర్చుకోవడం చాలా ముఖ్యం. ఈ క్రమంలో ఇటీవల గోల్డ్ ఇన్సూరెన్స్‌లు కూడా మార్కెట్లో పాపులర్ అవుతున్నాయి.

### గోల్డ్ ఇన్సూరెన్స్ అంటే..?

హెల్త్, లైఫ్, వెహికల్ ఇన్సూరెన్స్ రాగానే బంగారానికి భద్రత కల్పించేదే గోల్డ్ ఇన్సూరెన్స్‌గా చెప్పవచ్చు. మీ బంగారం చోరీకి గురైనప్పుడు లేదా దోపిడీ జరిగినప్పుడు, చైన్ స్నాచింగ్, ఫైర్ యాక్సిడెంట్, భూకంపం, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు గోల్డ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవచ్చు. ఏదైనా అనుకుని సంఘటన జరిగి మీ గోల్డ్ పోయినప్పుడు మీరు ఆర్థికంగా నష్టపోతారు. ఈ నష్టాన్ని భర్తీ చేసేందుకు గోల్డ్ ఇన్సూరెన్స్‌లు ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చాయి.

### ప్రీమియం ఎలా ఉంటుంది..?

మీరు తీసుకునే బీమా సొమ్మును బట్టి ప్రీమియం ఉంటుంది. అలాగే బీమా గడువు, ఆభరణాలు సంఖ్య, ఎంత కవరేజీ కావాలనే వివరాలను బట్టి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో, రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్, న్యూ ఇండియా ఎస్యూరెన్స్, బజాజ్ అలియాజ్, ఐసీఐసీఐ లంబార్డ్, ఓరియెంటల్ ఇన్సూరెన్స్ వంటి కంపెనీలు గోల్డ్ ఆభరణాలకు ఇన్సూరెన్స్ అందిస్తున్నాయి. ఈ కంపెనీల ద్వారా మీరు బీమాను పొందవచ్చు. ప్రస్తుతం గోల్డ్ షాపుల యాజమానులే ఏడాది పాటు కస్టమర్లకు ఉచితంగా బీమా సౌకర్యం అందిస్తున్నాయి. మొదటి ఇయర్ ప్రీమియం కట్టాల్సిన అవసరం లేదు. ఇక రెండో ఏడాది నుంచి మీరు ప్రీమియం చెల్లించి రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ గోల్డ్ షాపులవారు ఇవ్వకపోతే మీరు వ్యక్తిగతంగా తీసుకోవాల్సి ఉంటుంది.

### వీటికి మాత్రమే ఇన్సూరెన్స్

గోల్డ్, వెండి, ప్లాటినం, క్రిస్టల్ వేర్, చేతి గడియారాలు, ఇతర లోహలతో కూడిన ఆభరణాలు, ఆభరణాల రూపంలో లేని బంగారంకు ఇన్సూరెన్స్ తీసుకోవచ్చు. ఇక కొన్ని బీమా కంపెనీలు రవాణా సమయంలో జరిగే నష్టాలకు కూడా బీమా కవరేజీ అందిస్తున్నాయి. ఇక కొన్ని కంపెనీలు అల్లర్లు, సమ్మెల వంటి సమయంలో బంగారు ఆభరణాలకు ఏమైనా నష్టం జరిగినా బీమా క్లెయిమ్ అందిస్తున్నాయి. ఇక ఆల్ రిస్క్ కవర్ అనే ఆప్షన్ ఎంచుకుంటే బంగారం ఏ పరిస్థితుల్లో పోయినా క్లెయిమ్ పొందవచ్చు.

## ఫ్రీగా గ్యాస్ సిలిండర్, స్టౌవ్.. మహిళలకు కేంద్రం అదిరిపోయే గుడ్ న్యూస్.. ఇలా అప్లై చేసుకోండి..




మహిళలకు కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. రూపాయి ఖర్చు లేకుండా కొత్త గ్యాస్ కనెక్షన్ అందించనుంది. ఉజ్వల పథకం కింద ఉచితంగా సిలిండర్, స్టౌవ్ తో పాటు ప్రతి గ్యాస్ బుకింగ్ పై రూ. 300 సబ్సిడీని కేంద్రం అందిస్తోంది. దీనికి ఎవరు అర్హులు? ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం ఎలా వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.. పేద కుటుంబాల్లోని మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వంట గ్యాస్‌ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌తో పాటు మరిన్ని ప్రయోజనాలను ప్రభుత్వం అందిస్తోంది. మొదటిసారి గ్యాస్ కనెక్షన్ తీసుకునే వారికి గ్యాస్ స్టౌవ్, సిలిండర్ ఉచితంగా అందజేస్తారు. ప్రతి సిలిండర్‌పై రూ.300 రాయితీ లభిస్తుంది. ఈ డబ్బు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. సంవత్సరానికి 12 సిలిండర్ల వరకు ఈ సబ్సిడీ ప్రయోజనం వర్తిస్తుంది.

### ఎవరు అర్హులు?

ఈ పథకం ప్రయోజనం పొందాలంటే కొన్ని అర్హతలు ఉండాలి. కేవలం మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుదారు వయస్సు 18 ఏళ్లు నిండి ఉండాలి. కుటుంబంలో ఎవరికీ ఇదివరకే ఎటువంటి గ్యాస్ కనెక్షన్ ఉండకూడదు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1 లక్ష, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించి ఉండకూడదు.

# ట్రాన్సాక్షన్ లిమిట్ పెంపు!- డిపాజిట్లు, ఆస్తులు, వాహనాల కొనుగోలుకు ఊరట!- ఏప్రిల్ 1 నుంచే అమలు!

**న్యూ ట్యాక్స్ రూల్స్ 2026తో మధ్యతరగతి ప్రజలకు, చిరు వ్యాపారులకు ఊరట- ఏప్రిల్ 1 నుంచే అమలు**




సామాన్యులు, చిరువ్యాపారులకు గుడ్ న్యూస్ . పాన్ ట్రాన్సాక్షన్స్ లిమిట్ పెంచుతూ ఆదాయ పన్ను శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం దశాబ్దాల కాలం నాటి నిబంధనల స్థానంలో 'ఆదాయపు పన్ను నిబంధనలు, 2026' పేరుతో కొత్త ముసాయిదాను ప్రవేశపెట్టింది. మధ్యతరగతి ప్రజలకు, చిరు వ్యాపారులకు ఊరట కలిగించడంతోపాటు, బ్యాంకింగ్, వ్యాపార లావాదేవీలు మరింత సరళతరం చేయడమే లక్ష్యంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు చేసింది.

బ్యాంకింగ్ లావాదేవీలు- పరిమితి పెంపు

ప్రస్తుత నిబంధనల ప్రకారం, బ్యాంక్ లేదా పోస్టాఫీస్ లో ఒక రోజుకు రూ.50వేలు కంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేస్తే పాన్ కార్డు ఇవ్వడం తప్పనిసరి. అయితే కొత్త ముసాయిదాలో ఈ రోజు వారీ పరిమితిని తొలగించి, వార్షిక పరిమితిని ప్రవేశపెట్టారు. అంటే ఇకపై ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్ / విత్ డ్రా చేసినప్పుడు మాత్రమే పాన్ కార్డు సమర్పించాల్సి ఉంటుంది. ఇది తరచూ చిన్నచిన్న నగదు లావాదేవీలు చేసేవారికి ఊరట కలిగిస్తుంది.

వాహనాల కొనుగోలు- రూల్స్ ఛేంజ్

ఇప్పటి వరకు ధరతో సంబంధం లేకుండా ఏదైనా నాలుగు చక్రాల వాహనం కొనుగోలు చేయాలంటే పాన్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలి. కానీ కొత్త ముసాయిదా నిబంధనల ప్రకారం, రూ.5 లక్షల కంటే తక్కువ ధర ఉన్న వాహనాలకు పాన్ కార్డు సమర్పించాల్సిన పనిలేదు. అయితే తొలిసారి రూ.5 లక్షల కంటే ఎక్కువ ధర ఉన్న టూవీలర్ (బైక్ /స్కూటర్ ) కొనుగోలుకు పాన్ కార్డు తప్పనిసరి చేయాలని ప్రతిపాదించారు.

హోటల్ బిల్లులకు కూడా

పర్యాటక, ఆతిథ్య రంగాలను ప్రోత్సహించేందుకు హోటల్ , రెస్టారెంట్ బిల్లు చెల్లింపు పరిమితిని రెట్టింపు చేశారు. గతంలో రూ.50వేలకు పైన బిల్లు చెల్లించాలంటే పాన్ ఇవ్వాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిమితిని రూ.1 లక్షలకు పెంచారు. ఈ నిబంధన బాంక్వెట్ హాళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఈవెంట్ మేనేజ్ మెంట్ సేవలకు కూడా వర్తిస్తుంది.

రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం

రియల్ ఎస్టేట్ మార్కెట్ లో పారదర్శకతను పెంచుతూనే, రాతపనిని తగ్గించేందుకు ఈ ముసాయిదాలో పలు నిబంధనలు మార్చారు. ఆస్తుల కొనుగోలు, విక్రయం లేదా కానుక (గిఫ్ట్ ) కింద జరిగే లావాదేవీలకు ఉన్న పాన్ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచారు. అంటే రూ.20 లక్షల కంటే ఎక్కువ విలువైన ఆస్తి లావాదేవీలకు మాత్రమే పాన్ కార్డు సమర్పించాల్సి ఉంటుంది.


ఇన్సూరెన్స్ సేవలకు

ఇక బీమా కంపెనీల నుంచి ఏదైనా పాలసీ కొనుగోలు చేయాలంటే, పాన్ కార్డు తప్పనిసరి చేయాలనే కొత్త నిబంధనలు ప్రతిపాదిస్తున్నాయి. మొత్తంగా చూసుకుంటే, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి, పన్ను చెల్లింపుదారులకు వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ఈ మార్పులు బాగా ఉపకరిస్తాయని చెప్పవచ్చు. ఆదాయ పన్ను శాఖ 2026 ఫిబ్రవరి 22 నుంచి ఈ ముసాయిదా నిబంధనలపై అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేయాలని ప్రజలను కోరింది. ఒక వేళ ఈ ముసాయిదాకు ఆమోదం లభిస్తే, ఈ 2026 ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

ఏప్రిల్ 1 నుంచి కొత్త చట్టం అమల్లోకి

న్యూ ఇన్ కంట్యాక్స్ యాక్ట్ -2025 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. సామాన్యులు కూడా ఈజీగా అర్థం చేసుకునేలా ఫారమ్ లను సరళతరం చేసామని తెలిపారు. ఎన్ ఆర్ ఎస్ కింద టీసీఎస్ రేటు 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించాలని నిర్ణయించామన్నారు. సవరించిన పన్ను రిటర్నుల దాఖలు గడువును డిసెంబర్ 31 నుంచి మార్చి 31 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ బడ్జెట్లో మధ్యతరగతి ప్రజలు ఎదురుచూసిన ఆదాయపు పన్ను మినహాయింపులు ఏమీ లేవు. ఈసారి పన్ను శ్లాబుల్లో ఎటువంటి మార్పులు చేయనప్పటికీ, దశాబ్దాల కాలం నాటి పాత చట్టానికి స్వస్తి పలుకుతూ కొత్త అధ్యాయానికి తెరలేపారు. 60 ఏళ్ల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో, ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం-2025 అమల్లోకి తెస్తామని చెప్పారు. సంక్లిష్టంగా ఉన్న సెక్షన్లను 819 నుంచి 536కి తగ్గించి, సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా దీనిని రూపొందించామని చెప్పారు. గతేడాది ప్రకటించిన విధంగానే పన్ను శ్లాబులను ఉంచారు. అయితే సెక్షన్ 87ఏ కింద లభించే పన్ను రిబేట్ వల్ల రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఎటువంటి పన్ను పడదు. దీనికి అదనంగా రూ.75,000 స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే, రూ.12.75 లక్షల వరకు ఆదాయం ఉన్న శాలరీడ్ ఎంప్లాయిస్‌కు జీరో పన్ను వర్తిస్తుంది.

# మదుపర్లకు భద్రత.. మార్కెట్‌కు ముప్పు!



ఈ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ కొందరిని మెప్పించగా.. మరికొందరిని నిరాశపర్చింది. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌పై కూడా పడింది. 1999 తర్వాత మళ్లీ ఆదివారం నిర్వహించిన 'ఫుల్ సెషన్' నష్టాల్లో ముగిసింది. సెన్సెక్స్ సుమారు 1500 పాయింట్లు, నిఫ్టీ సుమారు 500 పాయింట్లు పడిపోయింది. అయితే ఈ బడ్జెట్లో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌కు సంబంధించి 'ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్' విభాగంలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చర్చ నీయాంశంగా మారింది.

మదుపర్లకు భద్రత.. మార్కెట్‌కు ముప్పు

ఈ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ కొందరిని మెప్పించగా.. మరికొందరిని నిరాశపర్చింది. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌పై కూడా పడింది. 1999 తర్వాత మళ్లీ ఆదివారం నిర్వహించిన 'ఫుల్ సెషన్' నష్టాల్లో ముగిసింది. సెన్సెక్స్ సుమారు 1500 పాయింట్లు, నిఫ్టీ సుమారు 500 పాయింట్లు పడిపోయింది. అయితే ఈ బడ్జెట్లో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌కు సంబంధించి 'ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్' విభాగంలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చర్చ నీయాంశంగా మారింది. ఇది మదుపర్లకు భద్రతగా కొందరు విశ్లేషిస్తుండగా.. మరికొందరు భవిష్యత్తులో 'మార్కెట్'కు ముప్పు తప్పదేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన పన్నులు..

తాజా బడ్జెట్‌లో కేంద్రం 'డెరివేటివ్స్ మార్కెట్'కు సంబంధించి పన్నులను భారీగా పెంచింది. స్పెక్యులేషన్‌ను తగ్గించే పేరుతో ఎస్టీటీ (సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్) రేట్లను సవరించింది. ఈక్విటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై పన్నును 150 శాతం పెంచింది. మరీ ముఖ్యంగా రిటైల్ ట్రేడర్లు ఎక్కువగా ఆసక్తి చూపించే ఆప్షన్స్ ట్రేడింగ్‌లో.. ప్రీమియం విలువను 50 శాతం పెంచింది. ఫ్యూచర్స్ ఎక్సర్ సైజ్ చేసేటప్పుడు ఉన్న ఎస్టీటీని 20 శాతం పెంచింది.

సర్కారు చెప్పిన 'లక్ష్యాలు' మంచివే అయినా..

ఈ పన్ను పెంపులను 'సామాన్యుల రక్షణ కవచం'గా కొందరు అభివర్ణిస్తున్నారు.. గతంలో విడుదలైన నివేదికల ప్రకారం.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ విభాగంలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో 90 శాతం మంది నష్టాల పాలవుతున్నారు. స్టాక్ మార్కెట్‌పై పరిజ్ఞానం లేని యువత, వేతన జీవులు.. త్వరగా సంపన్నులవ్వాలనే ఆశతో ఇందులో దిగి ఉన్నది పోగొట్టుకుంటున్నారు. పన్నులు పెంచడం ద్వారా వీరి ప్రవేశాన్ని కఠినతరం చేసినట్లవుతుంది. మరోవైపు స్టాక్ మార్కెట్ అనేది సంపద సృష్టికి వేదిక.. కానీ క్షణాల్లో లాభ నష్టాలను తేల్చే జూదశాలగా కొందరు మార్చేశారు. అధిక పన్నుల వల్ల స్పెక్యులేషన్ ఆధారంగా జరిగే ట్రేడింగ్ తగ్గి.. పెట్టే పెట్టుబడులు స్థిరమైన ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్ల వైపు మళ్లే అవకాశముంది. చిన్న మొత్తాలతో పెద్ద రిస్క్ తీసుకునే ధోరణిని తగ్గించి.. ప్రజల్లో పొదుపు, సురక్షితమైన పెట్టుబడి అలవాట్లను ప్రోత్సహించడానికి ఈ పన్ను పెంపు దోహదపడుతుందనే అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం!

ఈ పన్ను పెంపు వల్ల మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ఆందోళనలు సైతం వ్యక్తమవుతున్నాయి. మార్కెట్ సజావుగా సాగాలంటే కొనుగోలు, అమ్మకం దారుల రద్దీ (లిక్విడిటీ/వాల్యూమ్) ఉండాలి. పన్ను భారం వల్ల ట్రేడర్లు మార్కెట్ నుంచి తప్పుకుంటే ట్రేడింగ్ పరిణామం భారీగా పడిపోతుంది. దీని వల్ల పెద్ద ఇన్వెస్టర్లు తమ షేర్లను అమ్ముకోవాలన్నా, కొనాలన్నా ఇబ్బంది అవు తుంది. ఇది మార్కెట్ పతనానికి దారితీయొచ్చుననే ఆందోళన సైతం ఉన్నది. మ్యూచువల్ ఫండ్స్, బీమా సంస్థలు తమ నష్టాల ను తగ్గించుకోవడానికి ఎఫ్ అండ్ ఓ మార్కెట్‌ను వాడుకుంటాయి. ఇప్పుడు పన్నుల పెంపుతో ఇది ఖరీదైన వ్యవహారంగా మారుతుంది. పరోక్షంగా ఈ భారం మళ్లీ సామాన్య మదుపర్లపైనే పడుతుంది. చట్టబద్ధమైన పన్నులు భరించలేక ట్రేడర్లు ప్రభుత్వ నియంత్రణ లేని 'డబ్బా ట్రేడింగ్' లేదా విదేశీ యాప్స్ ద్వారా జరిగే ఫారెక్స్, క్రిప్టో ట్రేడింగ్ వైపు మళ్లే ప్రమాదముంది. అంతేకాకుండా స్టాక్ బ్రోకింగ్ సంస్థలు, ట్రేడింగ్ పై ఆధారపడి జీవిస్తున్న ప్రొఫెషనల్ ట్రేడర్ల ఆదాయంపై ఇది కోలుకోలేని దెబ్బవేస్తుంది. ఫిన్ టెక్ రంగంలో ఉద్యోగాల కోతకు సైతం దారితీయొచ్చు. సామాన్యులను ఆర్థిక నష్టాల నుంచి కాపాడాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినా.. దాని కోసం ఎంచు కున్న మార్గం మార్కెట్ సమతుల్యను దెబ్బతీయొద్దు. ప్రభుత్వం మార్కెట్ పరిస్థితులను నిశితంగా గమనిస్తూ.. అవసరమైతే భవిష్యత్తులో దిద్దుబాటు చర్యలు చేపడితే బాగుంటుంది.

# లవ్ ఉన్నా లవర్ లేదని ఫీలైపోతున్నారా..! ఇదిగో చిట్కా!

**జంటలేని ఒంటరి జీవితం ఎందుకు? అనుకోకండి బ్రో.. మీకు వాలెంటైన్స్ డే రోజు ఏం చేయాలనే సందేహమే అవసరం లేదు. ఆరోజు మీ ఆలోచనలు ఆందోళనకరమైన విషయాలవవైపు వెళ్లకుండా ఉండేందుకు వివిధ పనులు, కార్యకలాపాలు మస్తు ఉంటాయి.**




ఒకప్పుడు లవ్ చేసుకోవడమంటే పెద్ద టాస్కే.. పైగా అది అందరికీ చెప్పకూడని రహస్యంగా భావించే వారు. ఇప్పుడట్లేం లేదు బ్రో.. అంతా ఓపెన్ టాప్ సీక్రెట్లే..! పైగా ఈ రోజుల్లో గర్ల్ ఫ్రెండ్ లేదని నామోషీగా ఫీలయ్యే బాయ్స్.. బాయ్ ఫ్రెండ్ లేదని నామోషీగా ఫీలయ్యే గర్ల్స్ ఎక్కువే ఉంటున్నారడం ఏమాత్రం అతిశయోక్తి కాదు! పైగా అసలే వాలెంటైన్స్ డే సందర్భమిది. మరి గర్ల్ ఫ్రెండ్ లేదా బాయ్ ఫ్రెండ్ లేని వాళ్ల పరిస్థితి ఏంటి? అని కూడా కొందరు సరదాగా మాట్లాడుకుంటున్నారు సోషల్ మీడియాలో.. అలాంటి వారికోసం కూడా ఏదో ఒక మార్గం లేకపోలేదు బ్రో/సిస్ అని సలహాలిస్తున్నారు పలువురు.. అవేంటో చూద్దాం పదండి! లవర్ ఉన్నోళ్లకేంటి బ్రో.. నచ్చిన విధంగా వాలెంటైన్స్ డేను జరుపుకుంటారు. ఆరోజు సినిమాలకో, షికార్లకో, విహార యాత్రలకో ప్లాన్ చేసుకుంటారు. కొందరు ఇంట్లోనే ఉండి ఎంజాయ్ చేస్తారు. ఇదంతా పక్కన పెడితే.. మరి మా సంగతేంటి? అనే సందేహాలు 'ఏక్ నిరంజన్'లను, 'పెళ్లి కాని ప్రసాదు'లను వెంటాడుతుంటాయి. అయితే మీకు లేనంత మాత్రాన మీరలా ఫీల్ అవ్వాల్సిన అవసరం లేదంటున్నారు కొందరు నిపుణులు. గర్ల్ ఫ్రెండ్ లేని యువకులు లేదా బాయ్ ఫ్రెండ్ లేని యువతులు, ఒంటరి వాళ్లమని, జంట లేదని, తమకేం సరదాలుంటాయని నిరాశ చెందాల్సిన పని లేదని చెబుతున్నారు. గర్ల్/బాయ్ ఫ్రెండ్ లేకపోయినా అందమైన క్షణాలను ఆస్వాదించే సరదా కార్యకలాపాలు చాలానే ఉంటాయి ట్రై చేయండని చెబుతున్నారు.

ఇలా ప్లాన్ చేసుకోవచ్చు..

పార్ట్‌నర్ లేదా బాయ్/గర్ల్ ఫ్రెండ్ లేకున్నా ఆనందంగా గడపడానికి అనేక మార్గాలు ఉంటాయి. "ముఖ్యంగా ఒంటరి వ్యక్తులు ఆ రోజు తమను తాము ప్రేమించుకోండి. ఇష్టమైన పనులు మీకోసం చేసుకోండి. దీనివల్ల మీలో గొప్ప అనుభూతి కలుగుతుంది. మీ భవిష్యత్తుకోసం మీరు మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతారు. మీ ఆరోగ్యంపట్ల మీరు తగిన జాగ్రత్తలు తీసుకోగలుగుతారు. మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం, మీ పై మీరు నమ్మకాన్ని కలిగి ఉండటం ప్రేమకు మరో రూపంగా నిలుస్తుంది" అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇలా ఉండే వ్యక్తులు ఆత్మ విశ్వాసంతో ఉండి అనేక విజయాలు సాధించగలుగుతారు. తద్వారా సమాజంలో గుర్తింపు, ఆదరణ, ప్రేమ సహజంగానే లభిస్తుంటాయి. పైగా 'మిమ్మల్ని మీరు నిజంగా ప్రేమించుకున్నప్పుడే ఇతరులను ప్రేమించగలుగుతారు' అంటుంటారు. కాబట్టి మీరు ఒంటరిగా ఉన్నట్లయితే అస్సలు ఫీలవ్వకండి. వాలెంటైన్స్ డే రోజు సరదాగా, మరింత ఉత్సాహంగా ఉండేలా ప్లాన్ చేసుకోండి.

ఫ్రెండ్స్‌తో కలిసి..

లైఫ్‌లో ఒంటరితనం లేదా పార్టనర్ లేకుండా ఉండటం కూడా అత్యంత సహజమైన దశ, యుక్త వయస్సుకు రాగానే వెంటనే గర్ల్ ఫ్రెండో, బాయ్ ఫ్రెండో కలిగి ఉండాలనే రూల్ ఏమీ లేదు కదా! ప్రతి ఒక్కరూ ప్రేమలో పడి చెట్ట పట్టాలేసుకుని తిరుగాలని కూడా లేదు. ఎవరి చాయిస్‌ను బట్టి వారు ఉంటారు. ఎవరి ఆసక్తిని బట్టి వారు మెలుగుతుంటారు. ఆయా పరిస్థితులు, అవకాశాలు కూడా సరదాలు, సంతోషాలు, పార్టనర్లు వంటి విషయాల్లో ప్రభావం చూపుతుంటాయి. సో.. మీరు మీ విషయంలో అస్సలు దిగులు పడకూడదంటున్నారు నిపుణులు. మీరు ఏక్ నిరంజన్‌లు అయినా సరే.. వాలెంటైన్స్ డే రోజు, మీ లాంటివారు ఇంకెంతోమంది ఉంటారని మర్చిపోకండి. మీ స్నేహితుల్లోనే చాలా మంది సింగిల్స్ ఉంటారు. వారితో కలిసి ఆ రోజు సరదాగా గడిపే ప్లాన్ చేసుకోండి. అందరూ కలిసి పార్టీ చేసుకోవచ్చు. నచ్చితే ఏ సముద్ర తీరానికో వెళ్లి క్యాండిల్లైట్ పార్టీ కూడా చేసుకోవచ్చు. అందరూ కలిసి సినిమాలకు, విహారాలకు వెళ్లొచ్చు. అందర్నీ ఉత్తేజ పరిచే సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చు. సంగీతాన్ని ఆస్వాదించవచ్చు. ఒంటరి వారందరూ కలిసి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. చేయాలే కానీ బోలెడన్ని పనులుంటాయ్.. పంచుకోవాలి కానీ అనేక వేదికలు మీకోసం సిద్ధంగా ఉంటాయ్.

నచ్చిన ప్రదేశానికి వెళ్లి..

ఫ్రెండ్స్‌తో కలిసి నచ్చిన ప్రదేశానికి వెళ్లి అక్కడి పరిసరాలను ఆస్వాదించవచ్చు. ఫిబ్రవరి 14 నాడు నచ్చిన హోటల్‌కు వెళ్లి రుచికరమైన ఆహారంతో లంచ్ లేదా డిన్నర్ చేయవచ్చు. అందరూ కలిసి సరదాగా మాట్లాడుకోవచ్చు. వాలెంటైన్స్ డే గురించి చర్చించవచ్చు. అందరూ కలిసి ఫోటోలు దిగడం, వివిధ ఆటలు ఆడటం చేయవచ్చు. ఫ్రెండ్స్‌తో సరదాగా గడపడం ఇష్టం లేకుంటే ఒంటరిగా ఉండి కూడా మీరు ఆనందాన్ని ఆస్వాదించవచ్చు. మీ అందం, ఆహార్యంపై దృష్టి పెట్టండి. లేదా మీకు ఇష్టమైన దుస్తులు కొనడానికి, ఫేషియల్ చేసుకోవడానికి సమయం కేటాయించుకోండి. నచ్చిన హెయిర్‌కట్‌ని చేయించుకోండి. దీనివల్ల మీ మనసులో అందమైన అనుభూతి కలుగుతుంది.

అక్కడే ఆగిపోకండి.. !

ఆ రోజు మీరు సినిమా చూడాలంటే పార్టనర్ లేరని ఆగిపోకండి. అలా లేని ఇతర స్నేహితులతో కలిసి సినిమాకు వెళ్లండి. లేకుంటే ఇంట్లోనే మీకు నచ్చిన సినిమాలు, సిరీస్‌లు చూడండి. మీరే ఏవైనా రీల్స్ చేయండి. దీంతో మీలో ఆరోజు ఆనందం రెట్టింపవుతుంది. మీలోని అందమైన, ఉత్సాహ భరితమైన భావోద్వేగాలవల్ల ఆరోగ్యానికి మేలు చేసే హార్మోన్‌లు కూడా మీ మెదడులో రిలీజ్ అవుతాయి. మిమ్మల్ని మరింత ఉత్సాహంగా ఉంచుతాయి. ఫ్రెండ్స్‌తో కలిసి సినిమాలు చూడటానికి ఇష్టం లేకపోతే, మరో మార్గం ఉంది. ఇంట్లో కుటుంబ సభ్యులతో, తోబుట్టువుతో కలిసి డిన్నర్ చేయడం, సినిమాలు చూడటం చేయవచ్చు. మీకు డ్యాన్స్ ఇష్టమైతే అది కూడా ప్రాక్టీస్ చేయవచ్చు. కొత్త కొత్త బీట్స్ గురించి తెలుసుకోవచ్చు.

ఈ యాక్టివిటీస్‌లో పాల్గొనవచ్చు

వాలెంటైన్స్ డే రోజు ఇబ్బందిగా ఫీలవ్వకుండా ఉండేందుకు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కూడా ఎంచుకోవచ్చు. ఆ రోజు అనాథాశ్రమానికో, వృద్ధాశ్రమానికో వెళ్లి అక్కడ గడపవచ్చు. వివిధ పనుల్లో సాయం చేయవచ్చు. ఆయా వ్యక్తులతో సంభాషించడం మీకు ఇష్టమైతే అలా కూడా చేయవచ్చు. వారి గురించి తెలుసుకున్నాక మీలో ఏవైనా ఐడియాలు వస్తే పంచుకోవచ్చు.

ఆహ్లాదకరంగా, ఆనందంగా..

జంటలేని ఒంటరి జీవితం ఎందుకు? అనుకోకండి బ్రో.. మీకు వాలెంటైన్స్ డే రోజు ఏం చేయాలనే సందేహమే అవసరం లేదు. ఆరోజు మీ ఆలోచనలు ఆందోళనకరమైన విషయాలవవైపు వెళ్లకుండా ఉండేందుకు వివిధ పనులు, కార్యకలాపాలు మస్తు ఉంటాయి. మీరుండే రూమ్, హాస్టల్ గది లేదా మీ ఇంటిని సర్దుకోవచ్చు. అందంగా డెకరేట్ చేసుకోవచ్చు. ఆహ్లాదకరమైన వాతావరణం కలిగేలా తీర్చిదిద్దుకోవచ్చు. మీరే స్వయంగా మార్కెట్‌కు వెళ్లి అలంకరణ వస్తువులను తీసుకొచ్చి అలంకరించుకోవచ్చు. మీరు కూడా అందంగా ముస్తాబై అద్దంలో చూసుకుని మురిసిపోవచ్చు. కుటుంబ సభ్యులు మెచ్చే పనులు చేయవచ్చు. ఇష్టమైన వంటకాలు వండుకొని తినవచ్చు. లేదా ఆర్డర్ చేసుకోవచ్చు. నచ్చిన పుస్తకాలు చదవొచ్చు. పెండింగ్‌లో ఉన్న మీకు ఇష్టమైన పనులు పూర్తి చేయవచ్చు. పెరట్లో కొత్తగా మొక్కలను నాటవచ్చు. మనసులో ఎవరైనా ఉంటే ప్రపోజ్ చేయవచ్చు. చేయాలేగానీ అనేక రకాల పనులు, కార్యకలాపాలు ఉంటాయి. అవి మిమ్మల్ని సంతోషంగా ఉంచుతాయి. కాబట్టి డోంట్ వర్రీ బాయ్స్ అండ్ గర్ల్స్!

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో కీలక మార్పులు

**భారత్- అమెరికా దేశాల మధ్య కుదిరిన చారిత్రాత్మక మధ్యంతర వాణిజ్య ఒప్పందం లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఒప్పందానికి సంబంధించి శ్వేతసౌధం విడుదల చేసిన 'ఫ్యాక్ట్ షీట్' లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి.**



భారత్- అమెరికా దేశాల మధ్య కుదిరిన చారిత్రాత్మక మధ్యంతర వాణిజ్య ఒప్పందం లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఒప్పందానికి సంబంధించి శ్వేతసౌధం విడుదల చేసిన 'ఫ్యాక్ట్ షీట్' లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. తొలుత విడుదల చేసిన నివేదికలో భారత్ అమెరికాకు చెందిన 'పప్పుధాన్యాలపై' పన్నులు తగ్గించనుందని పేర్కొన్న అమెరికా, తాజాగా సవరించిన నివేదికలో ఆ పదాన్ని పూర్తిగా తొలగించింది. కాగా భారత వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే ఈ అంశాన్ని ఒప్పందంలో భాగంగా భారత్ అంగీకరించలేదని, అందుకే శ్వేతసౌధం ఈ సవరణ చేయాల్సి వచ్చిందని నిపుణులు భావిస్తున్నారు. వాణిజ్య లక్ష్యాల విషయంలో కూడా శ్వేతసౌధం తన పదజాలాన్ని మార్చుకుంది. అమెరికా నుంచి సుమారు 500 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయడానికి భారత్ 'కట్టుబడి ఉంది'అని మొదట పేర్కొన్న శ్వేతసౌధం, ఇప్పుడు దానిని భారత్ 'ఉద్దేశిస్తోంది' అని మార్చింది. దీనివల్ల ఈ కొనుగోళ్లు ఒక తప్పనిసరి ఒప్పందం కాదని, కేవలం భవిష్యత్తు వాణిజ్య అంచనాలు మాత్రమేనని స్పష్టమవుతోంది. ఈ మార్పు ద్వారా భారత్ తన సార్వభౌమత్వాన్ని, వాణిజ్య వెసులుబాటును కాపాడుకోగలిగిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరో ముఖ్యమైన మార్పు ఈ డీల్‌లో మారో మారు.. డిజిటల్ సేవల పన్ను విషయంలో జరిగింది. భారత్ తన డిజిటల్ పన్నును తొలగిస్తుందని అమెరికా తొలుత ప్రకటించినప్పటికీ, తాజా నివేదికలో ఆ వాక్యాన్ని తొలగించి, కేవలం డిజిటల్ వాణిజ్య నిబంధనలపై చర్చలు జరపడానికి రెండు దేశాలు అంగీకరించాయని మాత్రమే పేర్కొంది. అలాగే, భారత్ కొనుగోలు చేయాల్సిన వస్తువుల జాబితా నుంచి 'వ్యవసాయ ఉత్పత్తులు' అనే పదాన్ని తొలగించి, కేవలం ఇంధనం కమ్యూనికేషన్ టెక్నాలజీ, బొగ్గు వంటి రంగాలకు మాత్రమే పరిమితం చేశారు. ఈ సవరణలు భారత వాణిజ్య వ్యూహానికి దక్కిన విజయంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశీయ రైతులకు, ఐటీ రంగ ప్రయోజనాలకు విఘాతం కలగకుండా భారత్ తన అభ్యంతరాలను గట్టిగా వినిపించడంతోనే శ్వేతసౌధం ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల మధ్య పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన ఈ ఒప్పందం కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని చర్చల ద్వారా పూర్తి స్థాయి వాణిజ్య ఒప్పందానికి మార్గం సుగమం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# నెలసరి ఆలస్యమవుతోందా - ఇవి చెక్ చేసుకోవాలంటున్న నిపుణులు!



రుతు క్రమంలో ఇబ్బందులకు మానసిక ఒత్తిడితోపాటు అధిక వ్యాయామమూ కారణం కావొచ్చుట!

నెలసరి కొన్నిసార్లు ముందుగా లేదంటే ఆలస్యంగా రావడం మామూలే! అయితే, కొంతమందిలో ప్రతిసారీ ఇలాగే జరుగుతుంటుంది. హార్మోన్ల అసమతుల్యతే దీనికి కారణమనుకుంటారు. కానీ, ఇది నిజం కాదంటున్నారు నిపుణులు. జీవనశైలి మార్పులు, పలు ఆరోగ్య సమస్యలూ ఇందుకు కారణం కావచ్చని చెబుతున్నారు. అందుకే ప్రతి నెలా పిరియడ్స్ ముందుగా లేదంటే ఆలస్యంగా వస్తున్నట్లు గమనిస్తే, ఎవరికి వారే స్వయంగా కొన్ని ప్రశ్నలు వేసుకోవాలని పేర్కొంటున్నారు. తద్వారా అసలు సమస్యేంటో గుర్తించి, మొదట్లోనే డాక్టర్‌ని సంప్రదించి చికిత్స తీసుకోవచ్చని సూచిస్తున్నారు. మరి, మిమ్మల్ని మీరు అడగాల్సిన ప్రశ్నలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

ఒత్తిడికి గురవుతున్నానా :

ప్రస్తుతం చిన్న చిన్న విషయాలకే ఒత్తిడికి గురవడం, ఆందోళన చెందడం చాలామందిలో కనిపిస్తుంది. అయితే, ఇలా ఒత్తిడికి గురైన ప్రతిసారీ శరీరంలో కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇది ఇతర హార్మోన్ల స్థాయుల పైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో నెలసరిని క్రమబద్ధీకరించే ల్యుటినైజింగ్, ఫాలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ వంటి హార్మోన్ల స్థాయులు అదుపు తప్పుతాయని పేర్కొంటున్నారు. దీని ప్రభావం నెలసరిపై పడి.. తద్వారా ఇర్రెగ్యులర్ పిరియడ్స్‌కు దారితీస్తుందని తెలియజేస్తున్నారు. కాబట్టి నెలనెలా పిరియడ్స్ ఆలస్యమైతే.. 'తాము ఏ విషయంలోనైనా టెన్షన్ పడుతున్నావ' అని ఎవరికి వారే ప్రశ్నించుకోవాలని సూచిస్తున్నారు. ఫలితంగా మీ ఇర్రెగ్యులర్ పిరియడ్స్‌కి ఒత్తిడి కారణమా కాదా అనేది తెలుస్తుందని సలహా ఇస్తున్నారు. ఒత్తిడి.. రుతు చక్రంపై ప్రభావం చూపుతుందని ఎశ్రీవజవశ్రీఖఅంఎశ్రీఅఅఎ అధ్యయనం పేర్కొంది.

డైటింగ్ వల్లా :

శరీరానికి పోషకాలన్నీ అందినప్పుడే హార్మోన్లు సక్రమంగా పని చేస్తాయి. కానీ, కొందరైతే డైటింగ్ పేరుతో కడుపు మాడ్చుకుంటారు. దీనివల్ల శరీరానికి సరిపడా పోషకాలు, క్యాలరీలు అందవట. దీనివల్ల కూడా ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ వంటి ప్రత్యుత్పత్తి హార్మోన్ల అసమతుల్యత తలెత్తుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇదీ నెలసరి క్రమం తప్పడానికి, ఆలస్యంగా రావడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే పిరియడ్స్ ప్రతి నెలా ఆలస్యమవుతుంటే.. తాము డైట్‌లో ఏవైనా మార్పులు చేసుకున్నామా? క్యాలరీల్ని తగ్గించామా అనే దిశగానూ ఆలోచించాలంటున్నారు. ఋతుక్రమ రుగ్మతలు ఉన్న మహిళలు అధిక చక్కెర కలిగిన ఆహారాలు లేదా పానీయాలను ఎక్కువగా తీసుకుంటారని, తగినంత పోషకాలు తీసుకోరని చీఫ్ఱశీఖ్రీ ాఱఎత్ఖుతీం శీట వీవసఱఅఎఱఅవ అధ్యయనం పేర్కొంది. లతో సార్ట్ చేస్తారు. కానీ, కొంతమంది త్వరగా బరువు తగ్గాలని మొదట్లోనే అధిక తీవ్రత ఉన్న వ్యాయామాల్ని రొటీన్‌లో చేర్చుకుంటారని నిపుణులు చెబుతున్నారు. దీనికి తోడు ఆహారం కూడా సరిగ్గా తీసుకోరని చెబుతున్నారు. ఫలితంగా, శరీరం శక్తి స్థాయుల్ని కోల్పోతుందంటున్నారు. ఇది పిరియడ్స్ పై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలియజేస్తున్నారు. తద్వారా నెలసరి ఆలస్యమవడం, కొంతమందిలో ఆగిపోవడం కూడా జరుగుతుందంటున్నారు. అంతేకాదు, ఉన్నట్లుండి బరువు తగ్గినా, పెరిగినా కూడా పిరియడ్స్ సమస్యలు తప్పవంటున్నారు. నెలసరిని క్రమబద్ధీకరించే ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ హార్మోన్లలో హెచ్చుతగ్గులే ఇందుకు ప్రధాన కారణమట! కాబట్టి, నెలసరి ఆలస్యమైతే మీ శారీరక బరువు, వ్యాయామాల విషయాల్లోనూ ఈ ప్రశ్నలు సంధించుకోవడం వల్ల అసలు కారణమేంటో ఓ అవగాహన వస్తుందని పేర్కొంటున్నారు. క్రమరహిత రుతుస్రావానికి అధిక వ్యాయామం కూడా ఒక కారణమని అఅఎష్ట్రఃఅఅష్ట్రశ్రీజ అధ్యయనం పేర్కొంది.

మందుల ప్రభావమేమో :

దీర్ఘకాలం మందులు వాడే వారు, వాటిని మార్చినా మొదట్లో కొన్నాళ్ల పాటు నెలసరి అదుపు తప్పడం గమనిస్తుంటాం. ముఖ్యంగా, గర్భ నిరోధక మాత్రలు, ఒత్తిడిని తగ్గించే మందులు, థైరాయిడ్-స్థూలకాయానికి సంబంధించిన మందులు, కొన్ని రకాల నొప్పి నివారిణులు కూడా నెలసరిపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, రక్తస్రావంలోనూ హెచ్చుతగ్గులొస్తాయని చెబుతున్నారు. అందుకే పిరియడ్స్ విషయంలో మార్పులేవైనా గమనిస్తే, 'నేను వాడే కొత్త మందుల వల్లే ఇలా జరుగుతోందేమో'నని ఒకటికి రెండుసార్లు ప్రశ్నించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

నిద్ర సరిపోతోందా :

పని ఒత్తిడి, షిఫ్టుల వల్ల ఇప్పుడు చాలామంది ప్రశాంతమైన నిద్రకు నోచుకోలేకపోతున్నారు. దీని ప్రభావం ఆరోగ్యంపై పడుతుందంటున్నారు నిపుణులు. తద్వారా బరువు పెరగడం, ఒబెసిటీ, పీసీఓఎస్ వంటి సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు.

# ఫైనల్‌గా అనిల్ ఓపెన్ అయ్యాడు!

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ విజయ్ నటించిన భారీ యాక్షన్ పొలిటికల్ డ్రామా 'జన నాయగన్'. హెచ్. వినోద్ డైరెక్ట్ చేసి ఈ మూవీ సెన్సార్ వివాదం కారణంగా రిలీజ్ సందిగ్ధంలో పడిన విషయం తెలిసిందే. మద్రాస్ హైకోర్ట్ సింగిల్ బెంచ్ సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేయాలని అదేశాలు జారీ చేసినా ఆ తీర్పుని సీబీఎఫ్‌సీ వర్గాలు సవాల్ చేస్తూ హై కోర్టు డివిజన్ బెంచ్ ని సంప్రదించడంతో తత్కాలిక స్టే విధించిన న్యాయ స్థానం తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీ రిలీజ్ ఇప్పట్లో అయ్యే పరిస్థితి లేదని స్పష్టమవుతోంది.

**ఈ నేపథ్యంలోనే 'భగవంత్ కేసరి' డైరెక్టర్ అనిల్ రావిపూడి 'జన నాయగన్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు**




బయోపిక్స్ కోసం ఎదురు చూస్తోన్న హీరోయిన్ ఇదిలా ఉంటే విజయ్ 'జన నాయగన్' తెలుగు హిట్ ఫిల్మ్ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ కొన్ని రోజులు ప్రచారం జరిగింది. ఇటీవల సినిమా ట్రైలర్ రిలీజ్ తరువాత ఆ ప్రచారం నిజమని తేలడంతో బాలయ్య క్యారెక్టర్‌లో విజయ్ ఎలా చేశాడనే ఆసక్తి అభిమానుల్లో మొదలైంది. ఈ నేపథ్యంలోనే 'భగవంత్ కేసరి' డైరెక్టర్ అనిల్ రావిపూడి 'జన నాయగన్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ట్రైలర్‌లో నాలుగు సన్నివేశాలు చూసి 'భగవంత్ కేసరి'ని యథాతథంగా తీశారని అనడం సబబు కాదు అన్నారు. ఏ రోజు ఖర్చు ఆరోజు లెక్క తేల్చే దర్శకుడు! అనిల్ రావిపూడి ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కించిన మూవీ 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా 'భగవంత్ కేసరి' రీమేక్‌పై అడిగిన ప్రశ్నకు అనిల్ ఆసక్తికరంగా స్పందించాడు. సినిమా వచ్చే వరకు సోషల్ మీడియాలో చర్చ అనవసరమని చెప్పాడు. -భగవంత్ కేసరి- మూవీ మూల కథను తీసుకుని అక్కడి నేటీవిటీకి తగ్గట్టుగా మార్పులు చేసుకుని ఉంటారు. బహుషా ఓపెనింగ్ సీన్స్, ఇంటర్వెల్ ఇలా కొన్ని పార్ట్‌లు యథాతథంగా తీసి ఉండవచ్చు. మిగిలినదంతా మార్చి ఉంటారు.సినీ మాఫియా- ప్రభుత్వం కలిసి లూటీ చేస్తున్నాయి: సీపీఐ నారాయణ విలన్ ట్రాక్ మొత్తం మారిపోయినట్టుగా కనిపిస్తోంది. రోబోట్స్ కూడా ఉన్నాయి. సైన్స్ ఫిక్షన్‌ని కూడా జోడించినట్టుగా తెలుస్తోంది. భగవంత్ కేసరి- కంటెంట్ విజయ్ గారికి బాగా నచ్చింది. ఎవరేమనుకున్నా...ఎవరెంత అనుకున్నా సినిమాలో సోల్ బాగుంటుంది. దానికి విజయ్ నటన మరింత బలమవుతుంది. రీమేక్ అనుకున్నప్పుడు ఎవరు తీసినా అలాగే తీయాలి. గతంలో రీమేక్స్ అన్నీ అలా తీసినవే కదా? కరోనా తరువాత రీమేక్స్ తగ్గాయి. అసలు రీమేక్ అంటే ఏమిటి? ఒక భాషలో తీసిన సినిమాని మరో భాషలో తీయడమే కదా! వాళ్లు రీమేక్ అని చెప్పకపోవడానికి కారణం దాని చుట్టూ మరిన్ని విమర్శలు ఎదురవుతాయని భావించి ఉండవచ్చు.చాశ్రీంశీ =ఘుం - ఆరు పదుల వయసులో బాక్సాఫీస్ ఫైట్! తమిళ ప్రేక్షకులకు ఇది కొత్త కథ. అక్కడి వాళ్లందరూ వచ్చి -భగవంత్ కేసరి- చూడలేదు కదా? హిందీ 'దబాంగ్'ను తెలుగులో 'గబ్బర్‌సింగ్'గా మార్చి బాగా తీశారు. మంచి హిట్ కూడా అయింది. ఒక కథకు అక్కడి హీరో బలాలు కూడా తోడైతే సినిమా మరోలా ఉంటుంది. ఇంకా మనం సినిమాని చూడలేదు. ఆయన ఏం చేశారో చూశాకే మాట్లాడాలి. ట్రైలర్‌లో కొన్ని సీన్‌లని చూసి చర్చ చేయడం అనవసరం. కంటెంట్ బయటకు వస్తేనే మాట్లాడాలి. విజయ్ గారికి ఇది మంచి వీడ్కోలు అవ్వాలని కోరుకుంటున్నా- అన్నారు. అనిల్ ఇప్పటికీ -భగవంత్ కేసరి-ని విజయ్ రీమేక్ చేశాడని చెప్పడం లేదు.. అలా అని కాదనీ చెప్పడం లేదు. సినిమా రిలీజ్ వరకు ఈ సస్పెన్స్‌ని ఇలాగే కంటిన్యూ చేసేలా ఉన్నాడుగా.

# టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్.. పవన్!




ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు అరుదైన గౌరవం దక్కింది. టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ టైటిల్ ఆయన ను వరించింది. మార్షల్ ఆర్ట్స్(ప్రాచీన యుద్ధ విద్య) అంటే ఎంతో ఇష్టపడే.. పవన్ కళ్యాణ్.. ఈ కళలో సుమారు 30 ఏళ్లకు పైగా సాధన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన జపాన్‌కు చెందిన కత్తిసాము(కెంజుట్సు)లో ప్రావీణ్యం సంపాయించారు. దీనిలో అధికారికంగా ఆయన అడుగు పెట్టారు. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్‌కు ఇంటర్నేషనల్ గౌరవం దక్కింది. బయోపిక్స్ కోసం ఎదురు చూస్తోన్న హీరోయిన్ కరాటే సహా.. యుద్ధ రీతుల్లో పవన్ కు ఆసక్తి ఎక్కువ. గతంలో ప్రజారాజ్యం పార్టీప్రారంభించినప్పుడు.. యువ రాజ్యం పేరుతో యువతకు కర్రసాము నేర్పించారు. అలా.. ఆయన అప్పటి నుంచి ప్రవేశం పొందారు. ఫిజికల్ ఎక్సర్‌సైజ్‌కే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ ఆర్ట్స్‌పై దృష్టిపెట్టారు. వాటిని ఎంతో ఓర్పుగా నేర్చుకున్నారు. పవన్ కళ్యాణ్ సినిమాల్లో పలు మార్షల్ ఆర్ట్స్ ఘట్టాలు కనిపిస్తాయి. ఈ క్రమంలోనే ఆయన టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ పురస్కారం లభించింది. చాశ్రీంశీ =ఘుం - ఏ రోజు ఖర్చు ఆరోజు లెక్క తేల్చే దర్శకుడు! ఫిఫ్త్ డాన్! సోగోబుడో కనెర్ కై- అనే జపాన్ సంస్థ నుంచి పవన్ కల్యాణ్‌కు గతంలోనే ఫిఫ్త్ డాన్ పురస్కారం లభించింది. వాస్తవానికి జపనీయులు మాత్రమే ఈ కళను నేర్చుకుంటున్నారు. కానీ, తొలిసారి జపాన్ యేతర దేశాల్లో -సోకే మురమత్సు సెన్సెయ్‌లోని -టకెడా షింగెన్ క్లాన్‌లో ప్రవేశం పొందిన తొలి వ్యక్తిగా, అందునా తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా పవన్ కల్యాణ్ ఖ్యాతిని సొంతం చేసుకున్నారు. గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ఆయనకు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' బిరుదు అందించింది.



# దీపికకు 'స్పిరిట్' బ్యూటీ మరో షాక్ ఇచ్చిందా?

బాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ త్రిప్తి ద్రిమి. రణ్‌బీర్ కపూర్ 'యానిమల్' మూవీతో పాపులారిటీని సొంతం చేసుకున్న త్రిప్తి ఈ మూవీతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాతో వచ్చిన క్రేజ్‌తో బాలీవుడ్ లో వరుస క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తూ టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ప్రస్తుతం తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిసి నటిస్తోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగ అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీ 'స్పిరిట్'. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో తనకు జోడీగా త్రిప్తి ద్రిమి నటిస్తోంది. సూపర్‌స్టార్‌తో స్టార్ హీరోయిన్ల వైరం దేనికి? ఇప్పటికే విడుదలైన డైలాగ్ టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. దీనిపైనే త్రిప్తి భారీ ఆశలు పెట్టుకుందట. సందీప్ -యానిమల్-లో త్రిప్తి సెకండ్ హీరోయిన్‌గా కీ రోల్ పోషించడం, ఆ క్యారెక్టర్ క్లిక్ కావడం..త్రిప్తికి మంచి మైలేజ్‌ని అందించడం తెలిసిందే. దాని తరువాత మెయిన్ లీడ్‌గా సందీప్ తనకు ప్రమోషన్ ఇచ్చి -స్పిరిట్- కోసం దించేశాడు. దీంతో తనకిది బిగ్ బ్రేక్ మూవీ కాబోతోందని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. చాశ్రీంశీ =ఘుం - బయోపిక్స్ కోసం ఎదురు చూస్తోన్న హీరోయిన్ వచ్చే ఏడాది భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సందీప్ రెడ్డి వంగ ప్లాన్ చేస్తున్నాడు. ప్రభాస్ ఫస్ట్ టైమ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటంతో దీనిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే త్రిప్తి ద్రిమి ..క్రేజీ స్టార్ దీపికా పదుకోన్‌కు డబుల్ షాక్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఇంతకు ముందు -స్పిరిట్- కోసం దీపికని అనుకున్నారు. అయితే పని గంటలు, రెమ్యునరేషన్, క్రియేటివ్ డిఫరెన్సెస్ కారణంగా ఈ ప్రాజెక్ట్ నుంచి దీపిక తప్పుకుంది. దాంతో సందీప్ రెడ్డి వంగ తన స్థానంలో త్రిప్తి ద్రిమిని ఈ ప్రాజెక్ట్ లోకి తీసుకొచ్చాడు. ఏ రోజు ఖర్చు ఆరోజు లెక్క తేల్చే దర్శకుడు! ఇక దీనికి ముందు కూడా దీపిక మరోఆఫర్‌ని త్రిప్తి గ్రాబ్ చేసింది. అదే -ఓ రోమియో-. విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో సాజిద్ నదియావాలా నిర్మిస్తున్న మూవీ ఇది. ఇందులో షాహీద్ కపూర్ హీరోగా నటిస్తున్నాడు. స్వాతంత్రానంతరం ముంబాయిలో మొదలైన అండర్ వరల్డ్ కార్యకలాపాల నేపథ్యంలో సాగే లవ్‌స్టోరీగా దీన్ని విశాల్ భరద్వాజ్ తెరకెక్కిస్తున్నాడు. షాహీద్‌కు జోడీగా ముందు దీపకనే అనుకున్నారట. అది లేడీ గ్యాంగ్‌స్టర్ క్యారెక్టర్. దీనికి చాలా వరకు శారీరకంగా రిస్క్ చేయాలట. అయితే దీపికకున్న హెల్త్ ప్రాబ్లమ్స్ కారణంగా తను శారీరక ఒత్తిడికి గురయ్యే విషయాలకు దూరంగా ఉండాలని సూచించారట. సినీ మాఫియా- ప్రభుత్వం కలిసి లూటీ చేస్తున్నాయి: సీపీఐ నారాయణ దీంతో డాక్టర్ల సలహా మేరకు దీపిక -ఓ రోమియో- ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందని, తన స్థానంలో త్రిప్తిని తీసుకున్నారని తెలిసింది. దీంతో దీపిక రెండు ప్రాజెక్టలని త్రిప్తి ద్రిమి సొంతం చేసుకుందని సోషల్ మీడియాలో అభిమానులు కామెంట్‌లు చేస్తున్నారు. షాహీద్‌తో కలిసి త్రిప్తి ద్రిమి నటించిన -ఓ రోమియో- ఫిబ్రవరి 13న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే విడుదల చేసిన టీసినిమాపై అంచనాల్ని పెంచేసింది.

# ఆ పేటెంట్ హక్కులు తనవే నట!

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న ఫ్యామిలీ ఫన్ రైడ్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకుడు. డింపుల్ హయాతి, అషికా రంగనాథ్ హీరోయిన్‌లుగా నటించారు. రవితేజ మార్కు మాస్ మసాలా మూవీ కాదిది. ఆయన పంథాకు పూర్తి భిన్నంగా రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ కామెడీ డ్రామా. జనవరి 13న సంక్రాంతి రేసులో దిగుతోంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రమోషనల్ వీడియోలు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. వైఫ్, గాళ్ ఫ్రెండ్ మధ్య నలిగే ఓ యువకుడి కథగా దీన్ని కిషోర్ తిరుమల తెరకెక్కించారు. బయోపిక్స్ కోసం ఎదురు చూస్తోన్న హీరోయిన్ టీజర్, ట్రైలర్‌తో ప్రేక్షకుల్లో మంచి బజ్‌ని క్రియేట్ చేసింది. అయితే ఈ మూవీకి రవితేజ తన పేరు ముందు మాస్ మహారాజా ట్యాగ్‌ని తీసేయమని డైరెక్టర్ కిషోర్ తిరుమలతో అన్నాడట. అదే విషయాన్ని ఇటీవల ఆయన బయటపెట్టడంతో దీనిపై స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ తనదైన స్టైల్లో రియాక్ట్ అయ్యాడు. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న హరీష్ శంకర్ -మాస్ మహారాజా- ట్యాగ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నాకు ఇష్టమైన ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి. ఏ రోజు ఖర్చు ఆరోజు లెక్క తేల్చే దర్శకుడు! చాలా ప్యాషనేట్, సెన్సిబుల్ ప్రొడ్యూసర్. ఆయనతో నా సినిమా కచ్చితంగా ఉంటుంది. అయితే అది ఎప్పుడు కార్యరూపం దాల్చుతుందన్నది మాత్రం తాను ఇప్పుడే చెప్పలేను. అయితే ఆయనతో మాత్రం కలిసి పని చేయాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకు రవితేజ అన్నయ్య -మాస్ మహారాజా- టైటిల్ తీసేయండి అని అన్నారట. 'మాస్ మహారాజా' టైటిల్ పెట్టింది నేను. దాని పేటెంట్ రైట్స్ అన్నీ నా దగ్గరే ఉన్నాయి. అది ఉంచాలన్నా..తీసేయాలన్నా నన్ను అడగాలి. మాస్ మహారాజా పేరు తీసేయాలా.. ఉంచాలా అన్నది అన్నయ్య ఇష్టం. కానీ మమ్మల్ని ఆపడం మాత్రం మీకు చాలా కష్టం గుర్తు పెట్టుకోండి. సినీ మాఫియా- ప్రభుత్వం కలిసి లూటీ చేస్తున్నాయి: సీపీఐ నారాయణ అన్నయ్య నుంచి మిరపకాయ్ వచ్చినా.. మిస్టర్ బచ్చన్ వచ్చినా ఒకేలా ఉండే వ్యక్తి రవితేజ. ఆయన రియల్ లైఫ్ క్యారెక్టర్‌నే -నేనింతే-లో పూరి జగన్నాథ్ పెట్టాడు. సినిమా ఎలా ఉన్నా సరే అది ఆడిందా.. ఊడిందా? అన్నది తను పట్టించుకోడు. నెక్స్ట్ డే షూటింగ్‌కు వెళ్లిపోతాడు. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ చెప్పినదాన్ని మీకు అర్థమయ్యే భాషలో చెప్పాలంటే బ్లాక్ బస్టర్లు వచ్చినప్పుడు పొంగిపోకురా.. ఫ్లాప్‌లు వచ్చినప్పుడు కుంగిపోకురా అని చెప్పాడు. దీన్ని స్థితప్రజ్ఞత అంటారు. రవితేజ భగవద్గీత చదువుకున్నాడో లేదో తెలియదు కానీ అందులో చెప్పినట్టే ఉంటాడు. ఆ క్వాలిటీని పవన్ కల్యాణ్ తరువాత రవితేజలోనే చూశాను. చాశ్రీంశీ =ఘుం - ఆరు పదుల వయసులో బాక్సాఫీస్ ఫైట్! ఏ ముహూర్తాన అది అలవాటు చేసుకున్నారో కానీ దాన్ని మాకు కూడా నేర్పించారు. అందుకే ఇవాళ ధైర్యంగా మాట్లాడుతున్నాను. దీని కోసం రుషులు ఎక్కడికో వెళ్లి తపస్సు చేస్తుంటారు. అక్కడికి వెళ్లే బదులు రవితేజ అన్నయ్య దగ్గరికి వస్తే సరిపోతుందని పాపం వాళ్లకి తెలియదు- అంటూ చెప్పుకొచ్చాడు.



అయితే రవితేజని పొగడటంలో తప్పులేదు కానీ మరీ మోసేయడం ఏమీ బాగాలేదు. రుషులని ఇందులోకి తీసుకొచ్చి స్థితప్రజ్ఞత సాధించడం కోసం రవితేజ వద్దకు వారిని రమ్మనడం కూడా కొంచెం ఓవర్ అయిందని కామెంట్‌లు వినిపిస్తున్నాయి.


# ఫౌజీ త్వరగా తెచ్చే ప్లాన్.. నిజమేనా..?

**ఐతే ఈ సినిమా తర్వాత ప్రభాస్ ఫౌజీతో రాబోతున్నాడు. హను రాఘవపూడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు.**

రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి ఐదు రోజుల ముందే సినిమా ఆడియన్స్ కి అందించారు. ఐతే రాజా సాబ్ తో రెబల్ ఫ్యాన్స్ అంత సాటిస్ఫై అవ్వలేదు అన్నది వాస్తవం. మారుతి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా థ్రిల్లర్, ఫాంటసీ అంటూ నానా హంగామా చేశారు ఐతే సినిమాకు మాత్రం మిశ్రమ స్పందన వచ్చింది. మేకర్స్ మాత్రం పండగ సీజన్ కాబట్టి సినిమా ప్రేక్షకులను మరింత ఎంటర్టైన్ చేస్తుందని అంటున్నారు. బయోపిక్స్ కోసం ఎదురు చూస్తోన్న హీరోయిన్ బిఫోర్ ఇండిపెండెన్స్ వార్ విత్ లవ్ స్టోరీ.. ఐతే ఈ సినిమా తర్వాత ప్రభాస్ ఫౌజీతో రాబోతున్నాడు. హను రాఘవపూడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఇమాన్వి హీరోయిన్ గా నటిస్తుంది. బిఫోర్ ఇండిపెండెన్స్ వార్ విత్ లవ్ స్టోరీ కథతో ఈ సినిమా వస్తుంది. ఐతే ఈ సినిమాను అసలైతే ఈ ఇయర్ చివరి వరకు తీసుకు రావాలనే ప్లానింగ్ ఉండగా రాజా సాబ్ రిజల్ట్ చూశాక సినిమా రిలీజ్ ముందుకు తెచ్చే ఆలోచన ఉందట. ఏ రోజు ఖర్చు ఆరోజు లెక్క తేల్చే దర్శకుడు! ఫౌజీ తర్వాత తెస్తే చూడాలని ప్రభాస్ ఫ్యాన్స్ కూడా ఎదురుచూస్తున్నారు. సీతారామం తర్వాత హను రాఘవపూడి చేస్తున్న సినిమా ఇది. అంతేకాదు ఈ సినిమా పోస్టర్ తోనే హైప్ ఎక్కించారు. ఇన్నాళ్లు ప్రభాస్ సీరియస్ రోల్స్ చేస్తున్నాడు ఒక సరదా సినిమా మళ్లీ బుజ్జిగాడు టైప్ ప్రభాస్ ని చూడాలని అనుకున్నారు. ఐతే అలాంటి క్యారెక్టరైజేషన్ తో కాస్త థ్రిల్లర్ జోడించాలని చేసిన ప్రయత్నమే రాజా సాబ్. ఫౌజీ తో పాటు ప్రభాస్ స్పిరిట్ సినిమా..చాశ్రీంశీ =ఘుం - సినీ మాఫియా- ప్రభుత్వం కలిసి లూటీ చేస్తున్నాయి: సీపీఐ నారాయణ ఐతే మాకు బాహుబలి ప్రభాస్ మాత్రమే కావాలి ఆయన సీరియస్ గా యాక్షన్ సినిమాలే చేయాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. సో ఫౌజీ ఎలాగు అలాంటి యాక్షన్ ఓరియెంటెడ్ సినిమా కాబట్టి ఫ్యాన్స్ కంగారు పడాల్సిన పని లేదు. ఫౌజీ తో పాటు ప్రభాస్ స్పిరిట్ సినిమా చేస్తున్నాడు. సందీప్ వంగ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న స్పిరిట్ సినిమాను 2027 రిలీజ్ ప్లానింగ్ ఉంది. ప్రభాస్ సినిమాల్లో లిస్ట్ లో సలార్ 2, కల్కి 2 కూడా ఉన్నాయి. ఈ రెండు సినిమాల కోసం కూడా ఫ్యాన్స్ ఎంతో ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో సినిమా కొత్త సినిమా లాక్ చేయాలంటే ఎలా లేదన్నా మరో మూడేళ్ల వెయిట్ చేయాల్సిందే. అందుకే ప్రశాంత్ వర్మతో ప్రభాస్ సినిమా ఒకటి అనుకున్నా అది ఇప్పుడప్పుడే సెట్స్ మీదకు వెళ్లే అవకాశం లేదని తెలుస్తుంది. ఐతే రాబోతున్న ఈ సినిమాలతో ప్రభాస్ ఫ్యాన్స్ కచ్చితంగా పండగ చేసుకునే ఛాన్స్ ఉంది. ఐతే ఈ ఇయర్ మాత్రం ఫౌజీ తో ఫ్యాన్స్ సాటిస్ఫై అవ్వాలని చూస్తున్నారు. ఆ సినిమా రిలీజ్ ఎప్పుడన్నది మేకర్స్ అనౌన్స్ చేయాల్సి ఉంది.



# ఆరు పదుల వయసులో బాక్సాఫీస్ ఫైట్!



ఆరుపదుల వయసులో బాక్సాఫీస్ సమరానికి సై అంటున్నారు బాలీవుడ్ ఖాన్ త్రయం సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్, అమీర్ ఖాన్. గత కొంత కాలంగా వరుస ఫ్లాపులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ బాలీవుడ్ ఖాన్స్ ఇప్పుడిప్పుడే మళ్లీ ట్రాక్‌లోకి వచ్చేస్తున్నారు. ఒక దశల వందల కోట్లు బాక్సాఫీస్ వద్ద ఫుల్ చేసిన ఈ స్టార్స్ కోవిడ్ నుంచి వరుస డిజాస్టర్లని ఎదుర్కొంటూ అభిమానుల్ని తీవ్ర నిరాశకు గురి చేశారు. ఫైనల్‌గా మారిన ప్రేక్షకుల నాడికి తగ్గట్టుగా సినిమాలు చేయడం మొదలు పెట్టారు. సూపర్‌స్టార్‌తో స్టార్ హీరోయిన్ల వైరం దేనికి? ఈ క్రమంలో ముగ్గురు ఖాన్‌లలో ముందు బ్లాక్ బస్టర్‌ని సొంతం చేసుకుంది షారుక్ ఖాన్. ఐదేళ్ల తరువాత షారుక్ -పఠాన్- మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచి షారుక్‌కు బిగ్ కమ్ బ్యాక్ మూవీగా నిలిచింది. ఈ మూవీ తరువాత అదే ఊపుతో షారుఖ్ చేసిన -జవాన్- కూడా ఇదే తరహా విజయాన్ని అందించి సరికొత్త రికార్డుని సృష్టించింది. -డంకీ- ఫ్లాప్ కావడంతో మూడేళ్ల తరువాత షారుక్ -కింగ్-తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. బయోపిక్స్ కోసం ఎదురు చూస్తోన్న హీరోయిన్ సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ఓ యాక్షన్ థ్రిల్లర్. దీపికా పదుకోన్ తో పాటు అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్, జాకీష్రాఫ్, అర్షద్ వర్సీ, రాణీ ముఖర్జీ, -కిల్- ఫేమ్ రాఘవ్ జుయల్, జైదీప్ అహ్లావత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. షారుక్ నటిస్తూ నిర్మిస్తున్న ఈ మూవీ ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. షారుక్ తో పాటు ఇదే ఏడాది సల్మాన్ ఖాన్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు. గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్లో ఉన్న సల్మాన్ ఖాన్ దాని నుంచి బయటపడటం కోసం కల్నల్ బి. సంతోష్‌బాబు రియల్ లైఫ్ స్టోరీని ఎంచుకున్నాడు.చాశ్రీంశీ =ఘుం - ఏ రోజు ఖర్చు ఆరోజు లెక్క తేల్చే దర్శకుడు! సల్మాన్ ఖాన్ నటిస్తూ నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ -బాటిల్ ఆఫ్ గల్వాన్-. గల్‌ఆన్ లోయలో ఇండియన్ ఆర్మీకి, చైనీస్ ఆర్మీకి మధ్య జరిగిన ఘర్షణ కారణంగా ఎంతో మంది ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ మరణించారు. చైనా సైన్యానికి ఎదురు నిలిచి వారి ఆటలు కట్టించిన కల్నల్ బి. సంతోష్‌బాబు అమరుడయ్యాడు. నాటి సంఘటన నేపథ్యంలో సల్మాన్ -బాటిల్ ఆఫ్ గల్వాన్- నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీంతో మళ్లీ ట్రాక్‌లోకి రావాలని సల్మాన్ చేస్తున్న ప్రయత్నం ఎంత వరకు ఫలిస్తుందో వేచి చూడాల్సిందే. సినీ మాఫియా- ప్రభుత్వం కలిసి లూటీ చేస్తున్నాయి: సీపీఐ నారాయణ ఈ ఇద్దరికి కొంత భిన్నంగా ఆమీర్‌ఖాన్ వ్యవహరిస్తున్నాడు. ఏరి కోరి చేసిన ఫారెస్ట్ గంప్ రీమేక్ లాల్ సింగ్ చద్దా-, అంతకు ముందు అమితాబ్‌తో కలిసి చేసిన -థగ్స్ ఆఫ్ హిందూస్థాన్- వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద దారుణ డిజాస్టర్లు కావడంతో కొంత ఆలోచనలో పడిన ఆమీర్‌ఖాన్ సోలో హీరోగా సినిమా చేయాలంటే ఆలోచిస్తున్నాడు. రీసెంట్‌గా చేసిన సితారే జమీన్‌పర్ కూడా పెద్దగా ప్రభావం చూపకపోవడంతో గెస్ట్‌రోల్స్, ప్రొడ్యూసర్ పాత్రలకే పరిమితమైపోతున్నాడు. ఈ ఏడాది ప్రొడ్యూసర్‌గా, గెస్ట్ ఆర్టిస్ట్‌గా హ్యాపీ పటేల్ ఖతర్నాక్ జాసూస్, సన్నీ డియోల్‌తో -లాహోర్ 1947- సినిమాలు చేస్తున్నాడు. ఈ రెండూ ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇలా అరవైఏళ్ల వయసులో బాక్సాఫీస్‌పై దాడికి సిద్ధపడుతుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# రామగుండం కార్పొరేషన్‌లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు...

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..



42.12 శాతం పోలింగ్ నమోదైందని వివరించారు. సమయానుకూలంగా పోలింగ్ శాతం పెరుగుతుండటంతో ప్రజలు చైతన్యంగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని అన్నారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకునే ఓటర్లకు టోకెన్లు అందజేసి ఓటు వేసే అవకాశం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను పటిష్ఠ భద్రత నడుమ స్ట్రాంగ్ రూంకు తరలించేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూం వద్ద 24 గంటల భద్రతా సిబ్బందిని



నియమించి కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య తదితర శాఖల సమన్వయం ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఎలాంటి అవాంఛ జరగకుండా అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేశాయని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించిన ఓటర్లు, అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం తహసీల్దార్ ఈశ్వర్, సంబంధిత శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



గోదావరిఖని/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జరిగిన పోలింగ్ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జ్యోతినగర్ టిటిఎస్ జడ్.పి.హెచ్.ఎస్, పిటిఎస్ ఎన్టీపీసీ సెయింట్ క్లైర్స్, గౌతమ్ నగర్ ప్రగతి పాఠశాల, రాంనగర్ హోలీ హై స్కూల్, అమరావతి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అందుబాటులో ఉంచిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది పనితీరును ఆయన సమీక్షించారు. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల వరకు లక్ష 01 వేల 470 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇది మొత్తం 56.49 శాతం పోలింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల వరకు 9.5 శాతం, 11 గంటలకు 24.31 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు

# నాగర్ కర్నూల్ జిల్లా పెద్దూరులో క్షయ నిర్ధారణ శిబిరం...

### "క్షయను సమిష్టిగా అరికడదాం...

### సర్పంచ్ రాసాల చక్రవర్తి గౌడ్ పిలుపు...



నాగర్ కర్నూల్/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : ప్రాణాంతకమైన క్షయ (టీబీ) వ్యాధిని అవగాహన, చైతన్యంతో సమిష్టిగా అరికట్టవచ్చని పెద్దూరు గ్రామ సర్పంచ్ రాసాల చక్రవర్తి గౌడ్ పేర్కొన్నారు. బుధవారం తెలకపల్లి మండలం పెద్దూరు గ్రామంలో జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం ఆధ్వర్యంలో, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ చక్రవర్తి గౌడ్ మాట్లాడుతూ, టీబీ అనేది ఒకరి సమస్య మాత్రమే కాదని, సమాజమంతా కలిసికట్టుగా ముందుకు వచ్చి పోరాడితేనే పూర్తిగా నిర్మూలించగలమన్నారు. గ్రామస్తులు ఎలాంటి అనుమానాలున్నా భయపడకుండా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమయానికి నిర్ధారణ చేసి, క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. శిబిరానికి గతంలో టీబీ మందులు వాడిన వారు, ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు, అలాగే బీపీ, షుగర్, గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న వారు హాజరయ్యారు. మద్యపానం, ధూమపానం చేసే వ్యక్తులు కూడా ప్రత్యేకంగా పరీక్షలు చేయించుకోవడం జరిగింది. వైద్య బృందం అవసరమైన వారికి ఎక్స్‌రేలు నిర్వహించి, అనుమానితుల నుండి కఫ నమూనాలు సేకరించింది. వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే ఆరు నెలలపాటు ఉచితంగా మందులు



అందజేయబడతాయని వైద్య సిబ్బంది తెలిపారు. క్రమబద్ధమైన చికిత్సతో పాటు పౌష్టికాహారం, పరిశుభ్రత, వైద్యుల సూచనలు పాటించడం ద్వారా వ్యాధిని పూర్తిగా జయించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాసాల చక్రవర్తి గౌడ్‌తో పాటు గ్రామ కార్యదర్శి గోపాల శివ, క్షయ వ్యాధి సూపర్వైజర్లు శ్రీనివాసులు, శ్రావణ్ కుమార్, ఏఎన్ఎం జలజ, భవిష్య భారత్ టెక్నీషియన్ సిబ్బంది శ్రీకాంత్, చందు, వీరేష్, ఆశా కార్యకర్తలు మంగమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### తనికెళ్ల భరణి చేతుల మీదుగా

# 'ఓంకార మేడుందో' భక్తి గీతం ఆవిష్కరణ...



నాగర్ కర్నూల్ టౌన్/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కవి, గాయకుడు కాశీ దాస్ రచించిన భక్తి గీతం "ఓంకార మేడుందో..." ఘనంగా ఆవిష్కృతమైంది. కోయిల టీవీ రూపొందించిన ఈ పాటను ప్రముఖ నటుడు, దర్శకుడు, రచయిత తనికెళ్ల భరణి బుధవారం తన నివాసంలో విడుదల చేశారు. 'యోగి' సినిమా ఫేమ్ సురేష్ బాబు ఈ గీతాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రిటైర్డ్ డీఎంహెచ్‌వో డాక్టర్ పి. గోపాల్ సమాజానికి అందిస్తున్న వైద్య సేవలను ప్రశంసించారు. వృత్తి నిబద్ధతతో పాటు కళాకారులను ప్రోత్సాహించడం అభినందనీయమని పేర్కొన్నారు. శివరాత్రి సందర్భంగా విడుదలైన ఈ గీతం విశేష విజయాన్ని సాధించాలని, పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. గోపాల్ ధర్మపత్ని చంద్రకళ, కళాకారులు కోడిదెల శ్రావణ్ కుమార్, రెడ్డి పాకుల శ్రీశైలం, గాయకుడు సురేష్ బాబు సాంకేతిక బృందం తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ మట్టి వాసన తెలిసిన కాశీ దాస్ సాహిత్యం, సురేష్ బాబు గాత్రం ఈ గీతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని అతిథులు పేర్కొన్నారు. శివరాత్రి వేళ భక్తులకు ఇది ఆధ్యాత్మిక కానుకగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆన్‌లైన్ లింకులు, ఓటీపీలపై అప్రమత్తంగా ఉండాలి..

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అవగాహన కార్యక్రమం..




నాగర్‌కర్నూల్ టౌన్/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని వసురం తాండ గ్రామ పంచాయతీలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బిజినపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవలి కాలంలో సెల్‌ఫోన్లకు వస్తున్న ఓటీపీలు, అనుమానాస్పద ఆన్‌లైన్ లింకుల ద్వారా పెద్ద ఎత్తున సైబర్ మోసాలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ, తెలియని వ్యక్తుల నుండి వచ్చే కాల్స్, మెసేజీలు, లింకులను నమ్మి ఓటీపీలు చెప్పడం వల్ల ఖాతాదారులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని తెలిపారు. అవగాహన లేకపోవడంతో చాలా మంది ఖాతాదారులు బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు వారి తెలియకుండానే ట్రాన్స్‌ఫర్ అవుతున్నాయని పేర్కొన్నారు. బ్యాంకులు ఎప్పుడూ ఖాతాదారుల ఓటీపీలు, పిన్ నంబర్లు, సీవీవీ వంటి గోప్య వివరాలను ఫోన్ ద్వారా అడగవని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ బ్యాంకుల్లో ఖాతా కలిగి ఉండడం వల్ల లభించే భద్రతా సదుపాయాలు, వివిధ పథకాల ప్రయోజనాలను వివరించారు. ఖాతాదారులు తమ మొబైల్ ఫోన్లలో భద్రతా అప్లికేషన్లు ఉపయోగించుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం, తెలియని నంబర్లకు స్పందించకపోవడం వంటి జాగ్రత్తలు



తీసుకోవాలని సూచించారు. బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ త్రివేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఏదైనా అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే బ్యాంక్ అధికారులను లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. గ్రామస్తులు డిజిటల్ లావాదేవీలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసురం తాండ గ్రామ సర్పంచ్ రాత్లావత్ విజయదీప్తి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చరణ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై సైబర్ మోసాల నివారణపై సూచనలు తెలుసుకున్నారు. డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా మాత్రమే ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ పొందగలరని బ్యాంక్ అధికారులు స్పష్టం చేశారు.

# మంగనూరులో శివ స్వాములకు యువత అన్నప్రసాదం..



నాగర్ కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 11 ఆకాంక్ష : శ్రీశైలం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కాలినడకన వెళ్తున్న శివ స్వాములు, భక్తులకు బిజినేపల్లి మండలం మంగనూర్ గ్రామ యువత అన్నప్రసాదం, అల్పాహారం పంపిణీ చేశారు. గ్రామంలోని కే.ఎల్.ఐ కాల్వ పక్కన హనుమాన్ దేవాలయం ఆవరణలో గత ఐదు రోజులుగా ఈ సేవా కార్యక్రమం కొనసాగుతోంది. బుధవారం మంగనూర్ గ్రామానికి చెందిన శివకేశవులు పుట్ట బాలరాజ్ మాధవి దంపతులు, పిట్టల భీమయ్య-సునమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఉదయం 550 మందికి ఉగ్గాని అల్పాహారం, మధ్యాహ్నం 1250 మంది శివ స్వాములకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. యువత నాయకుడు పోగుల అశోక్ మాట్లాడుతూ ఐదు రోజులుగా నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమం బుధవారంతో ముగిసిందన్నారు. సహకరించిన గ్రామస్తులు, దాతలకు పరమశివుని కృప కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ యువతతో పాటు 2023-24 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు, వివిధ ప్రాంతాల నుండి శ్రీశైలం వెళ్తున్న భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్లే శివస్వాములకు ప్రత్యేక వైద్య శిబిరం...



నాగర్‌కర్నూల్ టౌన్/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు శ్రీశైలం మహాశివరాత్రికి కాలి నడకన బయలుదేరిన శివదీక్ష స్వాములు, భక్తుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న తెలిపారు. లట్టుపల్లి పీహెచ్‌సీ పరిధిలోని మంగనూరు గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద బుధవారం నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. శ్రీశైలం యాత్రకు పెద్ద సంఖ్యలో భక్తులు కాలినడకన ప్రయాణిస్తున్న నేపథ్యంలో, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రసన్న పేర్కొన్నారు. యాత్ర మార్గంలో అలసట, జ్వరాలు, కాలి గాయాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశముండటంతో ముందస్తు జాగ్రత్త చర్యలుగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో రక్తపోటు, చక్కెర స్థాయిలు, శరీర ఉష్ణోగ్రత పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాలి పాదాల గాయాలకు తక్షణ చికిత్స అందించి, శుభ్రత పాటించే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సమయంలో తగినంత నీరు తీసుకోవడం, సమయానికి విశ్రాంతి తీసుకోవడం, సౌకర్యవంతమైన పాదరక్షలు ధరించడం వంటి సూచనలు వైద్యులు భక్తులకు తెలియజేశారు. వైద్యశిబిరంలో డాక్టర్ మేఘనా రెడ్డి, మహిళా ఆరోగ్య కార్యకర్త పి. భార్గవి, ఆశా కార్యకర్తలు శారద, అనిత, నాగమ్మ, బాలమణి, కృష్ణవేణి, పద్మ తదితరులు పాల్గొని సేవలు అందించారు. శిబిరం ద్వారా అనేక మంది శివస్వాములు వైద్య సేవలు పొందినట్లు అధికారులు తెలిపారు. శ్రీశైలం యాత్ర పూర్తయ్యే వరకు అవసరమైతే ఇలాంటి వైద్య శిబిరాలను కొనసాగిస్తామని వైద్యాధికారి వెల్లడించారు. భక్తుల ఆరోగ్యం పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన...

### జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సందర్శన...



గోదావరిఖని/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షణ అధికారి, పురపాలక పరిపాలనా శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం నగరాన్ని సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న చర్యలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)తో పాటు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ జాయింట్ డైరెక్టర్‌కు ఎన్నికల నిర్వహణపై సమగ్ర వివరాలు అందించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను వివరించారు. ఎన్నికల సామగ్రి స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్‌ను ఆయన పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. అలాగే ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా చర్యలు, ఓటర్ల సౌకర్యాలు, సిబ్బంది ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి లెక్కింపు టేబుళ్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ, భద్రతా బందోబస్తు అంశాలను సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా పారదర్శకత, నిష్పక్షపాత విధానం పాటించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి. రామన్, ఏసీపీ శ్రీహరి, టి.పి.ఎస్ నవీన్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

### మంథని మున్సిపల్ ఎన్నికల్లో

# ఓటు వేసి ఆదర్శంగా నిలిచిన 90 ఏళ్ల బామ్మ...



మంథని/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల్లో 90 ఏళ్ల వృద్ధురాలు ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య చైతన్యానికి ప్రతీకగా నిలిచారు. మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డుకు చెందిన సుద్ద వనమాలి (90) వయస్సుపై బడినప్పటికీ శారీరక ఇబ్బందులను లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రానికి చేరుకుని తన ఓటును నమోదు చేసుకున్నారు. దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావుకు సోదరిగా గుర్తింపు పొందిన సుద్ద వనమాలి ప్రజాస్వామ్యంపై తనకు ఉన్న అచంచల నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు. ఉదయం నుంచే ఓటు వేయాలనే సంకల్పంతో కుటుంబ సభ్యుల సహాయంతో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆమెను అక్కడి సిబ్బంది ప్రత్యేకంగా సహకరించి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. వయస్సు కారణంగా నడవడంలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అన్న భావనతో ఆమె పోలింగ్ కేంద్రానికి రావడం అక్కడి ఓటర్లను కదిలించింది. వృద్ధాప్యాన్ని అధిగమించి ఓటు హక్కును వినియోగించుకున్న సుద్ద వనమాలి పలువురు యువ ఓటర్లకు స్ఫూర్తి నిలిచినట్లు తెలిపారు. ప్రతి ఓటు విలువైనదే ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పవిత్రమైనది అనే సందేశాన్ని ఆమె తన చర్య ద్వారా స్పష్టంగా తెలియజేశారు. పోలింగ్ కేంద్రంలోని ఎన్నికల అధికారులు, సిబ్బంది వనమాలి సంకల్పాన్ని అభినందించారు. వృద్ధాప్యంలోనూ ఓటు హక్కును వినియోగించుకోవడం నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని పేర్కొన్నారు. స్థానికంగా కూడా ఆమె చర్య చర్చనీయాంశమైంది. వృద్ధురాలి చిత్తశుద్ధి, ప్రజాస్వామ్య విలువలపై ఉన్న విశ్వాసం పట్ల ప్రజల్లో ప్రశంసలు అందుకుంది. ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అనే విషయాన్ని సుద్ద వనమాలి చర్య మరోసారి సమాజానికి గుర్తుచేసింది.

### మున్సిపల్ ఎన్నికల పరిశీలను

# పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్...



నాగర్ కర్నూల్ టౌన్/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : నాగర్ కర్నూల్ జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్ మూడు మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు క్రిస్టియన్ కాలనీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, అక్కడ జరుగుతున్న ఓటింగ్ సరళిని సమీక్షించారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఇప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతంపై సంబంధిత ఎన్నికల అధికారుల నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి ఓటరుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, ఓటర్ల గుర్తింపు పత్రాలను



తప్పనిసరిగా సరి చూసి గుర్తు వేయాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాపై ఏదైనా సందేహాలు ఉంటే ప్రిసైడింగ్ అధికారిని సంప్రదించాలని ఏజెంట్లకు సూచించారు. ఓటరు నిర్ధారణకు సంబంధించిన తుది నిర్ణయం ప్రిసైడింగ్ అధికారికే ఉంటుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న కలెక్టర్, ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా అయ్యే గుర్తింపు కార్డులతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ సజావుగా కొనసాగుతోందని జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకం మరింత బలపడేలా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని ఆయన పేర్కొన్నారు.

### సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న

# ప్రముఖ సినీ గేయ రచయిత విజయేంద్ర ప్రసాద్...




భద్రాచలం/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు కోడూరి వెంకట విజయేంద్ర ప్రసాద్ బుధవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలో శ్రీ సీతా రామచంద్రస్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్ఛారణ మధ్య ఆశీర్వచనం అందించగా, దేవస్థానం తరఫున శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో కొంతసేపు భక్తులతో కలిసి మాట్లాడి వారి ఆత్మీయతను స్వీకరించారు. తెలుగు సినీ రంగంలో విజయేంద్ర ప్రసాద్‌గా ప్రసిద్ధి చెందిన కోడూరి వెంకట విజయేంద్ర ప్రసాద్ అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలకు కథలు, స్క్రీన్‌ప్లేలు అందించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఎస్.ఎస్. రాజమౌళి ఆయన కుమారుడు. బాహుబలి, ఆర్ ఆర్ ఆర్, బజరంగీ భాయిజాన్, మగధీర, సింహాద్రి, విక్రమార్కుడు వంటి అత్యంత విజయవంతమైన చిత్రాలకు ఆయన కథ రచన అందించారు. అలాగే రాజన్న, శ్రీవల్లి వంటి చిత్రాలకు దర్శకత్వం వహించి తన ప్రతిభను చాటుకున్నారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న విజయేంద్ర ప్రసాద్ స్వామివారి దర్శనం ద్వారా తనకు ఆధ్యాత్మిక ఆనందం కలిగిందని పేర్కొన్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆయన రాకతో ఆలయ ప్రాంగణం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది.

# రామగుండంలో స్వతంత్ర అభ్యర్థిపై దాడి...

### వీడియో సాక్ష్యాలతో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు....

### వికలాంగుడినని తెలిసినా దాడి చేశారని గుండు రాజు ఆవేదన...





గోదావరిఖని/ఫిబ్రవరి 11 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా స్వతంత్ర అభ్యర్థిపై జరిగిన దాడి కలకలం రేపుతోంది. రామగుండం రమేష్‌నగర్‌కు చెందిన గుండు రాజు కార్పొరేటర్‌గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. గుండు రాజు తెలిపిన వివరాల ప్రకారం, పోలింగ్ బూత్‌గా ఏర్పాటు చేసిన గ్రాండ్ ఆర్లైవింగ్ స్కూల్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఆర్.పి. రాజేశ్వర్ సమక్షంలో కొన్ని అక్రమాలు జరుగుతున్నాయనే అనుమానంతో తాను ప్రశ్నించగా, ప్రత్యర్థి అభ్యర్థి పాతపల్లి ఎల్లయ్య మరియు అతని అనుచరులు ఆగ్రహానికి గురై తనపై మరియు తన అనుచరులపై దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కడున్న మహిళలపై కూడా దుర్భాషలాడుతూ అనుచితంగా ప్రవర్తించారని ఆయన ఆరోపించారు. అదే ఘటనతో మరో పోలింగ్ కేంద్రానికి వెళ్లినప్పటికీ అక్కడ కూడా తనకు అవమాన అనుభవం ఎదురైందని గుండు రాజు తెలిపారు. తాను వికలాంగుడినని తెలిసినా నిర్దాక్షిణ్యంగా తనపై దాడి చేశారని, లింగాల హరికృష్ణ, గోపాల్, లింగాల రవి తదితరులు ఈ దాడిలో పాల్గొన్నారని ఆరోపించారు. దాడి సమయంలో వందకు పైగా మంది తనపై దాడి చేశారని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు మరియు ఇతర సాక్ష్యాలను ఎన్నికల అధికారులకు సమర్పించనున్నట్లు గుండు రాజు వెల్లడించారు. తనపై మరియు మహిళలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు ఆరోపిస్తున్న ఆర్.పి. రాజేశ్వర్‌ను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఘటనపై అధికారిక ఫిర్యాదు నమోదు చేసినట్లు సమాచారం. ఈ విషయంపై ఎన్నికల అధికారులు విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది.

## రైతు బజార్ ఆరోపణలపై విచారణ : యార్లగడ్డ



గన్నవరం,:గన్నవరం రైతు బజార్ లో అవినీతి జరుగుతుందంటూ వచ్చిన ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. గన్నవరం రైతు బజార్ లో దుకాణాల కేటాయింపులో అవినీతికి పాల్పడుతున్నట్లు, టమాట, దుంపల విక్రయాలు ఓ వ్యక్తి కనుసన్నల్లో జరుగుతున్నట్లు కొన్ని చానళ్లలో కథనం ప్రసారమైంది. సదరు ఛానల్ లో వచ్చిన కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ రైతు బజార్ లో జరుగుతున్న కార్యకలాపాలపై ఆరా తీశారు. దుంపల విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నాయా లేదా అని అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. సదరు ఛానల్లో వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని, అక్రమాలున్నట్లు తేలితే బాద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. రైతులు, వినియోగదారుల శ్రేయస్సు కోసం ఏర్పాటుచేసిన రైతు బజార్లలో అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గన్నవరం నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు చోటు లేదని, అక్రమాలను ఎట్టి పరిస్థితులను సహించేది లేదని యార్లగడ్డ హెచ్చరించారు. గన్నవరం రైతు బజార్ నిర్వహణలో ఏవైనా లోటుపాట్లు ఉంటే పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## బొమ్మనంపాడులో విద్యుత్తు షాక్ తో యువకుడు మృతి



ముదినేపల్లి, :ముదినేపల్లి మండలం బొమ్మినంపాడులో రొయ్యల చెరువులోని ఫ్యాన్సెట్టును మరమ్మతులు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్ తగలడంతో యర్రా బిందు మాధవసాయి(31) మృతిచెందారు. ఎల్.ఎల్.బి చదువుకున్న ఆయన గ్రామంలో రొయ్యల చెరువు చేస్తున్నారు. గతనెల 28న చెరువులోని ఫ్యాన్సెట్టు మరమ్మతులు చేస్తుండగా విద్యుత్తుషాక్ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గుడివాడ ఆసుపత్రికి అక్కడ నుంచి మెరుగైన వైద్యసేవలు నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. ఆయన తండ్రి శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ శంకరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన




ముదినేపల్లి, : ముదినేపల్లి మండలంలోని పెదపాలపర్రు మరియు వడాలి గ్రామాలలో ఏలూరు జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఫణికుమార్ డాక్టర్ నాగేంద్ర జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని శ్రీమతి ఉష కుమారి, మండవల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు జి. వెంకటమణి ముదినేపల్లి మండల వ్యవసాయ అధికారి బి.వేణుమాధవ్ క్షేత్రస్థాయిలో పర్యటించి మినుము పైరులో ప్రస్తుతం ఆశించిన చీడపీడలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. శాస్త్రవేత్త శ్రీ డాక్టర్ ఫణికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మినుము పైరులో కాండం, గజ్జి తెగులు గమనించడం జరిగినదని. ఈ కారణంతో పూత మీద ఉన్న మొక్కలు చనిపోవడం చూశామని నివారణకు గాను కార్బన్డిజం మందును లీటర్ నీటికి ఒక గ్రామ చొప్పున నేల బాగా తడిచేటట్లుగా పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ రకం తెగులును మరియు ఇతర నేల ద్వారా వ్యాపించే వేరు కుళ్ళు తెగుళ్లను అరికట్టుటకు పంట వేబోయే ముందు విధిగా విత్తన శుద్ధి చేసుకోవాలని, ట్రైకోడెర్మా విరిడి అనే జీవ శీలింద్రనాసిని ఎకరానికి ఒక కేజీ చొప్పున చివికిన పశువుల ఎరువులో వృద్ధి చేసుకొని వాడుకోవాలని అలా రెండు మూడు సీజన్లు ఉపయోగించి నేల ద్వారా వ్యాపించే వేరు కుళ్ళు తెగులు వగైరా సీలింద్రాలను అరికట్టవచ్చని తెలిపారు. అనంతరం వడాలి గ్రామంలో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ చౌడును నివారించుకునే పద్ధతులను రైతులకు తెలియజేశారు. మండవల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు జి.వెంకట మని మాట్లాడుతూ రైతులందరూ తమ పంటను వెంటనే నమోదు చేసుకోవాలని, ప్రతి రైతు కూడా ఫార్మర్ ఐడి నంబర్ ను తీసుకోవాలని, దీనికిగాను సమీపంలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించవలసి ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ఇరు గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక సేవల ఆధునికరణకు 5000 కోట్లు
# ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



ఏలూరు/ఢిల్లీ, : రాష్ట్రాలలో అగ్నిమాపక సేవల విస్తరణ మరియు ఆధునికరణ అవసరాన్ని గుర్తించి 15వ ఆర్థిక సంఘం 5 వేల కోట్ల కేటాయింపులకు సిఫార్సు చేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ వెల్లడించారు. దేశంలో అగ్ని ప్రమాదాలు, వాటి నివారణకు ఏర్పరచిన అగ్నిమాపక భద్రత నిబంధనలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంగళవారం లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన వివరాల ప్రకారం నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అండ్ రూపొందించిన డేటా ప్రకారం 2023 ఒక్క ఏడాదిలోనే హైదరాబాదులోనే దేశంలో మొత్తం 7,054 అగ్నిప్రమాదాలు నమోదవ్వగా 6,891 మంది మరణించారు, 284 మంది గాయపడ్డారు. అయితే, అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతాచార్యలు అనేవి పూర్తిగా రాష్ట్రాలకు సంబంధించిన అంశం అని, విధానపరమైన విషయాలలో సలహాలు, మద్దతు ఇవ్వడం వరకే కేంద్ర ప్రభుత్వం పాత్ర పోషిస్తుందని అని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తుగా తీసుకుంటున్న చర్యలు, ముఖ్యంగా ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, పారిశ్రామిక యూనిట్లలో అగ్నిమాపక భద్రత నిబంధనలపై జరిగిన సమీక్ష వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి వివరంగా సమాధానం ఇచ్చారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ 2016లో "నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా యన్ బీసీ"ని ప్రచురించిందని చెప్పిన మంత్రి ఇందులో భవనాలలో పొగ నిర్వహణ, విద్యుత్తు, అగ్ని ప్రమాద నివారణ సామగ్రి, భవన నిర్వహణ వ్యవస్థ, సెన్సార్లకు సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రక్షణ కోసం నిబంధనలను ప్రమాణాలను స్పష్టంగా ఇందులో సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా నాగపూర్ లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ ఎన్ ఎఫ్ ఎస్ సిలో సబ్ ఫైర్ ఆఫీసర్లు, స్టేషన్ ఆఫీసర్లు మరియు డివిజనల్ ఆఫీసర్లకు అగ్నిమాపక రక్షణలో ఆధునిక పద్ధతులపై క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. నాగపూర్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఫైర్ ఇంజనీరింగ్ సైన్స్ లో నాలుగు సంవత్సరాల బీటెక్ డిగ్రీ ప్రోగ్రాం కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గత ఐదు సంవత్సరాల్లో ఎన్ ఎఫ్ ఎస్ సి నాగపూర్ లో మొత్తం 4,049 ఫైర్ సర్వీస్ అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు, 329 బిటెక్ ఇంజనీర్లు ఇక్కడినుంచి తయారైనట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అగ్నిమాపక సేవలు విస్తరణ మరియు ఆధునీకరణ కోసం ఒక పథకాన్ని కూడా ప్రారంభించినట్లు చెప్పిన కేంద్ర మంత్రి ఈ పథకంలో కొత్త అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు, రాష్ట్ర శిక్షణా కేంద్రాల బలోపేతం, అగ్నిమాపక కేంద్రాలలో సాంకేతికత అప్ గ్రేడ్ చేయడం వంటి అంశాలు ఉన్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర మంత్రి తెలియచేశారు.

# రౌడీయిజానికి రాజకీయం ముసుగు వేస్తే..!



ప్రభుత్వాలు మారినప్పుడు కక్ష సాధింపు చర్యలు సహజమని భావించే కాలంలో, ప్రస్తుత ప్రభుత్వం చట్టాన్ని గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లడాన్ని కొందరు అలుసుగా తీసుకుంటున్నారు. చట్టబద్ధమైన పాలన దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వ పాలననీ చేతగాని తనం అనుకోవడం వైసీపీ అవివేకానికి తార్కాణం..

### గల్లీ బాగుంటేనే.. ఢిల్లీ బాగుంటుంది!
### పురపాలక ఎన్నికలను నిర్లక్ష్యం చేయకండి

చట్టాన్ని అమలు చేయడమంటే హింస చేయడం కాదు, తప్పు చేసిన వారికి చట్టం ద్వారా శిక్ష పడేలా చూడటం. ఈ మౌనాన్ని చేతకాని తనంగా భావిస్తే, చట్టం తన పని తాను చేసుకుపోయినప్పుడు వచ్చే ఫలితం తీవ్రంగా ఉంటుంది.

### విశ్వసనీయత నిజంగా ఉందా?

దొంగలకు సద్ది కట్టకండి.. అవినీతి అభ్యర్థులకు ఓటేయకండి!

రాజకీయాల్లో గెలుపు ఓటములు అనేవి సహజం. గెలిస్తే తన ఇష్టారాజ్యంగా పాలిస్తామంటే కుదరదు.. ప్రజల్లో ఒక రకమైన భయాందోళన సృష్టించి, ఏవేవో అంశాలను తెరపైకి తెచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించడం అనేది తగదు.. అధికారంలో ఉన్నప్పుడు సమర్థించి, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం కదా అని వ్యతిరేకిస్తాం అంటే కుదరదు. ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు.. ఒక రాజకీయ నాయకుడిగా పాటించాల్సిన కనీస విలువలు, ఒక రాజకీయ పార్టీకి ఉండాల్సిన కనీస విశ్వసనీయత లేకుండా వైసీపీ రాజకీయం నడిపింది. ఇప్పుడు కూడా అలాగే నడపాలని చూస్తోంది. ప్రత్యర్థి పార్టీల నేతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. తాను చేస్తే నీతి, ప్రత్యర్థి చేస్తే బూతు అన్నట్టు రాజకీయం చేస్తోంది.

### కాకినాడ.. హరిత శక్తి విప్లవానికి కొత్త చిరునామా!
### వాలంటీర్ల కంటే ఘోరమైన బతుకులు!

రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లను రాజకీయ అవసరాలకు వాడుకుని రోడ్డున పడేసిన జగన్, ఇప్పుడు తన సొంత పార్టీ నేతలను కూడా అదే బాటలో నడిపిస్తున్నారు. బూతులు మాట్లాడితేనే పదవులు, గుర్తింపు దక్కుతాయనే భ్రమలో ఉన్న నేతలు.. ఆ భాష వల్లే ప్రజల్లో చీదరింపుకు గురవుతున్నారు.. వ్యక్తిగత ప్రతిష్టను పణంగా పెట్టి పార్టీ కోసం తిట్లు తింటున్నా, కనీసం నైతిక మద్దతు ఇచ్చే నాథుడు లేకపోవడం వైసీపీ నేతల దుస్థితికి అద్దం పడుతోంది. వాలంటీర్లకైనా కనీసం గుర్తింపు ఉండేదేమో కానీ, ఈ కాలకేయ నేతలకు మాత్రం సొంత పార్టీలోనే గౌరవం లేని పరిస్థితి నెలకొంది.

### మదుపర్లకు భద్రత.. మార్కెట్‌కు ముప్పు!
### ఈ నేతలు పునరాలోచించుకోవాలి!

ఇన్ని అవమానాలు, ఇంతటి నిర్లక్ష్యం ఎదురవుతున్నా ఇంకా ఆ పార్టీలో కొనసాగడం అంటే ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే.. తప్పు చేసినప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుంటే, కాపాడే వారు లేక, కనీసం ఓదార్చే వారు లేక బిక్కుబిక్కుమంటూ బతుకుతున్న ఈ నేతలు తమ భవిష్యత్తుపై పునరాలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. వాడుకుని వదిలేసే సంస్కృతి ఉన్న చోట విధేయత చూపడమంటే, తమ రాజకీయ జీవితాన్ని తామే చేజేతులా సమాధి చేసుకోవడమే.. సిగ్గులేని ఈ బానిస బతుకుల కంటే, స్వతంత్రంగా ఉండటమే మేలనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

### నాటి సంఘటనలు మరచిపోయారా?

అప్పటి వైసీపీ నేతలు గంట అరగంట భాగోతాలు, అనంత బాబు డోర్ డెలివరీ అరాచకాలు, గోరంట్ల మాధవ్ విశ్వరూపాలు ఆస్వాదించిన జగన్ ఇప్పుడు అరవ శ్రీధర్ విషయంలో విలువలు అంటూ ఉపన్యాసాలు చేస్తున్నారు. తాను చేస్తే నీతి.. ఎదుటివాడు చేస్తే బూతు అన్నట్టు హంగామా చేస్తున్నారు.. నాడు చంద్రబాబు అరెస్ట్ సక్రమం అన్నారు. ఇప్పుడు మాత్రం అరెస్టులు చేస్తే అక్రమం అంటున్నారు. అయితే జనాలు అన్ని గమనిస్తున్నారన్న విషయాన్ని మరిచిపోతున్నారు. తమదైన మార్కు రాజకీయంతో ముందుకు వెళుతున్నారు. ప్రజల ఆలోచన గతి తప్పితే మాత్రం పాచిక పారుతుంది. లేకుంటే వైపీపీ మరింత పతన స్థితికి చేరుకుంటుంది.

### బూతులతో దాడి చేయడమే రాజకీయమా?

రాజకీయ విమర్శలు సిద్ధాంతపరంగా ఉండాలి కానీ, వ్యక్తిగత దూషణలుగా మారకూడదు.. వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా వాడుతున్న భాష రాష్ట్ర రాజకీయ సంస్కృతిని దిగజార్చుతోంది. దీన్ని ఆదిలోనే అరికట్టకపోతే, భవిష్యత్ తరాలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయి. కాలకేయ ధోరణితో రెచ్చిపోతున్న వారికి చట్టపరమైన కఠిన చర్యలే సరైన మందు. నోటి పారుదలని ప్రజాస్వామ్య హక్కుగా భావించలేం. ప్రజల్లో అలజడి సృష్టించి, ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలనేది ఒక వ్యూహాత్మక కుట్రలా కనిపిస్తోంది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రభుత్వం సహనం కోల్పోయేలా చేసి, ఆపై బాధితుడి కార్డు ప్లే చేయాలనేది పాత పద్ధతి. ఇలాంటి వ్యూహాలను చిత్తు చేయాలంటే, ప్రభుత్వం ఊహించని రీతిలో, పక్కా ఆధారాలతో చట్టపరమైన ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### వణుకు పుట్టిస్తేనే.. భయం !

గతంలో డీజీపీ వంటి రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారిని కూడా రాజకీయ అవసరాలకు వాడుకున్న తీరు ఆంధ్రప్రదేశ్ ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు ఆ వ్యవస్థలను మళ్లీ గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోంది. చట్టం తన పని తాను చేయనివ్వడం అంటే అధికారులకు స్వేచ్ఛ నివ్వడం. దీన్ని ప్రభుత్వం బలహీనతగా భావించడం వైసీపీ నేతల అవివేకం. వ్యవస్థలు ఒక్కసారి యాక్టివేట్ అయితే, అరాచక శక్తులకు పారిపోయే దారి కూడా దొరకదు. ప్రజాస్వామ్యంలో అడ్డగోలుగా తిడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిని ఉపేక్షించడం అంటే పరోక్షంగా వారిని ప్రోత్సహించడమే అవుతుంది. మిగిలిన వారు ఇలాంటి ధైర్యం చేయకుండా ఉండాలంటే మొదట్లోనే చెలరేగే వారిపై కఠినంగా వ్యవహరించాలి. రౌడీయిజానికి రాజకీయం ముసుగు వేస్తే అది చెల్లదని నిరూపించాల్సిన సమయం ఆసన్నమైంది..

# విశ్వగురు భావన ఓ భ్రమ!



దేశంలో గడిచిన పదకొండేండ్లుగా విదేశాంగ విధానంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని ప్రపంచ నాయకత్వంగా, విశ్వగురు పేరిట ప్రచారం జరుగుతున్నది. కానీ జాగ్రత్తగా పరిశీలించి విశ్లేషిస్తే ఇందులో లోపాలు గమనించవచ్చు. విశ్వగురు భావనలో స్పష్టత, స్థిరత్వం లోపించిందని గుర్తించవచ్చు. మోదీ రాజనీతిలో లోపాలు బయటపడుతాయి. విదేశీ పర్యటనల్లో ఆర్భాటపు కార్యక్రమాలు, జరిగిన వ్యూహాత్మక ప్రయోజనానికి పొంతన ఉండదు. మాటల్లో చెప్పుకున్నంత మేరకు లక్ష్యాలను చేరుకోలేదని, ఫలితాలు సాధించలేదని తెలిసిపోతుంది. ప్రస్తుతం భారతదేశంలో వ్యవసాయ మార్కెట్‌లోకి అమెరికాను ఆహ్వానించడం వెనుక మన పాలకులపై ఉన్న ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తున్నది. ఇది మన దేశ రైతుల జీవనాధారాన్ని దెబ్బతీస్తుంది. ఇటీవలి కాలంలో జరిగిన రైతు ఆందోళనల నేపథ్యంలో అన్నదాతలకు మరిన్ని సమస్యలు పొంచి ఉన్నాయని స్పష్టమవుతున్నది. నరేంద్రమోదీ ప్రధానిగా 79 దేశాల్లో 97 సార్లు పర్యటించారు. అంటే సగటున ఏడాదికి 9 సార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారన్నమాట. ప్రధాని మోదీ ఇన్ని దేశాలకు ఇన్నిసార్లు వెళ్లి వచ్చినా ఆయా దేశాలతో వాణిజ్య, వ్యూహాత్మక, సాంస్కృతిక రంగాల్లో లోతైన సంబంధాలు ఏమైనా నిర్మించారా? అనే ప్రశ్న తలెత్తుతున్నది. కానీ అంతర్జాతీయంగా ఫలితాలను చూస్తే పరిస్థితులు నిరాశాజనకంగానే ఉన్నాయి. భారతదేశ పాస్‌పోర్ట్ ర్యాంకింగ్ 2013లో 74వ స్థానంలో ఉంటే పదకొండేండ్ల విశ్వగురు పాలనలో 80వ స్థానానికి పడిపోయింది. ఇక విదేశీ ప్రత్యక్ష నికర పెట్టుబడులు (నెట్ ఎఫ్‌డీఐ) కేవలం 0.35 బిలియన్ డాలర్ల వద్ద నిలిచిపోయాయి. అంటే పెట్టుబడుల ప్రవాహం పరిమితంగానే ఉన్నదని స్పష్టమవుతున్నది. వాణిజ్యం, పర్యాటకం నిర్మాణాత్మకంగా పెరగలేదు. ఇక విదేశాలతో భద్రతాపరమైన సంబంధాల్లోనూ సాధించింది ఏమీ లేదనే విషయం అర్థం చేసుకోవచ్చు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సహజమైన మద్దతు లభించాల్సిన విషయంలో భారత వైఖరిని విదేశాల్లో వివరించే ఎంపీల బృందానికి ప్రధానంగా విపక్ష ఎంపీలు నాయకత్వం వహించాల్సి వచ్చింది. గతంలో జాతీయ నేతలు తమను తాము గురు అని ప్రకటించుకోలేదు. ఎలాంటి ఆర్భా టం లేకుండా మౌనంగానే సమర్థతతో ఘనమైన విజయాలు సాధించారు. ఉదాహరణకు నెహ్రూ హయాంలో అలీన విధానం, ఇందిరాగాంధీ హయాంలో 1971 నాటి దౌత్యం, వాజపేయి పాలనలో లాహోర్ పర్యటనను చెప్పవచ్చు. కానీ మోదీ పాలనలో గుణాత్మక మార్పులు పెద్దగా కనిపించవు. క్వాడ్ పునరుద్ధరణ ద్వారా చైనా దూకుడును కొంతమేరకు మాత్రమే అడ్డుకోగలిగారు. జీ20కి ఆతిథ్యం, ఆఫ్రికన్ యూనియన్ చేరిక ఫలితాలనిచ్చాయి. ప్రపంచ ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో రష్యా చమురు దిగుమతులతో ఆర్థిక ఉపశమనం లభించింది. ఇండియా, ఇజ్రాయెల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ స్టేట్స్ (ఐ2యూ2) కూటమి ఆరంభ దశలోనే నిలిచిపోయింది. సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. క్వాడ్ నుంచి నిర్ణయాత్మక మద్దతు కనిపించలేదు. వాణిజ్య లోటు వెంటాడుతూనే ఉన్నది. సార్వభౌమత్వం అంటూ మాటలు మోగుతూనే ఉన్నాయి, ఆచరణలో మాత్రం విదేశీ ఒత్తిడులకు తలొగ్గినట్టు కనిపిస్తున్నది. అమెరికా ఒత్తిడితో ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయడం ఇందుకు ఓ ఉదాహరణ. అమెరికా ఒత్తిడితో ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్ల నిలిపివేత తరహాలోనే ఇప్పుడు అమెరికాకు చెందిన మొక్కజొన్న, సోయా, పాల ఉత్పత్తులను భారత మార్కెట్లోకి అనుమతించడం స్పష్టంగా గమనించవచ్చు. భారతదేశంలోని 14 కోట్ల మంది రైతుల్లో 90 శాతం మంది సన్నకారు రైతులే ఉన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారత మార్కెట్లోకి అనుమతిస్తే మన రైతుల జీవనం ప్రమాదంలో పడుతుంది. కేంద్రం 2020-21లో వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలను తీసుకొచ్చింది. తమ భవితవ్యాన్ని కార్పొరేట్ శక్తుల నియంత్రణలో పెట్టడానికి అంగీకరించే ప్రసక్తే లేదని అన్నదాతలు స్పష్టంచేశారు. 1991 నాటి సంస్కరణల తర్వాత చేనేత రంగం కుదేలైనట్టుగానే వ్యవసాయం సంక్షోభం ఎదుర్కొంటుందని ఆందోళన చెందుతున్నారు. లక్షలాది మంది రైతులు 13 నెలలపాటు ఉద్యమించారు. దీంతో కేంద్రం ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్నది. ప్రస్తుతం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కోసం రైతులు గొంతెత్తుతున్నారు. అస్థిరమైన ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో చలో ఢిల్లీ అని నినదిస్తూ ర్యాలీలు చేస్తున్నారు. జాతీయ రహదారులను దిగ్బంధిస్తున్నారు. అమెరికా ఉత్పత్తులు భారత మార్కెట్‌లోకి ప్రవేశిస్తే గోధుమ, పాల ఉత్పత్తులకు కనీస మద్దతు ధరపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పంజాబ్, హర్యానా ధాన్యాగారాలు వెలవెలబోయే ప్రమాదం ఉన్నది. రష్యా దిగుమతుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించిన భారత ప్రభుత్వం, ఇరాన్ చమురు దిగుమతుల త్యాగాల తర్వాత అమెరికా ఆహార ఉత్పత్తుల విషయంలో ఎందుకు వెనక్కి తగ్గాలి అనే ప్రశ్న తలెత్తుతున్నది. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా మహాత్మా గాంధీ చేపట్టిన దండి యాత్ర విదేశీ వస్తు దిగుమతులకు వ్యతిరేకంగా సాగింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఆత్మనిర్భరతనే భారత ఆహార భద్రతకు రక్షణ కవచంగా నిలిచింది. ఇలాంటి చారిత్రక అంశాల కోణంలో చూసినప్పుడు అమెరికా ఆహార ఉత్పత్తుల దిగుమతులపై ఆందోళన మరింత పెరుగుతున్నది. విదేశీ విధానం ఫలితాలను ఇవ్వాలి. సంక్షోభాలు నెలకొన్నప్పుడు వివిధ దేశాలతో స్నేహాలు పరీక్షకు నిలుస్తాయి. ఇలాంటి సందర్భంలోనే జాతీయ ప్రయోజనాలపై విస్తృతమైన చర్చ జరుగుతుంది. వాణిజ్య లోటు పెరుగగా, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు స్థిరంగానే కొనసాగుతున్నాయి. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, రైతుల భవిష్యత్తుపై ఆందోళనలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఇలా ఏ ప్రమాణాల ప్రకారం చూసుకున్నా విదేశాంగ విధానాలతో సాధించిన ఫలితాలను గమనిస్తే మోదీ విదేశాంగ విధానం బలహీనంగానే ఉన్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మునుపెన్నడూ ఇలాంటి పరిస్థితులు నెలకొనలేదని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. అమెరికా నేతృత్వంలోని బోర్డ్ ఆఫ్ పీస్ కార్యక్రమంలో మనదేశం పాల్గొనడం విషయంలోనూ మోదీపై విమర్శలు ఉన్నాయి. ఎలాంటి ప్రతిఫలం హామీ లేకుండానే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పట్ల బ్రిక్స్ (దీ=×జూ), జీ 77 వంటి గ్లోబల్ సౌత్ వేదికలపై భారతదేశ విశ్వసనీయత దెబ్బతినే ప్రమాదం ఉన్నదని విదేశాంగ నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. విదేశాంగ విధానం అనేది జాతీయ ప్రయోజనాలతో ముడిపడి ఉండాలి. కానీ సదస్సుల్లో హాజరు కావడం వల్ల మాత్రమే ప్రయోజనం ఉండదు. ఇప్పుడు భారతీయ వ్యవసాయాన్ని దెబ్బతీసే నిర్ణయంలో అమెరికా ఒత్తిడి పని చేస్తున్న వేళ మోదీ విశ్వగురు ముసుగు తొలగిపోతున్నది. విశ్వగురు భావన కేవలం ఒక భ్రమ, మాయాజాలం మాత్రమేనని స్పష్టమవుతున్నది. ఇప్పుడు హంగు, ఆర్భాటపు ప్రచారం కంటే సాధించిన ఫలితాలను గమనించాల్సిన తరుణం ఆసన్నమైంది. లేకపోతే చప్పట్ల కోసం పడే తాపత్రయంలో.. భారతదేశ సార్వభౌమత్వం వేలానికి వెళ్లే ప్రమాదమున్నది. ఇప్పుడు దేశం ముందున్న మార్గం.. విదేశాంగ విధానాన్ని సరిచూసుకోవడమే. రైతులను రక్షించడానికి ప్రాధాన్యత ఇచ్చి, నిరసనల ద్వారా అన్నదాతలు వ్యక్తం చేస్తున్న ప్రజాస్వామిక ఆకాంక్షను గుర్తించాలి. అప్పుడే మాటల్లో చెప్పే విశ్వగురు భావన, చేతలతో పోలినట్టు అవుతుంది. లేకపోతే విశ్వగురు భావన ఒక భ్రమ అనే సంగతి నిర్ధారణ అవుతుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com